# సుజనరంజ

## ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవం 2001

ముఖ్య సంపాదకుడు

అక్కిరాజు భట్టిప్రోలు

Sujanaranjani

**NARA CHANDRABABU NAIDU**

**CHIEF MINISTER**
ANDHRA PRADESH

*సందేశం*

అమెరికాలోని కాలిఫోర్నియాలో సిలికాన్ ఆంధ్ర సాంస్కృతిక సంస్థ 2001
నిర్వహిస్తూ ఈ సందర్భంగా ఒక ప్రత్యేక సంచికను వెలువరించడం ఎంతైనా ముదావహ

తరతరాల పురా ప్రాభవ చరిత్రలో పెనవేసుకొని తెలుగుజాతి చారిత్రికంగా,
వారసత్వాన్ని సంతరించుకుంది. తేనెలొలుకు తెలుగు భాష,మధురిమ, నవరసాలతో
లలిత, జానపద కళలు తెలుగుజాతికి *గర్వకారణం*. "ఏ దేశమేగినా - ఎందు కాలిడిన
నీ జాతి నిండు గౌరవము" అన్నారు రాయప్రోలు. తెలుగుదనం ఉట్టిపడే నాట్యాలు,
కళారూపాలకు చేయూతనిచ్చి ప్రోత్సహిస్తూ, తెలుగు సంస్కృతి, భాష, సారస్వత
పరిరక్షించ వలసిన పవిత్ర బాధ్యత మనందరిపై వుంది.

తెలుగుజాతి సమగ్ర వికాసం మనందరి లక్ష్యం కావాలి. జన్మభూమి స్వ
బంగారు కలను నిజం చేసే మహత్తర కృషిలో ప్రవాసాంధ్రులంతా కలిసికట్టుగా ము
2005 సంవత్సరం నాటికి అందరికీ విద్యనందించడానికి, అందరినీ అక్షరాస్యులను చే
కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ లక్ష్యం నెరవేరాలంటే వచ్చే 4, 5 సంవత్సరాలలో ఒక
ప్రవాస భారతీయులు, ప్రవాసాంధ్రులు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులతో ముందుకు



# –హ్వాన పత్రం

## SILICONANDHRA

The Spirit of Telugu Literature, Culture and Tradition

a non-profit organization Tax ID #77-0578707, Inc. #2350815

*proudly presents*

# Andhra Cultural Festival

***We cordially invite you to come and enjoy the rich Telugu cultural stream of rare folk arts, folk songs, humorous plays, mimicry and a splendid Kuchipudi dance drama radiating the vibrating Telugu culture. We welcome you all to contribute and take part in the electrifying cultural competitions. We are making sure that your whole family would enjoy the sheer pleasure of the great entertainment program along with competitions including a sumptuous Telugu Bhojanam (Dinner).***



## : Highlights :

**Rutu Sambhavam** Kuchipudi Dance Drama

**Bhama Kalaapam** Kuchipudi Solo

Choreographed and presented by

**Jyothi Lakkaraju**

**Mimicry and Ventriloquism**

**Mimicry Srinivos** - *World Famous Mimicry Artist from India*



**Humorous Telugu Plays**

By Teams from Georgia, Maryland, New Jersey and California

**Colorful and Captivating Folk Dances**

**Folk songs**

The beat that makes you dance

**One of its kind Jada Kolatam, Puli Vesham, Chekka Bhajana...many more!**

**Time:** 1:00 PM

**Date:** Saturday, December 22, 2001

**Venue:** Foot Hill College Theater, Los Altos

**Tickets:** $12 (members), $15 (non-members)

*Ticket price includes coffee/tea/soft drinks, snacks and a sumptuous dinner.*

**For more information, please contact:**

| | | |
|---|---|---|
| **Srinivas Cherukupalli**<br>(408) 973-8142<br>nsc@cypress.com | **Anand Kuchibhotla**<br>(408) 252-6666<br>anand@vedams.com | **Suba Garlapati**<br>(408) 446-9242<br>subagarl@yahoo.com |
| **Ravi Nyalakonda**<br>(408) 517-0230 | **Sarala Nichanamatlu**<br>(408) 517-9902 | **Sunita Pendekanti**<br>(510) 792-2281 |

www.siliconandhra.org

# మనతో మాట

తెలుగు మిత్రులందరికీ అభివందనం!

మన సంస్కృతి అంటే మన వేషభాషలు, మన కళలు, మన ఆచార వ్యవహారాలు – ఒక్క మాటలో చెప్పాలంటే మన వారి, తెలుగు వారి జీవన విధానం.

సాహిత్యం మనలో కొత్త అనుభవాల కాంతి పేటికను తెరుస్తుంది. అంతరాంతర ఆలోచనలనూ, అనుభూతులనూ బహిర్గతం చేస్తుంది. అగ్ని చల్లినా, అమృతం కురిపించినా సాహిత్యానికి ఒక లక్ష్యం ఉంది.

సంప్రదాయం ఒకతరం నుంచి తరువాతి తరాలకు నిరవధికంగా ప్రవహిస్తూ ఉండే జ్ఞానసముదాయం. ఇది కూడా మన జీవన విధానానికి సంబంధించినదే.

ఈ తెలుగు సంస్కృతీ సంప్రదాయాల స్ఫూర్తి ప్రాతిపదికగా ప్రారంభించబడినది ‘‘సిలికానాంధ్ర’’.

అమెరికాలో తెలుగు కుటుంబాలు చేరిన ప్రతీనగరంలోను ఒక తెలుగు సంస్థ ఏర్పడటం, పండుగలకి యథాశక్తిగా కార్యక్రమాలు జరుపుకోవడం ఎన్నో యేళ్ళుగా జరుగుతున్నదే. కానీ వీటిలో కొన్నిటిని చూశాక అసలు తెలుగు సంస్కృతి, సంప్రదాయం అంటే ఏమిటి అనే ప్రశ్న మనం వేసుకోవలసివస్తున్నది. వీటిని చూస్తున్న పిల్లలకి నిజమైన తెలుగు సంస్కృతి సాంప్రదాయాలపట్ల పట్ల అవగాహన కానీ తద్వారా వాటి పట్ల ఆసక్తీ, అభిరుచులు గానీ ఏర్పడతాయా అన్నది కూడా సందేహాస్పదమే!

అమెరికాలో ఉన్న ప్రవాసాంధ్రుల జీవితం ప్రస్తుతం ఒక సంధియుగంలో ఉన్నది. ఒక ప్రక్కన ఇక్కడ పుట్టి పెరిగిన రెండవ తరం వారు పెరిగి పెద్దవాళ్ళవుతున్నారు. వాళ్ళకీ పెళ్ళిళ్ళై కుటుంబాలు యేర్పడుతున్నాయి. మరొక ప్రక్కన మాతృదేశం నుంచి కొత్తగా వచ్చి ఇక్కడ స్థిరపడుతున్న యువకుటుంబాల సంఖ్య నానాటికీ పెరుగుతోంది. ఈ రెండు వర్గాల వారికీ తెలుగు సంస్కృతి, సాంప్రదాయాల పట్ల మక్కువ ఉన్నప్పటికీ వాటిని భావి తరాలకి అందించడం ఎలా అన్న సమస్య వివిధ రూపాల్లో ఎదురవుతున్నది. ఇక్కడ పెరుగుతున్న పిల్లలకి తెలుగు భాష పట్ల ఆసక్తి నెలా కలిగించాలి? ఆసక్తి వున్న వాళ్ళకి తెలుగు మాట్లాడటం దగ్గర్నుంచి, చదవటం రాయటం కూడా నేర్చుకునేందుకు అవకాశాలనెలా కల్పించాలి? లాంటివి.

మన్నైన తెలుగు సాహిత్యం, సంస్కృతీ సాంప్రదాయాలని ఇక్కడి తెలుగు వారికి అందుబాటులోకి తెచ్చి ఇక్కడ పెరుగుతున్న తెలుగు యువతకు వీటిని పరిచయం చేసి, భావి తరాల్లో తెలుగు సంస్కృతి పట్ల అభిరుచిని పెంపొందించాలి అనే లక్ష్యంతో ‘‘సిలికానాంధ్ర’’ కార్యక్రమాలు నిర్వహింపబడుతున్నాయి.

మొట్టమొదటగా నిర్వహించిన శ్రీ గరికపాటి నరసింహారావుగారి అష్టావధాన కార్యక్రమానికి మీరందించిన అపూర్వ స్పందనకు మనఃపూర్వక కృతజ్ఞతలు. ఆ స్ఫూర్తితో ‘‘ఆంధ్ర సాంస్కృతిక ఉత్సవం’’ జరుప తలపెట్టినాము. ఈ సందర్భముగా వెలువడుతున్న ‘‘సుజనరంజని’’ చదివి మీ అభిప్రాయాలు తెలియజేస్తారని ఆశిస్తున్నాము. భవిష్యత్తులో జరగబోయే సిలికానాంధ్ర కార్యక్రమాలకు మీ ప్రోత్సాహభరితమైన సహాయ సహకారాలను అర్థిస్తూ...

భవదీయుడు

SiliconAndhra
www.siliconandhra.org

## Sujanaranjani

Andhra cultural festival 2001 special publication. All rights reserved.

*Chief Editor*

Akkiraju Bhattiprolu

*Editorial Board*

Madhav Machavaram
K.V. Giridhar Rao
Prabhakar Rao Pathuri

*Illustrations*

***ACKNO***

***Our Sincere Thanks***

**Sri Ma**

**Sri Ja**

**Sri Srik**

**Sm**

**Sri Sriv**

**Sri Su**

**Sri Brunda**

**Sri Venk**

**Sri Mar**

***SiliconAnd***

**Akk**

**Mad**

# మరో మాట

పొద్దున్నే లేచి రొటీన్ జీవితమనే బేతాళుణ్ణి నెత్తినెక్కించుకుని యధావిధిగా వాణ్ణి రోజంతా భరిస్తాం. నిద్రపోతున్నప్పుడు కూడా వాడు మంచం పక్కనే కూర్చుని మనవంకే చూస్తుంటాడు. మంచినీళ్ళకో మరెందుకో లేచినా, వాడు పక్కనే కూచుని "తెల్లార్తే నేనున్నాను సుమా" అని చెప్తున్నట్టుగా చూస్తూ కూర్చుంటాడు. ఒక్కోసారి నిద్రకూడా పోనివ్వకుండా చెవిలో రొదపెట్టి విసిగిస్తాడు. ఈ బేతాళుడు బాకీ లేకుండా విసిగించే నక్షత్రకుడు!

అయినా సరే, వాడెంత అరిచి గీ పెట్టినా వాణ్ణి మనం ఏమార్చే సందర్భాలుంటాయి! ఏ శాన్ మేటియో బ్రిడ్జి మీదో, 6 లైన్ల ఫ్రీ వే చిక్కి శల్యమై 2 లైన్ల ఫ్రీ వే గా మారే చోటో ట్రాఫిక్ జాంలో మరో యుగం గడపాల్సి వచ్చినప్పుడు, లైట్ రాక్ లూ, ఎన్.పి.ఆర్ (నేషనల్ పబ్లిక్ రేడియో) లూ విసిగెత్తి, డాష్ బోర్డ్ లోంచి ఓ శిథిలావస్థలో వున్న ఓ కాసెట్ ని మెరుపు వేగంతో ప్లేయర్లో పెడతాం.

"గిట్ట గిట్ట కన్నుగొట్టు పిల్లా హాయ్... హాయ్..<br>
గట్టు మీదున్న రసగుల్లా హాయ్.. హాయ్.. "

అంటూ ఓ డప్పుపాట, ఎప్పుడు ఎవరు పాడితే ఎవరు రికార్డ్ చేశారో కూడ మనకి గుర్తుండదు, అది వినపడుతుంది. ఇంక ఈ రొటీన్ బేతాళుడు ఎన్ని వేషాలు వేసినా పట్టించుకోకుండా మన ఆలోచనలు గిర్రున తిరిగి పాతరోజుల్లో మన అమ్మమ్మ గారింటి పక్క చెరువు గట్టు మీద ఆగుతాయి. అక్షరం ముక్క రాని గొడ్ల కాసే వాడు అద్భుతంగా వాయిస్తున్న పిల్లంగోవి ఎక్కణ్ణించో వినపడుతుంటుంది. అక్కణ్ణించి ఆలోచన్లు అలా అలా జ్ఞాపకాల కాలంతో పాటు సాగి, కాలేజీలు, యూనివర్సిటీలూ, మళ్ళీ అమెరికా స్కూళ్ళు దాటి, అలా అలా వచ్చి చివరికి మన పక్క సీట్లో కూర్చుని అంతసేపూ బిక్క మొహం వేసుకు చూస్తున్న బేతాళుడి ముందు వాల్తాయి.

వాడివంక నిస్సహాయంగా చూస్తాం. ఏదో కోల్పోయిన జ్ఞాపకం. ఇంత సాధించిన బతుకులో ఏమిటది బాధిస్తోంది మనన్ని? మన వయసే ఉన్న అమెరికన్ సహోద్యోగి చదువుకునే రోజుల్లో ఫుట్‌బాల్ ఆడేవాట్ట. వాడిప్పుడూ అదే ఆడుతుంటాడు. మన పక్క ఇంట్లో మధ్యవయస్కురాలు, కొద్దిగా చల్ల బడితే చాలు 300 మైళ్ళు దూరంలో ఉండే స్కీ రిసార్ట్ కి పరిగెడుతుంది. ఆ లెక్కన, మనతో పాటే చదివి భారతదేశంలోనే ఉన్న మన స్నేహితులంతా ఇంకా అదే చాట్ తింటూ అదే గోల్డ్ ఫ్లేక్ కాలుస్తుంటారేమో!

మనం ఇలా నాస్టాల్జిక్‌గా జ్ఞాపకాల్లోనే ఎందుకుండాల్సొస్తోంది? మన జీవనవిధానాల్లోను, అభిరుచుల్లోను... మనకిష్టం లేనంత మనం భరించలేనంత మార్పు తెచ్చుకోవాల్సిన అవసరం మనకెందుకొచ్చింది, ఎందుకొస్తోంది? ఎందుకిలా

మనమీద ఈ రోటీన్ బేతాళుడికి అర్హత లేని అధికారాన్నిచ్చి మనని మనం మరిచేపోతున్నాం? ఓ! నిజం కదూ! మనం ఎక్కడో సుదూరంగా విదేశాల్లో భూమికి ఇటు చివరన ఉన్నాం కదా!

అలా అనీ, అనుకునీ ఎంతో కొంత కాలం గడపగలం కానీ, అది పూర్తిగా అబద్ధమని మనందరికీ తెలుసు. దేశమంటే మట్టికాదు, దేశమంటే మనుషులని మనందరం ఎప్పుడో నేర్చుకున్నాం. ఇక్కడ ఇందరం ఉన్నాం. మనలో కథకులున్నారు, కవులున్నారు, నటులున్నారు, గాయకులున్నారు... ఒకటేమిటి ప్రతి కళలోనూ ఆరితేరిన వారున్నారు! లేనిదేమిటి? లేనిదెవరు? మన జీవితాల్నీ మన అస్థిత్వాల్నీ మనకు మనమే గుర్తించుకోవాల్సిన, గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉంది.

అందుకే! మనలో ఉన్న మన కళలకీ, ఆసక్తులకీ, ఉత్సాహాలకీ తిరిగి పని పెడదాం. మన అస్థిత్వపు అసలు రూపాన్ని పునరావిష్కరిద్దాం రండి! రొటీన్ బేతాళుణ్ణి తుంగలో తొక్కి తోసి రాజుందాం రండి!

ఆ నినాదంతో జన్మించిందే సిలికానాంధ్ర! అలా ఆరంభమైన సిలికానాంధ్ర జరుప తలపెట్టిన ఆంధ్ర సాంస్కృతికోత్సవపు ముఖ్యోద్దేశం అదే! ఆ సందర్భంగా వెలువరిస్తున్న ఈ సుజనరంజని ఉద్దేశమూ అదే! ఆ ఉద్దేశంతో ఓ కార్యవర్గాన్ని ఈ సంచిక వెలువరించడానికి ఏర్పరచుకున్నది రెండే రెండు నెలల క్రితం! ఈ రెండు నెలల్లోనే ప్రపంచం నాలుగు మూలలా ఉన్న ఎంతో మందిని అడిగి ఈ పుస్తకం కోసం విషయ సేకరణ చేశాం. ఆస్ట్రేలియాలో ఉన్న శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి వంటి ప్రముఖులతో సహా ఎందరో మహానుభావులు మా ప్రయత్నానికి సహకరించారు, ఆశీస్సులందించారు. వారందరికీ ఈ సుజనరంజని సంపాదకవర్గం తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వారందరి సహకారంతో ఇందులో మన జనపదాల దగ్గర్నుంచి, మనం మరిచే పోతున్న కళా రూపాలగురించీ, భాష గురించీ, మన రోజువారీ జీవితాల గురించీ.... మరింకెన్నో విశేషాలని పొందు పరిచాం.

మా ఈ ప్రయత్నం ఎంత వరకూ విజయవంతమయిందో నిర్ణయించవలసింది పాఠకులే. ఈ సంచిక గురించి మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా తెలియజేయవల్సిందిగా కోరుతూ...

# ఇవండీ ఇందులో...


ముఖ్యమంత్రి సందేశం

మనలో మాట...

మరో మాట...


## వ్యాసాలు


| | | |
|---|---|---|
| జానపద కళలు - ఒక పరిచయము | - డా. ఉబ్బా దేవపాలన | 15 |
| చెప్పుకోండి చూద్దాం? | - నందివాడ ఉదయ భాస్కర్ | 20 |
| దక్షిణ భారతీయ భాషా శాస్త్రజ్ఞుడు: శ్రీ ముర్రే ఎమెనో | - డా. మాధవ్ మాచవరం | 29 |
| నేనూ - నా నాట్యావధానం | - డా. ధారా రామనాథ శాస్త్రి | 41 |
| మనసున్న తెలుగు సినీమా పాటలు | - కాంతి కిరణ్ | 48 |
| తెలుగునాట నాటకరంగం | - బీ. వీ. సుబ్బరావు | 56 |
| తెలుగుకవిత్వం - నిర్మాణ పరిణామాలు | - చేకూరి రామారావు | 64 |
| అభినందన | - మారేపల్లి నాగ వెంకట శాస్త్రి | 67 |
| అమృతుడు - అడివి బాపిరాజు | - చెఱుకువాడ వెంకట రామయ్య | 71 |


## కథలు


| | | |
|---|---|---|
| బర్త్‌డే | - కే. వీ. గిరిధరరావు | 9 |
| నేలతిమ్మిరి | - కాట్రగడ్డ దయానంద్ | 22 |
| బతుకు | - చంద్ర కన్నెగంటి | 37 |
| గజ గామిని | - సత్యం మందపాటి | 44 |
| నటన | - డా. కే. వీ. ఎస్. రామారావు | 50 |
| గతాలు | - తమ్మినేని యదుకుల భూషన్ | 59 |
| జాతకబలం | - డా. వేమూరి వెంకటేశ్వర రావు | 68 |


## కవితలు


| | | |
|---|---|---|
| కాలాతీతం | - విన్నకోట రవిశంకర్ | 14 |
| సంసారి విలాపం | - మురళీ క్రిష్ణ | 28 |
| -ంధ్రదేశము - పల్లె నివాసము | - ఎం. వీ. సుబ్బారావు | 35 |
| ప్రేమకవితకు చెల్లుచీటీ | - తమ్మినేని యదుకుల భూషన్ | 43 |
| భరత ధాత్రి వందనం | - రామభద్ర డొక్కా | 55 |

# బర్త్‌డే

– కె.వి.గిరిధరరావు

ప్రతి రోజు లానే సూర్యుడు అందరూ అనుకునే విధంగానే తూరుపు దిక్కు లోంచి లేచి, అపార్ట్‌మెంటు అద్దాల్లోంచి, ‘‘ఈ ఇంట్లో వాళ్ళు లేచారా?’’ అనుకుంటూ తొంగి చూసే వేళప్పుడు -



‘‘హాపీ బర్త్ డే.. మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ -ఫ్ ద డే..’’ అని ఓ రంగు రంగుల గ్రీటింగు కార్డు నందించాడు మధు, అప్పుడే నిద్ర లేస్తూన్న శైలజ కు.

పొద ప్రక్కన అలికిడికి ఉలిక్కి పడ్డ కుందేలులా భర్త వైపోసారి చూసి నిర్లిప్తంగా గ్రీటింగ్ కార్డు నందుకుని, బెడ్ నానుకుని వున్న ఎండ్ టేబుల్ పై పెట్టింది. అదే ఎండ్ టేబుల్ మీద మౌనంగా పడివున్న ఎఱ్ర స్టిక్కీ ప్యాడు నందుకుని, పెన్సిల్ తో గబ గబా వ్రాస్తున్న శైలజ వంక గుడ్లప్పగించి చూస్తున్న మధు, గభాల్న మంచం అంచు వైపు జరిగేడు.

సరదాగా నదిలో, వన్నెల నావలో - మధ్యే ఒకటైన జంట షికార్లు కొట్టే సమయంలో, ఉన్నట్టుండి ఉధృతంగా వరద వస్తే, పడవను బేలెన్సు చేసి ప్రాణాలు నిలుపుకోడానికి చెరో అంచుకూ చేరినట్లు, - మంచం ఒక కొసన శైలజ మరో అంచున మధు!

వ్రాయడం అయ్యేక స్టిక్కీని మధు వైపు తోసింది శైలజ.

మంచానికి ఇరువైపులా ఎండ్ టేబుళ్ళూ, వాటి మీద ప్రస్ఫుటంగా కనిపిస్తూన్న స్టిక్కీప్యాడులూ, గోడ మీద అక్కడక్కడా  అంటించబడివున్న రంగు

రంగుల స్టిక్కీలు, ఓ మూల కప్పు వైపు కళ్ళు పెట్టి చూస్తూన్న లైటు, గోడ వారగా చిన్న డ్రెస్సింగ్ టేబిల్, ఒకటీ రెండూ ఫోటోలు. స్టిక్కీలను తీసేస్తే, సగటు క్రొత్త దంపతుల పడక గదిలా వుంది.

స్టిక్కీ పైని ''థాంక్స్'' అన్న పదాన్ని చూసేప్పటికి మధు కి పూర్తిగా తెలివొచ్చింది. తనకు చదవడమే కాకుండా వ్రాయడం కూడా వచ్చని తెలిసొచ్చింది. తన వైపు ఎండ్ టేబిల్ మీది పచ్చ రంగు స్టిక్కీ ప్యాడుందని గుర్తొచ్చింది.

స్టిక్కీ మీద ''వెల్కం'' అని వ్రాసి, శైలజ వైపుకి విసిరేడు.

దాని వైపు చిరాగ్గా ఓ చూపు విసిరి, చుట్టూ గోడల పైన వ్రేళ్ళాడుతున్న రంగు రంగుల స్టిక్కీల వైపు చూసింది. తర్వాత మధుబాబు వైపు చూసింది.

''అయిందేదో అయిపోయిందన్నానుకదా? ఇంకా దేనికా అలక? నీ పుట్టిన రోజు నాడైనా కాస్త శాంతించవచ్చుగా?'' అన్నాడు మధు ప్రాధేయ పూర్వకంగా.

సమాధానంగా స్టిక్కీ ప్యాడునందుకుంది శైలజ.

మాటలొచ్చిన మగువ మగని మీద అలిగి, ఇద్దరే కాపురముంటున్న అపార్ట్‌మెంటులో - ప్రక్కనున్న భర్తతో మాట్లాడకుండా - అంతలా ఎందుకు పోట్లాడుతూందో, స్టిక్కీలను సంభాషణా మాధ్యమంగా ఎందుకు ఎంచుకున్నదో తెలియాలంటే... ఓ నాలుగు రోజులు వెనక్కి వెళ్ళాలి...

...వెనక్కి వెళ్ళేక ...

- రాత్రి భోజనం ముగిసేక ... అదే పనిగా ఛానెళ్ళు మార్చుకుంటూ టీవీ చూసే సమయంలో ''శైలూ - ఈ శుక్రవారమేకదా నీ బర్త్ డే?'' అడిగేడు మధు, కిచెన్ లో గిన్నెలు సర్దుకుంటున్న భార్యను.

''ఏమిటో వినిపించలేదు...'' పెద్దగానే అంది శైలజ

''ఈ శుక్రవారమేకదా నీ బర్త్ డే అని అడుగుతున్నా'' అన్నాడు టీవీ వాల్యూం బాగా తగ్గించి.
''అబ్బో మీకు భలే గుర్తుందే!'' అంది శైలజ.

''మరి మనమంటే ఏమనుకున్నావ్ ?'' అని, ''ఇంతకీ గిఫ్టేమి తెమ్మంటావ్, పార్టీ ఎక్కడ ఇమ్మంటావ్ ?'' అడిగేడు.

''నేనేం చిన్న పిల్లనా ఏమిటి? బర్త్ డే పార్టీలు చేసుకోడానికి, గిఫ్టులు తీసుకోడానికి'' అంది శైలజ.

''మనింట్లోకి చిన్న పిల్లలొచ్చేదాకా ... మనకు మనమే చిన్న పిల్లలం. చెప్పు ఏమివ్వను గిఫ్ట్‌గా?'' అడిగేడు మధు.

''నాకేమీ గిఫ్టులొద్దు గానీ, - రోజైనా -ఫీసునుంచి ఎర్లీగా వచ్చి నన్నో సారి టెంపుల్ కి తీసుకెళ్ళండి చాలు'' అంది శైలజ. ఫోను మ్రోగడంతో - రోజుకు - సంభాషణ అక్కడితో ముగిసింది.

మర్నాడు -ఫీసుకు బయల్దేరుతూ, ''ఇంతకీ నీకు గిఫ్టేమి కావాలో చెప్పేవు కాదు?'' మళ్ళీ అడిగేడు మధు.

''అబ్బ రాత్రే కదా చెప్పాను ... గిఫ్టేమీ వద్దని'' అంది శైలజ, రవ్వంత విసుగ్గా.

''అది కాదోయ్...'' అని వాచీ వంక చూసుకుని, ''మీటింగుకు టైమవుతోంది. రాత్రికి మాట్లాడదాం ఈ విషయం'' అన్నాడు.

- రాత్రి డిన్నరయ్యేక, మళ్ళీ అదే టాపిక్ వచ్చింది. ఇంతకు ముందులా శైలజకు ఏ గిఫ్టే కావాలో తెలుసుకోకుండా, విషయాన్ని -పకూడదనుకున్నాడు మధుబాబు.

''బాబూ... నిన్నటినుంచీ చెబుతున్నాను కదా నాకే గిఫ్ట్ వద్దని. ఎందుకిలా పద్దాకా విసిగిస్తావు?'' అంది శైలజ చిరాకు ధ్వనించే స్వరంతో. -పిన వాక్యాన్ని మళ్ళీ అందుకోకపోతే ఎలా వుండేదో కానీ, - వెంటనే ''అయినా గిఫ్టులనేవి అడిగితే తెచ్చిచ్చేవి కావు. అడక్కుండానే ప్రేమతో ఇవ్వాల్సినవి'' అంది కొంచెం -వేశం మేళవించి.

గిఫ్టేమి కావాలని ఇంత ప్రేమగా అడుగుతూంటే, భార్య అంతలా ఎందుకు చిరాకు పడుతోందో అర్ధం కాలేదు. ''ప్రేమ ఉండ బట్టే కదా... ఇంతలా అడుగుతోంది. నీకు నచ్చిన గిఫ్టిస్తే బాగుంటుందని అడుగుతున్నాను. ఈ మాత్రం దానికి ఎందుకు అంతలా చిరాకు పడతావు'' అన్నాడు మధు. అలా అన్నవాడు శైలజ సమాధానం కోసం ఓ క్షణమాగినా బాగుండేదేమో -
అలా -గకుండా... ''తీరా నాకు నచ్చింది నేను తెస్తే, అది నీకు నచ్చక పోతే నాకెలా వుంటుంది? అదీగాక మళ్ళీ షాపుకు పరుగెత్తి - దాన్ని

రిటర్న్ చేసి - మరో షాపుకెళ్ళి మరోటి తీసుకోవడం... అంత ఓపిక నాకు లేదు'' అన్నాడు.

యుద్ధం మొదలైంది.

''అలా కౌచ్ లో ముడుచుక్కూర్చుని టీవీ చూడ్డానికైతే ఎంతైనా ఓపిక వుంటుంది. షాపుకెళ్ళి కావల్సినవి చూసి తెచ్చుకోడానికి ఓపిక వుండదు''

''అవును... ఉప్పు కొనడానికి గంట సేపు షాపులో రీసెర్చ్ చేసే ఓపిక నాకులేదు''

''అంటే ఉప్పు కొనడానికి నేను గంట సేపు చేశానా?''

''ఉప్పు కోసం కాకపోతే... కంది పప్పు కోసమూ... పేకెట్లో దొరికే పంచదార కోసమూ ... నువ్వెన్ని సార్లు ఎన్ని గంటలు రీసెర్చ్ చేయలేదు?''

మాటకు మాట పెరిగింది. పెరిగిన మాటలు ప్రస్తుతాన్నుంచి, పూర్వానికెళ్ళాయి. పెళ్ళైన కొత్తల్లో ఓ సారి మూడు రోజులు బజార్లంతా వెదికి కొన్న చీర గురించి, అప్పుడు అరిగిన షూస్ గురించి గుర్తుచేశాడు.

పెళ్ళైన కొత్తల్లో పొంగిపొర్లినట్లు కనిపించిన ప్రేమ కేవలం నటననీ, అమెరికా వచ్చేక కరిగి -విరై పోయిన ప్రేమ అసలు వాస్తవమనీ... మగవాళ్ళు ఎప్పుడూ అంతేననీ ... తనెంత మోసపోయిందో ఇప్పుడిప్పుడే తెలుస్తోందని... ఎప్పటెప్పటి విషయాలనో ఉదాహరణలతో సహా మధు ముందు రాసులుగా పోసింది శైలు.

తర్వాత మాటలు పెదాల మాటున ఖైదు చేయబడ్డాయి. స్టిక్కీలు రంగంలోకి దిగాయి. పనులు విభజింప బడ్డాయి.

మధు కాఫీ మధు నే కలుపుకోవాలి. వంట ఇద్దరూ వంతుల ప్రకారం చేయాలి. భోజనం మాత్రం కలిసి చేయాలి. ఎలావున్నా కిమ్మనకుండా తినాలి. ఇంకా విడి విడిగా చేసుకోగలిగిన పనులు - ఎవరికి వాళ్ళు చేసుకోవాలి. కలిసి చేసే పనులేమైనా వుంటే తాత్కాలికంగా వాయిదా పడతాయి. అత్యవసర సమయాల్లో మాత్రం స్టిక్కీలను వుపయోగించాలి. అయితే ఈ చివరి నిబంధనను శైలజ అస్సలు పట్టించుకోదు. ఇద్దరి మధ్యా రాజీ కుదిరే వరకూ - స్టిక్కీలతోనే కాలక్షేపం. సూక్ష్మంగా అవీ నిబంధనలు.

ఇహ ప్రస్తుతానికొస్తే, మధు -ఫీసుకు బయల్దేరేక గ్రీటింగ్ కార్డును కవరులోంచి తీసి చూసింది శైలజ.

కార్డు బాగుందనుకుంది.

మాట్లాడమని బ్రతిమాలిన భర్త గుర్తొచ్చేడు.

ఇతడు ఎందుకిలా మారిపోయేడు. పెద్దలు కుదిర్చిన పెళ్ళే అయినా, బాగా ఇష్టపడే కదా చేసుకుంది. నిశ్చితార్థం అయిపోయేక, రోజు కో గ్రీటింగు చొప్పున పంపి, ప్రతి రోజూ ఫోను చేసి గంటలు గంటలు మాట్లాడిన రోజులు గుర్తొచ్చాయి. ఇప్పుడు ఎప్పుడైనా ఇంట్లో విసుగ్గా అనిపించి, అయిదు నిమిషాలు మాట్లాడదామని -ఫీసుకు ఫోను చేస్తే, విసుక్కునే ఇతడికి అతడికి ఎంత తేడా అనుకుంది. ఒక్క మాట్లాడ్డంలోనేనా? అప్పట్లో తనకు వెనిల్లా ఫ్లేవర్ ఐస్‌క్రీం ఇష్టమంటే, తనకూ అదే ఇష్టమన్నట్టు తినేవాడు. తను గులాబి రంగు చొక్కా కొనిస్తే... అపురూపంగా వేసుకునేవాడు. ఇప్పుడలాంటి కలర్ టీ షర్ట్ సెలెక్ట్ చేస్తే 'గర్లీ' కలర్ అంటాడు. మరప్పుడేమయిందో! ఇప్పుడేమౌతోందో?

శైలజ -లోచనలకు భంగం కలిగిస్తూ ఫోను మ్రోగింది. బర్త్ డే విషెస్ చెప్పడానికి సుజాత ఫోను చేసింది. వాళ్ళు కూడా అదే అపార్ట్‌మెంట్ కాంప్లెక్స్ లో వుంటున్నారు.

విషెస్ చెప్పేక ''మీ -యన గిఫ్టేమిచ్చాడు?'' అడిగింది సుజాత.

''సర్లే అంత భాగ్యం కూడానా?'' అంది శైలజ, నిట్టూర్పును కూడా మాటల్లో ఇమిడ్చి.

''ఏమిటంత నిరుత్సాహం?'' సుజాత కుతూహలం.

''ఏమీలేదులే... గిఫ్టేమి కావాలంటే, నేనే ఏమీ వద్దన్నా '' అంది శైలజ, సుజాతతో కూడా.

''వద్దన్నావా... అయినా గిఫ్టేమికావాలన్నప్పుడు... ఏ ప్లాటినం రింగో, డైమండు నెక్లెసో అడగాలి గానీ... ఏమీ వద్దంటారా ఎవరైనా? మీ మధు గారే చాలానయం. బద్రి కైతే నాబర్త్‌డే నే గుర్తుండదు'' అంది నవ్వుతూ. సుజాత భర్త బద్రి.

''గిఫ్టేమి కావాలి... గిఫ్టేమికావాలి అని నాలుగు రోజులు వరుసగా అడిగేసరికి చిరాకేసింది. గిఫ్టనేది అడిగి పుచ్చుకునేది కాదని చెప్పాను''

"నీక్కావలసిందే నీకు గిఫ్ట్‌గా ఇస్తే బాగుంటుందనుకుని వుంటాడు. - మాత్రం దానికి నువ్వు అలగాలా? అదేమరి... నీకు చెప్పా పెట్టకుండా ఏ చెత్త గిఫ్టో పట్టుకొచ్చి ఇస్తే అప్పుడేమనేదానివో?"

"పెళ్ళై ఇన్నేళ్ళౌతోంది... నాకేం కావాలో, ఏం నచ్చుతాయో తెలీక పోతే ఎలా? -యన గారికి ఇష్టమైన కూరలు నచ్చిన విధంగా వండి వార్చడం లేదూ? అలాగే నాకేం నచ్చుతుందో -లోచించి, నాకు గిఫ్ట్‌గా ఇస్తే నేనెంత సంతోష పడతానో - మాత్రం -లోచించలేడూ?" అంది శైలజ కాస్తంత -వేశంగా.

"అడక్కుండా ఇచ్చినా, అడిగి ఇచ్చినా గిఫ్ట్ గిఫ్టే కదా అనుకునిఉంటాడు! అడగనిదే అమ్మయినా పెట్టదని మనకొక సామెత కూడా వుంది కదా! నిన్ను అడిగి, నువ్వు కావాలనుకుంటున్న రవ్వల నెక్లెస్ ఎంత బాగుంటుందో - ఎంత విలువ చేస్తుందో, నిన్ను అడక్కుండా తెచ్చిచ్చే అదే రవ్వల నెక్లెస్ అంతే విలువ చేస్తుంది. కాకపోతే రెండో పద్ధతిలో, తీరా తెచ్చేక నీకది నచ్చకపోతే అతడి మనస్సు చివుక్కుమనదూ!" అంది సుజాత.

"అడిగితే ఇచ్చేది అడగకుండా ఇచ్చేది ఒక్కటే అంటావా?"

"ఎలా ఇచ్చినా డైమండ్ నెక్లెస్ డైమండ్ నెక్లెస్సే కదా! అదిసరే గానీ సాయంత్రం వీలైతే మీ ఇంటి వైపు వస్తాం. బయటకు వెళ్ళే ప్రోగ్రాములేమైనా వున్నాయా?" అడిగింది సుజాత.

"ఈయన పెందరాళే వస్తే గుడికి వెళ్ళొద్దామనుకుంటున్నా" అంది సుజాత చెప్పిన విషయాల గురించి -లోచిస్తూ.

"సరే ఈవెనింగ్ ఫోను చేసి వస్తాము. మధు మళ్ళీ ఫోను చేసి గిఫ్ట్ గురించి అడిగితే, డైమండ్ నెక్లెస్ అడుగు. బెస్టాఫ్ లక్! వుంటాను, బై"

"థాంక్స్ సుజాతా, గుర్తు పెట్టుకుని కాల్ చేసావ్. బై మరి. సాయంత్రం తప్పకుండా రండి" అని ఫోను పెట్టేసింది శైలజ.

సుజాత చెప్పినట్లు... గిఫ్టేమి కావాలని మధు అడగడంలో తప్పేమీ లేదేమోననిపించింది. అలా అనిపించగానే భర్తకు ఫోను చేసింది. కాల్ -న్సరింగ్ మెషీనుకు వెళ్ళింది. మెసేజ్ వదలకుండానే ఫోను పెట్టేసింది.

రాత్రికి మరోసారి బతిమిలాడించుకుని, మాట్లాడొచ్చులే అనుకుంది.

సాయంత్రం వర్కు నుంచి ఇంటికొచ్చేసరికి, చీరలో ముస్తాబై జడలో మల్లెపూలు తురిమి ఎక్కడికో బయల్దేరడానికి రెడీగా వున్నట్లు కనిపించిన శైలజను చూసి, మధుబాబు కళ్ళు -శ్చర్యంతో పెద్దవయ్యాయి.

షూస్ విప్పుకోబోతూంటే, గులాబి రంగు స్టిక్కీ ఒకటి కళ్ళ ముందు కొచ్చింది.

పెదవులు తడి చేసుకుంటూ, కొంటెగా నవ్వుతూ దగ్గర కొస్తున్న మధుబాబును చూసి, రెండడుగులు వెనక్కివేసి - గబ గబ మరో స్టిక్కీ మీద "కిస్సు కాదు - కీస్...కారు తాళాలు" అని వ్రాసి విసురుగా మధు మొహం మీదకు విసిరేసింది. పొంగే పాల మీద నీళ్ళు చిలకరించినట్లయింది మధు పరిస్థితి.

"నేనే గుడికి తీసుకెళతాను" అని స్టిక్కీ మీద వ్రాసి ఇచ్చేడు.

"థాంక్స్" వ్రాసిచ్చింది శైలజ.

మధు గబ గబా రెడీ అయ్యాక, ఇద్దరూ గుడికి బయల్దేరారు - తగినంత స్టిక్కీల స్టాకుతో.

దారిలో ఇద్దరూ ఏమీ మాట్లాడుకోలేదు. రోజూ కంటే చాలా జాగ్రత్తగా, చాలా చాలా స్లోగా డ్రయివ్ చేస్తున్న మధుని -శ్చర్యంగా చూసింది శైలజ.

పావు గంట ప్రయాణాన్ని అరగంట చేసిన భర్తపై చూపుల్లోనే కోపాన్ని చల్లింది.

పూజ అయిపోయాక, పూజారితో - గుడి పుట్టు పూర్వోత్తరాల గురించి —— అంటే - గుడిని ఎప్పుడు కట్టారు, ఎవరు కట్టించారు... పూజారులు ఇండియా నుంచి ఏ వీసాలపై వస్తారు లాంటి విషయాలను వివరంగా తెలుసుకుంటున్న భర్తను -శ్చర్యంగా చూసింది శైలజ.

ఇంకెవరో భక్తులు హారతి కోసం వెయిట్ చేస్తూంటే... పూజారి గారు అటు వైపు వెళ్ళారు.

శైలజ మధులు ఇంటి దారి పట్టారు.

శైలజ అపార్ట్‌మెంట్ తలుపు తెరిచి, లోపలికి అడుగు పెట్టగానే - ఒక్కసారిగా లివింగ్ రూములో లైట్లు వెలిగాయి. -శ్చర్యంతో చుట్టూ పరికించే లోపే "సర్ప్రైజ్, హేపీ బర్త్ డే.. " అనే అరుపులతో బాటు, కెమెరా ఫ్లాషులు గలగలా వెలిగాయి. బెలూనులతో, రంగు రంగుల కాగితాలతో అలంకరించబడ్డ తమ లివింగ్ రూము, డైనింగ్ టేబుల్ మీది కేకూ —— పట్టు చీరల్లో ముస్తాబైన ముసిముసి నవ్వుల స్నేహితుల్ని చూసి - -నందం కళ్ళలోంచి వుబుకుతూ మెరుస్తూండగా - భర్త వైపు చూసింది - మధుబాబు కొంటె కళ్ళలోంచి తొంగి చూస్తూన్న చిరునవ్వులో శైలజ చూపులు కలిసి అక్కడ మెరుపులై మెరిసి, చుట్టూ మాటలై కురిసి, అందరి నవ్వులై విరిశాయి.

"హమ్మయ్యా ... మొత్తానికి శైలజను సర్ప్రైజ్ చెయ్యగలిగాము" అంది సుజాత.

"మరి ప్లానింగు అల్లాంటిది" అన్నాడు బద్రి - మధుబాబు వైపు మెచ్చుకోలుగా చూస్తూ.

"శైలజా... మాట్లాడితే రాలే ముత్యాలను ఏరుకోవడానికి, మీ -యన పక్కనే వున్నాడు"

గోడలకు అలంకరించిన రంగు రంగుల బెలూనులు, కాగితాల మధ్య అక్కడక్కడా, తొంగి చూస్తున్న స్టిక్కీల వైపోసారి చూసి "అందరికీ థాంక్స్..." అంది -పైన మాటలు దొరక్క.

"మీ -యనకు చెప్పు థాంక్స్ ... ఇదంతా అతని ఐడియానే" అంది లత.

తర్వాత వెలిగించిన కొవ్వొత్తులను వూది -ర్పేసేక, కేక్ కట్ చేయడమూ - మధు శైలజలు ఒకరికొకరు సిగ్గు పడుతూ తినిపించుకోడాలు అయ్యేక-

"ఇక ఇవ్వు మధూ మీ -విడకు గిఫ్ట్ !!" అంది సుజాత.

పాంటు జేబులోంచి ఒక చిన్న పేకెట్టు తీసి "మెనీ మెనీ హ్యాపీ రిటర్న్స్ -ఫ్ ద డే" అంటూ శైలజ కందించాడు.

"థాంక్స్" అని అందుకుంది శైలజ.

గిఫ్టేమిటో చూడాలన్న కుతూహలం గెస్టుల్లో కనిపించి, పేకెట్ ఓపెన్ చేసింది శైలజ. మెరుస్తున్న బంగారు గాజుల్ని చూసి "మధు గారు, మీ -విడకు అవితొడిగితే మేము చక్కగా ఫోటోలు, వీడియోలు తీసిపెడతాం" అన్నారు మిగిలిన వాళ్ళు.

మధు తొడిగిన గాజులపై, శైలజ నవ్వులు ముత్యాలై మెరిసాయి.

గెస్టులందరూ వెళ్ళి పోయేక, పడక ఎక్కబోతూ "గిఫ్ట్ నచ్చిందా?" అడిగేడు మధు.

"నచ్చాయి గానీ, ఇవి బాగా ఓల్డ్ మోడల్ అనుకుంటా. ఈ డిజైను కాకుండా కొంచెం నొక్కులు వచ్చినట్లు వుంటే బాగుండేవి" అంది గాజుల వంక పరీక్షగా చూస్తూ.

"షాపు వాడు ఇవే లేటెస్టు మోడలని చెప్పాడే ! సుజాత కూడా బాగున్నాయంది" అన్నాడు మధు - మొహంలో కొంచెం కొంచెం రంగులు మారుతూండగా.

"ఏమో మరి... నాకైతే అంతగా నచ్చలేదు. ఇక్కడ షాపులు వీకెండ్ తెరిచే వుంటాయిగా!" అంది శైలజ, వస్తూన్న నవ్వును మునిపంట అదిమిపెడుతూ.

దిగాలుగా మంచం మీద వాలబోతూన్న మధుబాబు చూపుల్లో - చిరునవ్వులు చిక్కి, గదంతా వెన్నెలై అల్లుకుంది.

**శ్రీ కె. వి. గిరిధరరావు:** *డబ్లిన్, కాలిఫోర్నియా నివాసి. వీరి కథలు ఎక్కువగా 'ఈమాట' ఇంటర్నెట్ పత్రికలో వచ్చాయి. రాసింది రాశి లో తక్కువైనా అందులోనే తనదంటూ ఓ ప్రత్యేక శైలిని సాధించిన యువ రచయిత. నేటితరం ప్రవాసాంధ్రుల జీవితాలను సున్నిత హాస్యంతో కథలుగా చెప్పటం వీరి ప్రత్యేకత.*

# కాలాతీతం

-చిన్నకోట రవిశంకర్

సమయం ఎక్కువగా లేదు
కిరణాలు కిరణాలుగా దొరికే వెలుగులతో
ఈ చీకటి గుహల్నింక తప్పలేను.
దేనికేదో తెలియని తాళాల గుత్తితో
లెక్కలేనన్ని చెరసాలల్ని తెరవలేను.

ఒక కల్లోలిత తీరాన్ని వదిలి
వేరొక తీరాన్ని  చేరేందుకు సాగిన నావ
ఒక ఊయలనందుకోవటానికి
మరొక ఊయల విడిచిపెట్టిన చెయ్యి
సాహసవంతమైన ఒక మార్పుకోసం
క్షణకాలం కూడా వేచిఉండలేను.

అన్నీ నమ్మటం నేరం
అన్ని నమ్మకాల్నీ పోగొట్టుకోవటమూ నేరం.
నిరంతరం వీచే సందేహాల పెనుగాలులకి
రెపరెపలాడే దీపాన్ని
కాలిన అరచేతులతో కాపాడలేను.

కదలని కంటితో కావలసిందేదో పోల్చుకోవాలి.
పదునైన ముక్కుతో చటుక్కున అందుకోవాలి
సమయం ఎక్కువగా లేదు
అలసిన రెక్కలకిక -కాశం -టస్థలం కాదు.



# జానపద కళలు – ఒకపరిచయము

– డా.యు.దేవపాలన

Art is the emotional response of the man to the nature around him. Since time immemorial, either through a bamboo flute or through a quill or a brush, man has been expressing his admiration for nature. His curiosity knew no bounds be it an art or scientific inquiry. He expressed his myriad emotions through paintings, music and poetry. Thus came in to existence what we call 'folk-lore' a set of traditions, customs, popularly held beliefs presented in art form. These are the reflections of the way our forefathers lived, the things they valued, the gods they prayed, the nature they adored, the history they made, the way they bonded to each other and to their society at large. The learning, the body of facts and traditions (Lore) of the common people (Folk) was passed on to future generations, in various art forms, by dedicated artists. Thus born the Folk-art, a recreational and educational tool of the society, for the society. In this elegantly written article, the author introduces us to such great folk-art techniques, which were the pillars of our cultural development. Come and get a glimpse of our cultural ancestry! Come and get to know the artists behind Puppet strings, Shadow puppets, Dandiya, Musicals and dance-dramas and many more. The advent of technology eclipsed these arts and artists. Pray, heed the call of these artists to protect our cultural heritage!

అనాది మానవుడు కడుపును నింపుకోవడంతోనే -గిపోక ప్రకృతి అందాలను చూసి మురిసిపోయే వేళలో అతని మదిలో మెరసిన తటిల్లత కళ. నీలి -కాశాన తెల్లని నల్లని మబ్బులు, రెక్కలు సాచి సాగిపోయే పక్షులు, రాత్రి వేళ నింగిలో వెలిగిన తారాదీపాలు, ఏడు రంగుల వరదగుడులు, జలపాతాల పరుగులు, నదుల పరవళ్ళు, కోతుల -టలు - కోయిల పాటలు, చిలక పలుకులు - నెమలి కులుకులు, చివరికి తానే వేటాడుతూ తరిమే మృగాల ప్రవర్తనలు - మనిషి అంతరంగం పై ముద్ర వేశాయి. - ప్రవర్తనలే తన అడుగులకు నర్తనలు నేర్పాయి. -ట, మాట, పాట ఓ క్రమంలో చేకూరాయి. మాటను నేర్చిన తాను నవ్వుకో, ఏడుపుకో, కోపానికో, తాపానికో పాటల్ని కైకట్టు కున్నాడు. తన పనికి వాడుకునే పనిముట్లే వాద్యపరికరాలుకాగా తాను విన్న పురాణ కథల్ని, వీరుల గాధల్ని తన బాసలో, తన యాసలో -లపించాడు. ఈ నాటి శిష్ట కళలన్నింటికీ మౌలికమైన, మౌఖికమైన ముడిసరుకు జానపదమే - ఇది తరగని సంపద, నీటి చలమ, ఇసుక పాతర - సమస్త కళాసౌధాలకు పునాది జానపద సంస్కృతే - అందుకే దీన్ని జ్ఞానపదమనే ప్రశంసించారు.

జానపద సంస్కృతిని స్మరించుకోవడమంటే సజీవమైన ఒక జాతి జీవన విధానాన్ని దర్శించడమే. మన తాత తండ్రులు దున్నుకొని సాగుమానం చేసి జీవనం చేసిన చారెడు మడి - అది నేడు బీటలు వారి ఉండవచ్చు, వారు కట్టించి పోయిన గుడి - దాని గోపురం ఒరిగి ఉండవచ్చు, వారు ఓనమాలు నేర్చిన వీధి బడి - దాని -నవాలు మారిపోయి ఉండవచ్చు, కానీ - దృశ్యాలు మనల్ని అట్టే -పి, గతాన్ని స్ఫురణకు దెచ్చి గుండెడు అనుభూతిని మిగుల్చుతాయి.

మన వేదాలూ వాదాలు, మన వైద్యాలూ వాద్యాలు, మన నాదాలూ భేదాలు, మన పువ్వులూ నవ్వులు, మన పండుగలూ పబ్బాలు, మన శుభాలూ అశుభాలు, మన వేషాలూ భాషలు, మన కట్టూ బొట్టూ, మన కర్మకాండలు, మన తిండీ తిప్పలు, మన చావూ పుట్టుకలు, మన పెళ్ళీ పేరంటాలు, ఒకటేమిటి !! ఏ జాతి జీవన విధానమైనా జానపద సంస్కృతీ దర్పణంలో చక్కగా ప్రతిబింబిస్తుంది.

యంత్రాల హడావుడి లేని రోజులవి, నేలమ్మను నమ్ముకొని రెక్కలు ముక్కలు చేసుకొని బుక్కెడు బువ్వ తిన్న రోజులవి, నూనె ప్రమిదలు మినుకు మినుకు మంటూ కునికే రోజులవి. లేగ దూడల(తువ్వాయిల) అంభారావాలు, దేవాలయంలోని ఘంటారావాలు, చెట్టుమీది పిట్ట దీనారావాలు వినిపించే రోజులవి. పొలంలోని సేద్యగాని పొలియు, పదాలు, ఏలలు స్పష్టంగా ఊరికంతా వినిపించే రోజులవి. రోకళ్ళు, తిరుగుళ్ళు, రాట్నాలు, కవ్వాలు పాటలు వినిపించిన రోజులవి. నాటు, కలుపు కోతల్లో శ్రమజీవులు కవులైన రోజులవి. పగలంతా కాయకష్టం చేసే - శ్రమజీవులు తమకు తాముగా, తమ -నందం కోసం సృష్టించు కున్నవే ఈ జానపద కళలు - ఇవి సామూహిక కళారూపాలు. శ్రమ విభజన వల్ల వృత్తులూ - వాటి ద్వారా కులాలు పుట్టుకు వచ్చాక - -యా కళారూపాలు నిర్దేశిత కులాలకే పరిమితమైపోయాయి. - కులాల వారు వాటిని తమ సంపదగా భావించి కాపాడుకున్నారు. అయినప్పటికీ అష్టావృత్తుల వారుకూడా ఈ కళల్ని సమిష్టి ఉత్పత్తి సంపదగానే భావించుకొని సంరక్షించారు. తరతరాలుగా

ప్రసిద్ధి చెంది నేడు క్షీణావస్థలో నున్న కొన్ని జానపద కళారూపాల్ని తెలుసుకొందాం.

**1. తోలుబొమ్మలాట:** ఈ కళ మహారాష్ట్ర ప్రాంతం నుండి వచ్చింది. ఈ కళాకారులు నేటికీ తమ ఇళ్ళలో మరాఠీ మాట్లాడుకుంటారు. ప్రదర్శనలు మాత్రం తెలుగులోనే చేస్తారు. మేక, జింక, దుప్పి చర్మాల్ని సేకరించి వాటిని శుభ్రం చేసి, కరక్కాయలు, నల్లతుమ్మచెక్క వేసిన నీళ్ళగాబుల్లో నానబెట్టి, ఊని, ఎండబెట్టి, అట్టలుగా సాగదీసి -కుపసరు రంగులతో గానీ తైలవర్ణాలతో గానీ బొమ్మల్ని రూపుదిద్దేవారు. రాజసంగా, సాత్వికంగా, కోటేరు వంటి ముక్కుతో చిరునవ్వు తొణికిస లాడేట్టున్న బొమ్మ శ్రీరామచంద్రుడో, శ్రీ కృష్ణ పరమాత్మనో కావచ్చు. నొసట బొట్టు, మెడలో పతకంతో తాళి బొట్టు, ముంగర, -భరణాలూ, వినయవిధేయతలతో పతివ్రతామతల్లిలాగా తీర్చిన బొమ్మ సీతమ్మో, మండోదరో, ద్రౌపదో, సుభద్రో కావచ్చు. బుర్రమీసాలు, ఎర్రనేత్రాలు, పట్టాకత్తితో అమ్మో! అనిపించే భయంకరుడు రావణ బ్రహ్మయో, కంసుడో, కీచకుడో కావచ్చు. పిల్లాడి బొమ్మ ప్రహ్లాదుడో, బాల కృష్ణుడో! ఇక పేకాటలో జోకరులాగా జుట్టు పోలిగాడూ, పక్కనే బొమ్మ కితకితల బంగారక్క! బొమ్మలను తయారుచెయ్యడం దగ్గరనుంచి ప్రదర్శన ముగించేదాకా కుటుంబ సభ్యులంతా శ్రామికులై, గాయకులై బహుదా శ్రమిస్తారు - వారిది కుటీర పరిశ్రమ - కఠోర పరిశ్రమ - నిజానికి జానెడు పొట్ట కోసం వారి కళాశ్రమ.

ఈ -ట తెరవెనుక దీపాల వెలుగులో ప్రదర్శింప బడుతుంది - నేటి సినిమాకు మూల సూత్రమిది. విఘ్నేశ్వర ప్రార్థనలతో - ప్రదర్శన -రంభమై తెల్లవారిందాకా కొనసాగుతుంది. సూత్రధారుడు కథ నడిపిస్తాడు. బొమ్మల అవయవాలకు కట్టిన దారాలను చేతివేళ్ళతో పెనవేసి పట్టుకొని -డిస్తారు. సందర్భానుసారంగా తెరవెనుక నిలబడి ఉన్న కళాకారులు తమ గాత్రాన్ని అందిస్తారు. హార్మోనియం, తాళాలు, మద్దెల శబ్దాలు నిరంతరాయంగా వినిపిస్తూనే ఉంటాయి. ఒక యుద్ధ దృశ్యాన్ని కళ్ళకు కట్టించాలంటే, కళాకారులు కాళ్ళ కింది చెక్కలను తొక్కుతూ ఖాళీ రేకు డబ్బాల్ని వాయించుతూ హుంకరిస్తూ కేకల్ని వేస్తారు. వీరు రామాయణ, మహాభారత కథల్ని ప్రదర్శిస్తారు. ఒక ఊరిలో 10, 15 రోజులు -టలాడించి తర్వాత గ్రామస్తులను యాచించి జీవనోపాధి సేకరించుకుంటారు. ప్రస్తుతం వీస్తున్న సినిమా ప్రభంజనానికి ఈ కళాకారులు నిర్వాశయులై ప్రాణంలేని తోలుబొమ్మలుగా మిగిలారు. క్రిమికీటకాలు తమ బొమ్మల్ని తినివేయగా జీవనోపాధికోసం తాళాలు, గొడుగులూ బాగు చేసుకుంటూనో, కూలి పనికెళ్తూనో కనిపిస్తారు. మాధవపట్నం, సింగరాయకొండ, మండపేట, అద్దంకి మొదలగు చోట్ల వీరు ఉన్నారు - రేకనాటి ఇంటి పేరు వారు లబ్ద ప్రతిష్ఠులు.

**2. వీధి భాగోతం:** దీనికే బైలాట, వీధినాటకం, తెర నాటకమని కూడా పేర్లున్నాయి. -ంధ్రదేశంలో మాల, గొల్ల, యానాది భాగోతాలు కనిపిస్తాయి. పాత్ర ప్రవేశం, యాస, వేషం, దరువులు, ముక్తాయింపులు మొదలగు అంశాల్లో పై మూటి మధ్య భేదాన్ని గమనించగలం. ప్రత్యేకంగా రంగాలంకరణ అవసరం లేదు. బయలు ప్రదేశంలో వెన్నెల్లో లేక కాగడా వెలుతుర్లో ప్రదర్శన జరుగుతుంది. కొన్ని ప్రాంతాలలో బల్లలు ఎక్కి కిందికి దూకుతూ, మళ్ళీ ఎగిరి ఒక గెంతుతో బల్లపై ఎక్కడం చేస్తూ పాత్రధారులు నటిస్తారు. పాత్ర ప్రవేశించే సమయంలో తెర పడతారు. ప్రతి పాత్ర తనకు తాను పరిచయం చేసుకుంటుంది. తక్కిన పాత్రలు కూడా గొంతు కలిపి పాడతారు.

"భామనే- సత్యాభామనే"
"రాజా వెడలే - రవి తేజము మెరయగ"
"బ్రహ్మనే -రావణ బ్రహ్మనే" మొదలైన గీతాలను ప్రదర్శిస్తారు.

హార్మోనియం, తబల, తాళాలు మ్రోగుతూనే ఉంటాయి. సూత్రధారుడు కథ ప్రవర్తకుడు. హాస్యకాడు నవ్వుల పుట్ట. పౌరాణిక గాథల్ని ప్రజలకు అందించే విశిష్ట కళారూపమిది. సంగీత, సాహిత్య, నాట్య కళా సమాహారమై, యక్ష గానమునకు ఈడుజోడై అలరారిన జానపద కళ ఇది. కూచిపూడి భాగవతం శిష్టులకును, తెలంగాణా వీధి భాగవతం సామాన్య ప్రజలకు దగ్గరగా ఉంటుందనే విషయం గమనార్హం. కీ.శే. జ్యోతి కోటా దాసు గారు వ్రాసిన సిరియాళ మహారాజు చరిత్ర ప్రథమంగా గ్రంథస్తమైన (1904) వీధినాటకంగా పేర్కొనవచ్చు.

వర్షాలు కురవాలంటే విరాట పర్వం -డించాలనే నమ్మకం కూడా ఉంది. వీళ్ళు -డే నాటికల్లో లవకుశ, మైరావణ, పాదుకా పట్టాభిషేకం, సుందరాకాండ, ఉత్తర గోగ్రహణం, కీచకవధ, కచదేవయాని, చెంచులక్ష్మి, ప్రహ్లాదచరిత్ర, సారంగధర ముఖ్యమైనవి. ప్రకాశం జిల్లాలోని పెద్దలవారిపాడు, పాతూరు, జార్లపాలెం, దర్శి, శివారం పుర ప్రాంతాలలో ఈ కళాకారులున్నారు. వీధి నాటక ప్రదర్శనను మనసులో పెట్టుకొని ఈనాడు, సామాజిక చైతన్యం కోసం రాజకీయ నాయకుల, అధికారుల అవినీతిని ఎండగట్టేందుకు సాంఘిక వీధినాటకాల్ని సుశిక్షితులైన యువతీ యువకులు ప్రదర్శిస్తున్నారు.

**3. కోలాటం:** కోలాలతో -డే -ట. కోల అంటే కర్రపుల్ల. దీనికే కోలన్న, కోపులాట, దండనర్తనం అనే పేర్లున్నాయి. క్రీ.శ. 7, 8, 9 శతాబ్దుల్లో దక్షిణ భారతాన్ని పరిపాలించిన పల్లవ, తూర్పు చాణుక్యుల పరిపాలనా కాలంలో "హల్లి సకము" అనే నామంతో వెల్లి విరిసినట్లు చారిత్రిక -ధారాలున్నవి. స్త్రీలు కూడా కోలాటమేసేవారు - చక్కని -రోగ్యానికీ, -హ్లాదానికి, ఐక్యతకూ ఈ కోలాటం మంచి సోపానం.

దేవాలయం ముందో, మండపం మీదనో, కొలుపులు, సంక్రాంతి పండుగ సమయాల్లో ప్రభనికడితే దాని ముందో గారడీ సిద్ధం చేస్తారు. ఇరవై, ఇరవై అయిదు మంది యువకులు ఒక వలయంగా, అంతేమంది వారికి జట్టుగా, ఉద్దీగా ఇంకొక వరుసలో ఎదురెదురుగా నిలబడతారు. జట్టు నాయకుడు ఎత్తు బల్ల మీద నిలబడి సూచనలిస్తుంటాడు. అతని చుట్టూ ఏర్పాటు చేసిన వేదిక మీద సన్నాయి, డోలు, బ్యాండు మేళగాళ్ళు సిద్ధంగా ఉంటారు. జట్టు నాయకుడి సూచనల్ని గమనిస్తూ కోలన్నలు కూర్చుని, వంగుని, నిలబడి కోలల్ని తాడిస్తూ ఉత్సాహంగా తిరుగుతుంటారు. ఒక్క వరుసను కోపు అని అంటారు. సుమారు 100 కోలల కోపులున్నట్లు పెద్దలు చెపుతారు. పాటల్లో ఉయ్యాల, కత్తెర, కలువరాయి మొదలగునవి ఉన్నాయి. కళాకారులు కాళ్ళకు గజ్జెలు కట్టుకుని, మెడలో రంగు రుమాళ్ళు చుట్టుకుని, పంచెను కాళ్ళకు గట్టిగా చుట్టుకుని ఎగురుతుంటే చూసే ప్రేక్షకులు వారిపై పువ్వులు, కుంకుమ, గంధోళి వంటి వాటిని చల్లటం కూడా ఉంది. ఎటువంటి సాంప్రదాయ కీర్తన అయినా ముగిసే సమయానికి అప్పుడు బాగా ప్రచారం పొంది ఉన్న సినిమా పాట బాణీగా మార్పు చెందడం ఇప్పటి పరిణామం.

''కలువ రాయ హృదయ వెన్నెల'',
''దిగు దిగు దిగు నాగ! ఓ నాగ దివ్య సుందరి నాగ!''
''భలేర టంగుటూరు - భామలున్నది టంగుటూరు భలే మేడలున్నది టంగుటూరు''

వంటి పాటలు బహుళ ప్రచారమును పొంది ఉన్నవి. ఊరంతా సంక్రాంతిగ మారేది ఇటువంటి ప్రదర్శనల ద్వారానే కదా! అలాంటిదే ఇంకో పాట:

ఊరు వెలువో
ఊరంతా వెలువొచ్చే
ఊరు వెలువో

గంధాలు పూసుకుని
పందాలు వేసుకుని
నందైలుగు కుర్రోళ్ళు
కోపులే మేయంగ

సిగలో పూలు ముడిసి
నడుము దట్టీ సుట్టి
సింగరకొండోళ్ళు
జడ కోపులేయంగ

సెమట సిత్తడిలోన
చదరంగ మేయంగ
నింగి మబ్బులొంగి
వానలే కురవంగ

**4. బుర్రకథ:** కథ యొక్క కథ చెప్పాలంటే బృహత్కథ అవుతుంది. శారద కథ, సితార కథ, తుంబుర కథలు బుర్రకథకు మూడు రూపాలు. బుడిగే అనే వాద్యంతో కథలు చెప్పే బుడిగ జంగాలు నెల్లూరు జిల్లాలో కనిపిస్తారు. తంబురను మీటుతూ కథలు చెప్పే స్త్రీలు భిక్షకగాయనిలుగా మారిపోయారు. డక్కీల వారు, మాష్టీలు మెట్టకిన్నెరపై అద్భుతరసప్రధాన కథల్ని -లపించేవారు. బుర్రకథలో తంబురను భుజాన దాల్చే ప్రధాన కథకుడే కాకుండా గుమ్మెటలను భుజాన తగిలించుకుని వంత పాడే ఇద్దరు కళాకారులుంటారు. ఒకరు సమకాలీన రాజకీయాల్ని వ్యాఖ్యానిస్తుంటే ఇంకొక వంతగాడు హాస్యాన్నందిస్తూ కథ -హ్లాదంగా సాగడానికి దోహదం చేస్తాడు.

కీ.శే. షేక్ నాజరుగారు బుర్రకథను నవరస భరితంగా రూపుదిద్దాడు. రగడల్లో రమణీయతను సాధిస్తూ ప్రేక్షకుల హృదయాలను గెలుచు కున్నాడు. నాజరు వ్రాసిన బెంగాలు కరువు, పల్నాటి వీర చరిత్ర, బొబ్బిలి యుద్ధం కథలు బుర్రకథను చక్కని కళాఖండంగా నిరూపించాయి. అట్లే సుంకర సత్యనారాయణ గారు వ్రాసిన కష్టజీవి, అల్లూరి సీతారామరాజు మొదలైన కథలను ప్రజానాట్యమండలి కళాకారులైన నాజరు, మిక్కిలినేని, పురుషోత్తం, రామకోటి మొదలైనవారు -ంధ్రదేశాన ప్రచారం చేశారు. శ్రీ నాజరుగారు తను వ్రాసిన పాటలను -యా సందర్భాలలో జోడించి పాడేవాడు.

''ఎన్నాళ్ళీ కాపురాలు ఏ సెరోగిరోపడి సేద్దామన్నా''
''ఏరన్నా రాకముందే ఏర్వాక వచ్చెనన్న''
''ఎవరింట ఉందువన్న బువ్వలేని జీతగాడు''

అంటు మమేకమై -లపిస్తుంటే, కష్టజీవులు తాము పడే కష్టాలను వింటూ కన్నీళ్ళ పర్యంతమై కథకుల్ని ప్రశంసించే వారు. తెలంగాణా పోరాట సమయంలో గానీ, విశాలాంధ్ర సాధన ఉద్యమాల్లోగానీ, రెండో ప్రపంచ యుద్ధసమయంలో గానీ బుర్రకథ ప్రధాన ప్రచార సాధనంగా వెలుగొందింది.

**5. పగటి వేషాలు:** క్రీ. శ. 12వ శతాబ్దం నుండీ ఈ కళ ఉన్నట్లు చారిత్రిక -ధారాలున్నాయి. యక్షగానాలు -డే సందర్భాలలో మధ్య మధ్య విరామ సమయాల్లో -ట విడుపుకు ఈ వేషధారులు రంగస్థలమెక్కేవారు. వీరినే బహురూపులోళ్ళని అంటారు - పగలు కూడా వేయదగిన వేషాలవి. దసరా పండుగ దినాల్లో వేషాలు వేసుకొని భిక్షకులుగా సంచరిస్తుంటారు. వీరు ధరించే వేషాల్లో అర్ధనారీశ్వర, మోహినీ భస్మాసుర, జాంబవంత, వీరాంజనేయ, శక్తి, శారద, కొరవంజ మొదలగు వేషాలుంటాయి. ఈ కళాకారులు బహు లౌకికులు. చమత్కార నటన, స్ఫురద్రూపం, చక్కని వాచకం, కమ్మని గాత్రం వీరికి వారసత్వ సంపదలు. హార్మోనియం పెట్టె తగిలించుకొని వాయిస్తూ వీధుల వెంట

ప్రత్యక్షమౌతారు. ఈ ప్రదర్శనలకు ప్రత్యేక రంగస్థలం అవుసరంలేదు. నాలుగు వీధుల కూడలి, రచ్చబండ, గ్రామాధికారుల లోగిలి ఎక్కడ నలుగురు కూడతారో - స్థానమే వీరికి -స్థానం.
ప్రస్తుత -ధునిక సమాజంలోని అవకతవకలను, మూఢాచారాలను, పరిపాలకుల అవినీతిని ప్రజల అగచాట్లను తెలియ జెప్పి జాగృతిని రేకెత్తించడం కోసం "పిట్టల దొర, మందులోళ్ళు, ఫకీరు సాహెబ్, చుక్కానీ పెట్టె, కొమ్మ దాసరి, బుడబుక్కల పాములోళ్ళు" మొదలైన పగటివేషాల్ని వ్రాసి ప్రదర్శిస్తున్నారు. కొట్టి ఏడ్పించినట్లుగాక గిల్లి నవ్వించి నట్లు ఉంటాయి ఈ వేషాలు.

**6. పిచ్చుగుంట్లు:** వెనకటికి ఒక ఈగ ఇల్లు అలుక్కుంటూ తన పేరు మర్చిపోయి ఎవరెవరినో అడిగిందట - మన ఊరు, మన ఇంటి పేరు వాటి కున్న చరిత్ర తెలుసుకుందామనే -సక్తి ఎవరికుండదు? గ్రామనామాలమీద కూడా పరిశోధనలు జరుగుతున్న రోజులివి - ఒకప్పుడు పిచ్చుగుంట్లు ఊళ్ళో వచ్చారని తెలిస్తే వారిని పురాణపురుషుల్లాగా గౌరవించేవారు. ప్రధాన కథకుడు, ఇద్దరు వంత గాళ్ళు, తిత్తిపట్టే వ్యక్తి మొత్తం నలుగురు. వీరు శ్రీశైల మల్లికార్జునస్వామి భక్తులు - గ్రామాల్లో యాదవుల్ని -శ్రయిస్తారు. వంశ చరిత్రలను, గోత్రాలను త్రవ్వి పోస్తారు. -శుకవిత్వం లాగా మాటలు దొర్లుతాయి - పదిరోజుల పైబడి గ్రామాల్లో కథలు చెప్పి వెళ్ళేప్పుడు గ్రామస్తులు వారికి తమ శక్తి కొలది -ర్థిక సహాయం చేస్తారు. తరాలుగా అంగవైకల్యంతో బాధ పడే ఈ పిచ్చుగుంటులకు -నాటి ప్రభువులు ఈ వృత్తిని చూపినట్లు జనప్రతీతి. శ్రీనాథ విరచిత పల్నాటి వీర చరిత్రను తమ జిహ్వాపై నిక్షిప్తం చేసుకున్న సరస్వతీ పుత్రులు వీరు. రాయల సీమ ప్రాంతంలో ఎలనాగిరెడ్డి కథల్ని వీరే ఎక్కువగా -లపించి ప్రజలను అలరించారు.

**7. పంబ:** పంబజోడు వాద్య సహకారంతో ఈ కథలను చెపుతారు. వీరినే బయనీడి వారని కూడా పిలుస్తారు. ఊరి కొలుపుల్లో వీరిది ప్రధాన -కర్షణ. చాకలి, వడ్డెర వంటి నిమ్న వర్గాల కుల దేవతల కొలుపుల్లో వీరిని పిలుస్తారు. వీరు గుగ్గిలం-సాంబ్రాణి పొగవేసి, పంబజోడు వాయిస్తూ పూనకం తెప్పిస్తుంటారు. వీరు పుట్లమ్మ, అంకమ్మ కొలుపుల్లో కోసే వేటల్లో సింహభాగం తీసుకుంటారు. వీరు శక్తి కథలను, రేణుకాంబ కథలను దినాల తరబడి చెప్తారు. ప్రధాన కథకుడు కత్తి, డాలు పట్టుకుని, తలపాగా చుట్టుకుని వీరుడిలాగా ఊగిపోతూ -లపిస్తుంటే ఒక వంతకాడు '- ' కొడతాడు. ఒకతను పంబజోడు వాయిస్తూ గాత్రసహకారం చేస్తాడు. ఇంకొకడు తిత్తిపట్టి సహకరిస్తాడు. కానీ ఈ బయినీడి సోదరులను సాటి హరిజన సోదరులే చిన్న చూపు చూస్తారు - పేలాల కూడు తిన్న వాడు ఎవరు బాగు పడ్డాడురా అని గేలి చేస్తుంటారు.
**8.వీరవిద్యావంతులు:** యుద్ధాలకు తరలి వెళ్ళే ఒక వీరుడెలా ఉంటాడో ఈ ప్రధాన వేషధారుని వేషధారణ కన్నులకు కడుతుంది. కత్తి, డాలు, చంద్రవంక, తిరుమణి, జమజాల, పెద్ద తలపాగా —— వీరు చెన్నుని గోత్రికులు. పల్నాటి వీరుల కథలనే వీరు -లపిస్తారు. కార్యంపూడి తిరునాళ్ళలో వీరు ప్రధాన -కర్షణగా నిలుస్తారు.

**కొమ్ములవారు:** గంగ జాతరల్లో కోటమ రాజు గాథల్ని గానం చేస్తారు.

**9. డప్పు:** డప్పునే పలక అని, తప్పెట అని పిలుస్తారు. డప్పు శబ్దం వినబడితే ఏదో విశేష వార్త వెలువడిందనే భావిస్తారు. గుండ్రని చెక్క చట్రానికి దూడ చర్మం బిగించి తప్పెటను తయారు చేస్తారు. గ్రామ దేవతల జాతరల్లో దీన్ని ఉపయోగిస్తారు. పలకను మంట ముందు కాపుజేసి కణకణ మని శబ్దం వచ్చేట్లు చూసుకుంటారు. ఎడమ చేతితో చిన్న బద్ద పుల్లతో అంచుపై నిరంతరం తాటిస్తూ, కుడి చేతిలో ఉండే సుమారు 10 అంగుళాల గట్టి పుల్లతో, దరువుల్ని వాయిస్తారు. ఊరేగింపులకు ఎదురునడుస్తారు. వరుసలు వెలసిన ఒక వ్యక్తి వాటికి దగ్గ అడుగులు, చిందులు వేస్తూ తప్పెట వాయించే దానిలో వెనకబడినట్లు అనిపించిన వ్యక్తిని అదిలించినట్లుగా చూస్తూ, తక్కిన వారిని ప్రోత్సహిస్తాడు. ఈనాడు పండుగల్లో, ఊరేగింపుల్లో, వేదికపై జనాన్ని కదిలించే శక్తి ఒక్క డప్పుకే ఉందనటం అతిశయోక్తి కాదు. దళితుల గుండె చప్పుడు ఈ డప్పు అని కితాబు నిచ్చారు.

**10. ఉరుము:** వర్షం వచ్చేముందు మేఘాల గర్జనలాంటి శబ్దం కలది. ఇది మేకచర్మంతో రెండు వైపులా బిగించిన మద్దెలలాంటి వాద్య పరికరం- నింగిగంగను భూమి పైకి రప్పించిన వీరులు ఈ ఉరుము వాద్యకళాకారులు. ఉరుమును పొట్టపైకి లాగి కట్టుకొని నృత్యం కూడా చేస్తారు వీరు. ఐదారుగురు వలయంగా ఏర్పడి -వేశం కేకలతో కోలాహలం చేస్తూ భక్తజనానికి పూనకం తెప్పిస్తారు. వాళ్ళ జీవితాల్లోని వినోద, విషాద, వీర సంఘటనలు వీరి పాటల్లో పల్లవులై చరణాలై వినిపిస్తాయి- యుగయుగాలుగా వారుపడ్డ బాధలు ఈ నిచ్చెన మెట్ల సమాజంలో వారుపడ్డ అవమానాలు, ఉరుము కళాకారులకు నేపథ్య సంగీతాలయ్యాయి. ఇంకా ఎన్నో ఎన్నెన్నో.. ప్రజాకళా రూపాలు. చిందు, డిగ్గు, గంగిరెద్దులవారు, తప్పెటగుళ్ళు, చిరతల భజన - ముందే విన్నవించాను కదా... ఇది తరగని గని అని.

**వినతి :** అయితే ఏం చెయ్యాలట!

1. అన్నానికి లోటైనా కళాసంపదకు లోటులేని ఈ కళాకారులను సంరక్షించాలి.
2. సమకాలీన సమస్యలను కథ వస్తువులుగా మలచి ప్రజలకు తెలియచెయ్యాలి.

3. జానపద కళాపరిశోధకుల విలువైన సందేశాలను కళాకారులకు అందించాలి.

4. కంప్యూటర్ యుగంలో మన ఈ కళలనెట్లా ఉపయోగించుకోవచ్చునో మార్గాన్వేషణ చెయ్యాలి.

**డా. యు. దేవపాలన:** *వీరు అద్దంకి గవర్నమెంటు డిగ్రీ కళాశాలలో రీడరుగా పనిచేస్తున్నారు. ౧౯౫౦లో జననం. ఎం.ఏ. పిహెచ్.డి. చేశారు. జానపద కళాపీఠం అధ్యక్షులు గానూ, ప్రక్శం జిల్లా రచయితల సంఘం ఉపాధ్యక్షులు గానూ ఎంతో కళాసేవ చేస్తున్నారు. రాఘవయ్య మెమోరియల్ లిటరరీ అవార్డు గ్రహీత. ఎన్నో ప్రయాసలకోర్చి ఊరూరా తిరిగి జానపద కళారూపాలపై అమూల్యమైన సమాచారాన్ని సేకరించారు. హృదయానికి హత్తుకునేట్లుగా లయతో కూడిన వచనం వ్రాయటం వీరి విశిష్టతల్లో ఒకటి.*

# చెప్పుకోండి చూద్దాం: సాహిత్య ప్రహేళిక

- నండివాడ ఉదయ భాస్కర్

నలుగురు తెలుగువాళ్ళు కలిసి ఏ ఇంగ్లీషులోనో బెంగాలీలోనో కాకుండా, అచ్చ తెలుగులో మాట్లాడుకుంటున్నారంటే అది తప్పకుండా సాహిత్యం గురించే అయ్యుండాలి. మన నరాల్లో పారుతున్న రక్తం అటువంటిది మరి. సాహిత్యాభిమానుల వినోదం కోసం సిలికానాంధ్ర తరఫున ఈ చిన్న సాహిత్య ప్రహేళిక అందిస్తున్నాం. ఇక్కడ తెలుగు సాహిత్యానికి సంబంధించిన పాతిక ప్రశ్నలు మీ ముందుంచుతున్నాం. వీటికి సమాధానాలు తెలిసికూడా చెప్పకపోయారో, సీ.ఎన్.ఎన్ లో శాంతి స్వరూప్ తెలుగు వార్తలు చదివినంతొట్టు. - పైన మీ ఇష్టం మరి:

1 "తల వంచుకునే వెళ్ళిపోయావా నేస్తం, సెలవంటూ ఈ లోకాన్నే వదిలి" అంటూ శ్రీ శ్రీ తన మహా ప్రస్థాన గేయాలని అంకితమిచ్చినది ఎవరికి?

2 జంధ్యాల పాపయ్య శాస్త్రి, పెనుమర్తి విశ్వనాథ శాస్త్రి, భాగవతుల శంకర శాస్త్రి, తల్లావఝ్జుల శివశంకర శాస్త్రి, రాచకొండ విశ్వనాథ శాస్త్రి - ఈ క్రమంలోని అ-క్రమాన్ని గుర్తించండి.

3 బుడుగు అమ్మా నాన్నల పేర్లేమిటి?

4 మొక్కపాటి నరసింహ శాస్త్రి గారి కథానాయకుడు వేమూరి పార్వతీశం ఏ పేరుతో ప్రసిద్ధుడు?

5 "తెలుగునాట భక్తిరసం తెప్పలుగా పారుతోంది. డ్రైనేజీ స్కీము లేక డేంజరుగా మారుతోంది" అని రాసిన కవి యెవరు?

6 "బసవ పురాణం" రాసిన కవి ఎవరు?

7 జ్ఞానపీఠ్ అవార్డు అందుకున్న తొలి తెలుగు రచయిత ఎవరు?

8 "వర విక్రయం" నాటకాన్ని రాసినదెవరు?

9 తెలుగులో తొలి కథానికగా గుర్తింపు పొందిన "దిద్దుబాటు" కథని రాసినదెవరు?

10 మను చరిత్ర, పాండురంగ మహత్మ్యం, విజయ విలాసం, కాళహస్తీశ్వర శతకం, వసు చరిత్ర , పారిజాతాపహరణం - ఈ క్రమం లోని అ-క్రమం గుర్తించ గలరా?

11 "రాధికా సాంత్వనము" అన్న ప్రబంధ కావ్య రచయిత ఎవరు?

12 "తులసి దళం కాదు గంజాయి దమ్ము" అన్న వ్యాసం రాసినందుకు రంగనాయకమ్మ మీద పరువునష్టం దావా వేసి గెలిచిన పెద్ద మనిషి పేరు చెప్పండి.

13 శ్రీ శ్రీ తన "నిరుడు మురిసిన ఇనప రచయిత"ల జాబితాలో పేర్కొన్న "ప్రైజు ఫైటరు పాపరాజు" ఎవరు?

14 భర్తృహరి సుభాషితాలను తెలుగులోకి అనువదించిన కవి ఎవరు?

15 "లలాటాన కుంకుమాగ్ని, భుజమ్మీద మబ్బు దుబ్బు,
కాళ్ళ కింద కిర్రు చెప్పు, అంగోస్త్రం, పొడుంకాయ,
వ్యవధిలేని అవధానం వెళ్ళిపోయిందెళ్ళిపోయింది"
ఈ పద్యాన్ని రాసిన కవి ఎవరు?

16 "గబ్బిలం" కావ్యకర్త ఎవరు?

17 ఈ క్రింది వరసలోని తెలుగు నాటకాలని వాటి రచయితతో జోడించండి

| | |
|---|---|
| మరో మొహంజొదారో | బమిడిపాటి రాధాకృష్ణ |
| ఎన్ జీ వో | యండమూరి వీరేంద్రనాథ్ |
| నిజం | రావి శాస్త్రి |
| కీర్తిశేషులు | -త్రేయ |
| చీమ కుట్టిన నాటకం | ఎన్ -ర్ నంది |

18 కన్యాశుల్కం నాటకంలో కరటక శాస్త్రి వృత్తి యేమిటి?

19 ఈ క్రింది పద్యం యే కావ్యంలోనిది? కవి యెవరు?
"లావొక్కింతయు లేదు ధైర్యము విలోలంబయ్యె, ప్రాణంబులున్
ఠావుల్ దప్పెను, మూర్ఛ వచ్చె తనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్,
నీవే తప్ప ఇతః పరంబెరుగ మన్నింపందగున్ దీనునిన్,
రావే ఈశ్వర కావవే వరద సంరక్షింపు భద్రాత్మకా "

20. "నవ్విపోదురు గాక నాకేటి సిగ్గు? నా యిచ్ఛయే గాక నాకేటి వెరపు?" అన్న కవి ఎవరు?

21 "నా అక్షరాలు కన్నీటి జడులలో తడిసే దయా పారావతాలు, నా అక్షరాలు ప్రజాశక్తు లావహించే ఐరావతాలు, నా అక్షరాలు వెన్నెలలో -డుకొనే అందమైన -డపిల్లలు" -న్న కవి యెవరు?

22 "శ్రీ శ్రీ కవిత్వమూ, పాల్ రాబ్సన్ సంగీతమూ ఒకటే రకం అంటుంది సౌరిస్" అని చలం ప్రస్తావించిన పాల్ రాబ్సన్ ఎవరు?

23 నండూరి సుబ్బారావు గారు తమ కొత్త పాటల(యెంకి పాటల రెండవ సంకలనం) పుస్తకాన్ని "నా రవల వెలుగుల పాటలో తల తడుముకొని తబ్బిబ్బులైన అద్భుత మూర్తికి" అంకితమిచ్చారు. ఈ సందర్భాన్ని వివరించండి.

24 ఈయన్ని గుర్తించండి : ఈయన చాలా కాలం యువ, -ంధ్ర సచిత్ర వార పత్రిక, చందమామ పత్రికల సంపాదకుడిగా పని చేశారు; 'కారుణ్యం', 'స్వగతం', 'కవిరాట్టు', 'తల్లిలేని పిల్ల', 'చదువు', 'కాలభైరవుడు', 'సరితాదేవి డైరీ' ఈయన రచించిన ప్రముఖ నవలలు; అ.ర.సం లోనూ, - తరవాత వి.ర.సం లోనూ సభ్యులుగా ఉన్నారు.

25 ఒమర్ ఖయ్యాం రుబాయత్ ని తెలుగులోకి అనువదించినదెవరు?

**(జవాబులు 68వ పేజీలో)**

# నేల తిమ్మిరి

- కాట్రగడ్డ దయానంద్

రాత్రి మూడో జాము -

గాలి వీచటం మర్చి పోయినట్లుగా వుంది. వెన్నెల మంచుతో కలిసి భూమండలాన్ని చల్లటి ముద్దను చేస్తోంది. హైవే మీద తెంపు లేకుండా సాగిపోతున్న వాహనాల రొద - రైలు బండి ఒకటి -గకుండా -ఘుమేఘాలమీద వెళ్ళిపోతూ మూసీనది మీద సృష్టించిన విచిత్ర అలజడి-

ఇవేవీ లక్ష్మయ్యకు నిద్రాభంగం కలిగించటం లేదు. మరేదో... ఇంకేదో...



అర్థమైనట్లు కానట్లు మరింకేదో... గుండెల్లో సన్నని మంట... అలజడి... -వేదన... -క్రోశం... అసలు నిద్ర పడితే కదా నిద్రాభంగం కావటానికి!

ఎవరితోనో ఏదో చెప్పుకోవాలన్న తపన - మంచమ్మీంచి లేచాడు. తలవాకిట ఉన్న మంచినీళ్ళ చెంబును ఖాళీ చేశాడు.

రహస్యంగా కురిసిన మంచు వర్షానికి పక్క గుడ్డలన్నీ తడిసి ముద్దయినాయి. పక్కన పడుకున్న పదేళ్ళ చిన్న కొడుకు - చల్ల దనానికి కాబోలు! మోకాళ్ళు మునగ తీసుకొని గుప్పిటలా ఒదుక్కొని పడుకున్నాడు. లక్ష్మయ్య మంచాన్ని ఇంటిముందు వాకిట్లోకి పట్టుకుందా మనుకున్నాడు.

సాయం పట్టే మనిషి కావాలి. మనసులోని దుఃఖాన్ని దోసిలి పట్టి -ర్తితో పంచుకునే మనిషి కావాలి. పందిట్లో ఉన్న మంచాలవైపు చూచాడు. భార్య, ఈడొచ్చిన కూతురు, హైస్కూలు కెడుతున్న కొడుకు ఎవరి మంచాల మీద వాళ్ళు పడుకున్నారు. వెల్లికిలా పడుకున్న కూతురు మనోరమ తండ్రి మంచం వైపు ఒత్తిగిల్లింది. మంచం వాకిట్లోకి పట్టటానికి భార్య సుజాతను లేపుదామనుకొని మళ్ళీ అంతలోనే విరమించుకున్నాడు. -మెలేస్తే మరినిద్రపోదు. లక్ష్మయ్యనూ పోనివ్వదు.

-మె గుండెలో దుఃఖమే కాదు మరేదీ ఒదగదు. గుండె లోపలి అరల్లో ఒదగని సందేహాల్ని ప్రశ్నల రూపంలో బయటకు తీస్తుంది. -మె ఏం మాట్లాడినా ప్రశ్నలతోనే మొదలౌతుంది, అది నడిరేయి గానీ, నడిజాము

గానీ... మాటలు ప్రశ్నలై, ప్రశ్నలు చినుకులై, సుడిగాలులై, గాలివానలా మారి -ఖరుకు -మె కన్నీటిలో ముగుస్తాయి. సుజాత ఏడుపు లక్ష్మయ్య తట్టుకోలేడు. -మె ప్రశ్నల్నీ ఎదుర్కోలేడు. మొదట ఊ కొట్టి - తరువాత సమాధానం చెప్పలేని తన అశక్తతకు -మెను ఛీ కొడతాడు. బూతులతో గొంతు పెద్దది చేసి చివరకు చేతులకూ పని చెబుతాడు. -మె ప్రశ్నలకు ఈ విధంగా జవాబులు దొరుకుతాయి.

సరిగ్గా నిన్న రాత్రి ఇదే జరిగింది.

పొలాన్నుంచి మోసుకొచ్చిన అదును గాని పచ్చిగడ్డి మూటను ఉసూరని నిట్టూరుస్తూ, తలమీంచి ఎత్తికిందేసి మంచానికి అడ్డం పడింది సుజాత. పొలమేమో దూరాభారం... మైళ్ళకుమైళ్ళు నడవాలి. పైపెచ్చు ఈ మధ్య ఏ కాస్త దూరం నడిచినా పిలిస్తే పలికేలాంటి మోకాలి నొప్పులు...

వెనకే బట్టెగొడ్లను తోలుకొచ్చిన లక్ష్మయ్య తలగుడ్డ తీసి కుదిపించి మంచమ్మీద కూర్చుని మంచినీళ్ళు తెమ్మని కేకేసేడు. సుజాత వినీ విననట్లు అట్లాగే పడుకుంది. కాళ్ళను నులక మంచం పట్టెకు తాటించి, దువ్వ నిండి సలపరం పెడుతున్న కాళ్ళనూ మోకాలి చిప్పల్నీ చేత్తో ఒత్తుకొంటోంది. చెరువునుంచి మంచినీళ్ళ బిందెతో వచ్చిన మనోరమ బిందె దించి ఇద్దరికీ మంచినీళ్లు తెచ్చిచ్చింది.

ఏం! వచ్చీరాగానే సతికిల పడకపోతే ఒకమారే గొడ్లను కట్టెయ్యొచ్చుగా! వాము మీద పడకుండా! అంది సుజాత. లక్ష్మయ్య ‘‘నాకు చెప్పకపోతే నువ్వేం చేస్తున్నా’’ తీక్షణంగా చూస్తూ అన్నాడు. ‘‘చేసేందుకేముంది! నాకేమన్నా పనా, పాడా! ముప్పొద్దులా తింటూ కదల్లేకుండా వుంటిని గదా’’ అందామె మోకాలి చిప్పల్ను చేత్తుల్లో మర్దన చేసుకుంటూనే. కోపంగా చూసి అప్పటికి ఊరుకున్నాడు లక్ష్మయ్య.

మనోరమ గొడ్లను కట్టుగొయ్యలకు కట్టేసి బయటి పొయ్యిల్లో నిప్పు రాజేసి, ఒక పొయ్యి మీద నీళ్ళు, మరొక పొయ్యి మీద బియ్యానికి ఎసరూ పెట్టింది. పొయ్యి నిండా పొగకట్టెలను పెట్టి చిటపటా వస్తున్న మంట పొగ లోనికి సుదీర్ఘంగా చూడసాగింది.

‘‘ఏమ్మా రమా! ఏందే! అట్లున్నావు! ఉషారు లేదా’’ పొయ్యి వైపు చూస్తూ అడిగింది సుజాత.
‘‘అబ్బే! బాగానే ఉందమ్మా’’ అంటూ ఏదో పని ఉన్నట్లు ఇంట్లోకి వెళ్ళింది మనోరమ.
అప్పటికే చిరుచీకట్లు ముసురుకుంటున్నాయి. ఇంటి ముందు వేపచెట్టు మీద పక్షుల కలకలం...
‘‘అయ్యోవ్! మోకాళ్ళు పీకుతున్నాయి, కాస్త పాలు పిండి కేంద్రానికి పోసి రారాదూ, వేళ తప్పుద్ది’’ బతిమాలుతున్నట్లుగా అంది సుజాత. లక్ష్మయ్య వినీ విననట్లే ఊరుకున్నాడు. మాట్లాడలేదు, మంచమ్మీంచి కదల్లేదు. తనకి తప్పదన్నట్లుగా సుజాత మంచమ్మీంచి లేచి ముక్కాలి పీట వేసుకుని పాలు పిండి కేంద్రానికి పోసొచ్చింది. మోకాళ్ళ నొప్పుల్తో బొత్తిగా కింద కూర్చోలేక పోతోంది. గాలికి అటూ ఇటూ ఊగుతూ భగభగ మండుతున్న పొయ్యిముందుకూడా ముక్కాలి పీట వేసుకునే కూర్చుందామె.

లక్ష్మయ్య కూతుర్నడిగి ఇంట్లో నుండి వేయించిన కంది బేడల్ని తెప్పించుకొని గుప్పిటలో ఉంచుకొని కొద్ది కొద్దిగా నములుతున్నాడు. పొయ్యిమీద కాగిన నీళ్ళు, వుడుకుతున్న అన్నం తుకతుక మంటున్నాయి.
‘‘ఏయ్యా! వడ్ల సంగతి కనుక్కున్నావా? రైసు మిల్లాయన ఏమన్నాడు?’’ పొయ్యి మంట వెలుతుర్లో ముఖం ధగ ధగ లాడుతుండగా అడిగింది సుజాత. లక్ష్మయ్య వినీవిననట్లు పంటిలో కంది బేడల్ని పటపట లాడిస్తున్నాడు. సుజాత మనసు పొయ్యిమీద మసలుతున్న నీళ్ళ లాగానే ఉంది. పెళ్ళై పాతికేళ్ళు - తనంటే నిర్లక్ష్యం, తనమాటంటే విలువలేని తనం - పని దగ్గరకొచ్చేసరికి ఒళ్ళుదాచుకోలేదు తను - తనకున్న ఒక్కగా నొక్క తమ్ముడూ బ్రతుకుతెరువు నెదుక్కుంటూ వెళ్ళి ఎక్కడో హైదరాబాదు అవతల స్థిరపడ్డాడు. పుట్టింటి వైపు పలుకరించే దిక్కు కూడా లేదు. నాలుగు రోజుల నాడు తన కొడుకు పెళ్ళంటూ కార్డులు పట్టుకుని అక్కను వెదుక్కుంటూ వచ్చేడు తమ్ముడు. అక్కనీ, పిల్లల్నీ పది రోజుల ముందే తనతో తీసికొని వెళతానన్నాడు. సుజాతకు ఒకపక్క తమ్ముడిని చూచిన సంబరం మరోపక్క సలిపిరింత - మెడలో పసుపుతాడు, ఒంటి మీద కట్టుడు చీరలు తప్ప మరో అలంకారము లేదు. సరడూ, నల్ల పూసలు, గాజుల జత అన్నీ మూడేళ్ళ మించి బ్యాంకులోనే మూలుగుతున్నాయి. పద్దెనిమిదేళ్ళ నాడు పొలం పెట్టుబడులకని బావమరిది దగ్గర చేబదులు తెచ్చాడు లక్ష్మయ్య. వాటిని ఇంత వరకూ సర్దలేకపోయారు. వాటిని ఈ పెళ్ళి నాటికైనా సర్దాలి. మొత్తం మీద ఒక ఇరవై వేలైనా అయితే సుజాత ఈ పెళ్ళికి వెళ్ళచ్చు.

‘‘ఏయ్యా! నా మాటలు వినబడలేదా! వడ్ల సంగతి ఏంచేశా?’’ అని మళ్ళీ రెట్టించింది సుజాత.

‘‘వినబడింది లేవే! వారం రోజుల నుండి రోజూ నసైపోయింది నీది’’ విసుకున్నాడు లక్ష్మయ్య.

‘‘నిజమే! నాది నసే! నేనంటే నీకసలు లెక్కేలేదు. నన్ను పెళ్ళికి పంపే ఉద్దేశం ఉందా లేదా? నాకున్నదే వాడొక్కడు. - కాస్త దారపోగును తెంపెయ్య బాకు’’ అంటూ ఏడ్పుగొంతుతో అంది సుజాత. ఇంతలో పక్కింటి -మె చెంబుతో వస్తే తనూ చెంబు పట్టుకు వెళ్ళింది సుజాత.

మనోరమ ఇంట్లో నుండి బయటకువచ్చి తల్లి వెడుతున్న వైపు దృష్టి సారించింది.

నాలుగునెలల్నాడు పండిన ఒడ్లు....

ఎప్పుడూ కల్లెంలోనే బేరగాళ్ళు ముసురుకునేవాళ్ళు. అటువంటిది ఈ సారి కొనేవారు కరువయ్యేసరికి పండిన ఒడ్లు పురీలు కట్టారు, పాతర్లు వేసేరు. అవి వాటిలోనే ముక్కి, మాగి పడున్నాయి. రైతులు మిల్లుల చుట్టూ తిరిగినా, మార్కెట్టు యార్డుల చుట్టూ తిరిగినా కొంటామన్న నాధుడే లేడు. ఒడ్లు కావాలని తలెత్తి చూచేవాళ్ళే లేరు. ఏమైందని అడిగితే ''ఉత్తరాది నుండి కుప్పలు కుప్పలుగా కావలసిన ఒడ్లు చవగ్గా వచ్చి పడుతుంటే మన ఒడ్లను పిలిచ్చూసే వాడెవడు'' అన్నాడు లక్ష్మయ్యతో, తెల్సిన వ్యాపారస్తుడు. అప్పటికీ ఏదో ఒక రేటుకు తెగనమ్మి పారేద్దామని, ఈ పెళ్ళి గండం నుండి గట్టెక్కుదామని చూచేడు. ఇవాళ రేపని సముదాయిస్తున్నాడు. ''నాన్నా నీళ్ళు తోడుతాలెగు'' మనోరమ తండ్రిని కేకేసింది. లక్ష్మయ్య పైకి లేచి పందిరి గుంజకు చుట్టిన గోచీగుడ్డను మొలకు చుట్టుకొని స్నానానికి వెళ్ళేడు. స్నానం పూర్తయి పంచెకట్టుకునేలోపే ఉరుములు మెరుపులతో ధుమధుమలాడుతూ వచ్చింది సుజాత.

''అయ్యోవ్! ఈ సంగతి నీదాకా వచ్చిందా లేదా! వచ్చినా నిమ్మకు నోరెత్తకుండా ఊరుకున్నావా? నీ మేనల్లుడు రేప్పొద్దున ఎగిరి అమెరికాకు పోతున్నాడంటగా! పెద్ద మునసబు కొడుకు డబ్బులు సర్దేడంట. మునసబు మనమరాల్ని చేసుకునే ఒప్పందమ్మీద. ఊళ్ళోనే ఉంటిమి . ఈ మంతనాలు మనకు తెలువక పొయ్యె.''

''ఎవరుచెప్పేరే నీకా సంగతి?'' మెల్లగా అడిగాడు లక్ష్మయ్య. మనోరమ కళ్ళు మాత్రం మంట వైపున్నా చెవులు మాత్రం మాటల వైపు తిప్పింది.

''ఊరంతా కోడై కూస్తుంటె ఒకళ్ళు చెప్పేదేవిటయ్యా? వాడు పుట్టిన నాటి నుండి నువ్వు పెట్టిన పెట్టుబడంతా ఏమైనట్లు? అక్షరాభ్యాసం కాడినుండీ నిన్నటి దాకా మనసొమ్ముతోనే కదా చదివాడు. ఇయ్యాల్టికియ్యాల అమెరికా పోవటానికి డబ్బులు సర్దలేక పోయామని మన బిడ్డ ఎగట్టిందా? పో! పోయి తేల్చుకో పద. నా బిడ్డని చేసుకుంటాడో లేదో'' పెద్దగా అంది సుజాత.

''అయిందానికి కానిదానికి ఊరికే నోరు పారేసుకో బాకు. అరచి రాద్ధాంతం చేయకుండా కాస్త నోరు మూసుకో. కాస్తుంటే ఇంకాస్త చెప్పుకుంటారు ఊళ్ళో జనం. అరిస్తే నలుగురిలో నవ్వుల పాలయ్యేది మనమే. -డపిల్ల గల్లోలం. రాత్రికి నేవెళ్ళి కనుక్కుంటాలే.'' లక్ష్మయ్య బాడీ వేసుకుని బయటకు బయలు దేరాడు.

''ఎల్లకాలం నా నోరు మూసిద్దువు కానీలే. వద్దయ్యా అంటే మేనల్లుడు మేనల్లుడని ఉన్నదంతా ఊడ్చి వాడి ఎదాన పోసేవు. ఇయ్యాల నన్ను, నాపిల్లలను అన్యాయం చేశావు!'' రోషంగా మాట్లాడింది సుజాత.

''నీయవ్వ! నోటి దాట లంజా! నోరువూస్తావా? పళ్ళు రాలగొట్టమంటావా?'' అంటూ మంచం పక్కనే ఉన్న గడ్డి మోపు తాడందుకుని సుజాత వీపు మీద ఫెళ్ ఫెళ్మని రెండు దెబ్బలు వేశాడు లక్ష్మయ్య. సుజాత కుమిలి పోతూ ఏడుస్తూనే ఇంట్లోకి నడిచింది. లక్ష్మయ్య బజార్లోకి నడిచాడు.

వర్తమానం లోకి వచ్చాడు లక్ష్మయ్య. మంచం పట్టటానికి భార్యను లేపుదామన్న -లోచనను విరమించు కున్నాడు.

గుడ్లగూబ ఒకటి కరెంటు వైరు మీద కూర్చుని మెడను రెట్టించి అటు ఇటు తిప్పి మిడి గుడ్లేసుకు చూస్తుంది. అంత రాత్రిలోనూ ఏదో పని ఉన్నట్లు కారు నల్లటి జెముడు కాకొకటి పెద్దపెద్దగా అరుస్తూ చెట్టూ చుట్టూ గిరికీలు కొడుతోంది. ఎక్కడివో కట్టు గొయ్యలు తెంచుకున్న బట్టెగొడ్లు రెండు భయం భయంగా బిత్తర చూపులు చూస్తూ పెద్ద పెద్దగా అరుస్తూ చేలెంబడి పరుగులు తీస్తున్నాయి.

మంచమ్మీద కూర్చునే దక్షిణం వైపున్న పుగాకు బ్యార్నీ వైపు చూచేడు లక్ష్మయ్య. నిరుడు ఈ రోజుల్లో బ్యార్నీ పొయ్యి భగభగ మండుతూ ఉంది. పగలంతా పొలంలో -కుకొట్టే పనులతోనూ రాత్రులు బార్నీ దగ్గర పచ్చాకు గిల్లే పనులతో, ముఠా కూలీల అరుపుల్తో, కేకలతో సందడిగా ఉండేది. అయిదారు నెలలు అడ్డమైన చాకిరీ చేసి వేలకువేలు పెట్టు బడులు పెట్టి పండిన పుగాకును బోర్డు కాడికి తీసుకెళ్ళి లైన్లో పెడితే ఎట్టుందో చూడటానికి కూడా ఒక్క వ్యాపారస్తుడు ముందుకు రాకపాయె. మూడేళ్ళనాడు కొన్న పుగాకే బోర్డుదాటి బయటకు పోలేదని, చేతిలో పెట్టుబడులకు డబ్బులాడటం లేదనీ చిన్న వ్యాపారస్తులు ఎవ్వరూ - దరిదాపుల్లోకి రాకపోతిరి. రెక్కలు ముక్కలు చేసుకొని తలతాకట్టుపెట్టి పండిస్తే కొనేవాడు దిక్కు లేక పాయె!

ఈ లోగా ఎండకూ, గాలికీ పుగాకు పళపళ లాడటం, రంగు మారటం, గ్రేడు తగ్గటం, ఎక్స్‌పోర్ట్ క్వాలిటీ కాదనటం - ఎందుకిట్లా జరిగిందని రైతులు మీటింగు పెట్టి ఇదంతా పెద్ద కంపెనీలు, విదేశీ కంపెనీలు పుగాకును చౌకగా కొనటానికి చేస్తున్న మాయని తేలిస్తిరి. మూడేళ్ళు చిన్నా చితకా వ్యాపారులకు పుగాకు -ర్డర్లు లేకుండా చేసి, ఎక్స్‌పోర్ట్ కానీకుండా -పి వాళ్ళ -క్షన్ ప్లాటుఫారాలవైపు రాకుండా పోటీ లేకుండా చేసుకుంటిరి పెద్ద కంపెనీల వాళ్ళు. ఇక లాభం లేదని రైతులు రైళ్ళాపి ధర్నాలు చేస్తిరి.

బస్సుల్ని, లారీల్ని నడిరోడ్డుమీద నిలేస్తే గవర్నమెంటు దిగొచ్చి ఎస్టీసీలను పంపి కొనిస్తారనే! ఈ లోగా పెద్ద కంపెనీలు అన్నీ ఒకటై సిండికేటుగా మారి వేలం పాటల్లో పోటీ పడకుండా "నువ్వు నాలుగు బేళ్ళు కొనుక్కో నేను నాలుగు బేళ్ళు కొంటా" అని అయిన కాడికి, వచ్చిన కాడికి రైతుల్ని ముంచితిరి - తీరా చూస్తే పెట్టిన పెట్టు బడులు సరే! పండింది అమ్ముకోడానికే దేవుడు కనబడే!

ఇట్టా కాదని ఒక సంవత్సరం పుగాకు పండించకుండా క్రాపుహాలిడే వేసుకుందామని రోడ్డుమీద రైతుల మీటింగు - పుగాకు పంట వెయ్యాలని కొందరు, వద్దని కొందరు - బోర్డు దగ్గర రైతుల అభిప్రాయం ప్రకటించాలని కోర్టు -దేశం - పెద్ద మునసబు కంపెనీ గుమస్తా రైతుల మీటింగు దగ్గరకు వచ్చి ఈ సంవత్సరం పుగాకు వేసుకునే వాళ్ళకు వాళ్ళ కంపనీ తరఫున వాళ్ళు పురుగు మందులను ఫ్రీగా ఇస్తారని చెప్పేడు. జనంలో కలకలం - దీనివలన మీ కంపెనీకేమి ఒరుగుతుందని నిలదీసేరు జనం.

"ఒరేయ్! ఇందులోనే ఉందిరా కిటుకంతా. ఎట్టయినా మనచేత పుగాకు వేయించాలని కంపెనీలోల్ల పన్నాగం. మొన్నటికి మొన్న సిగరెట్టు కంపెనీలోల్లు మినిష్టర్ని పట్టుకొని వాళ్ళ వైపు త్రిప్పుకొని క్రాపుహాలిడే కాకుండా చెయ్యాలని చూచేరు. రైతులందరూ ఒకేమాట మీదుండే సరికి అది వీలుగాక ఇప్పుడు రైతులు వెళ్ళినట్లుగానే కోర్టు కెళ్ళేరు. మనమిప్పుడు పంటలేస్తేనే కదా ఏదో ఒక రేటుకి మనల్ని ముంచి వాళ్ళు వ్యాపారాలు చేసుకునేది. ఈ ఒక్క సంవత్సరం -గితే కిందటేడు నిల్వాలన్నీ అయిపోతాయి. వచ్చే సంవత్సరం ఎట్టయినా రేటు పెట్టి కొనల్సిందే అదీగాక రైతులందరూ ఒకటైతే వాళ్ళ-టలు సాగవుగా. మనల్ని ఏమార్చి, ప్రలోభపెట్టి చీల్చాలని చూస్తున్నారు. మనల్ని ఎట్టయినా పుగాకు వేయించాలని పై దేశాల్నించి దొరలొచ్చి కూర్చుని పెద్ద కంపెనీలోల్లని జాదేస్తున్నరు. వాడి మాటలు నమ్మ బాకండిరో" అంటూ అరిచేడు.

జనంలో కలకలం మొదలైంది. ఒకరిద్దరు మునసబు గుమస్తాను చెయ్యికూడా చేసుకున్నారు. -ఖరకు క్రాపుహాలీడే చెయ్యాలని నిర్ణయించేరు రైతులు. "ఏం రోజులొచ్చినాయిరా మన బతుకులకు. మనచుట్టూ ఏం జరుగుతుందో తెలియని రోజులైనై. పడమట దేశాన వేరుశనగ పంట వేసేరన్న! ఇయ్యేడు కాయ ఏందిగిందని! అమ్ముకునే కాడ కొచ్చేసరికి..." సవకసవకని ఏ ఇంట్లో చూచినా పామాయిలే వాడుతుంటిరి. మలేషియా నుండి వచ్చిన పామాయిలు బొంబాయి హార్బర్లో మూలుగుతుందిట. ఇంక మన శనక్కాయలు కొని ఏంచేసుకోవాలని అంటున్నారు వ్యాపారులు. ఏ పంట వెయ్యాలో తెలీదు. ఏదొ ఒకటి ధైర్యం చేసి వేస్తే అది కొంటారో లేదో తెలీదు. ఇంతకు ముందంతా పంట పండేదే గగనం. ఇప్పుడు అమ్ముకోవటం కూడా కనాకష్టమైంది. అసలు సేద్యమే మానేసి ఏ రోడ్డూ పనికో కూలీలుగా పోతే నయమనాలి. ఇంట్లో నలుగురముంటే నాలుగొందలు వస్తాయి. మీటింగుకు పక్క ఊర్నించి వచ్చిన రైతు కూడా ఇదే అన్నాడు.

అన్నీ గుర్తొచ్చి మనసు వికలమైంది లక్ష్మయ్యకు. మంచమ్మీంచి లేచి ఒళ్ళు విరుచుకున్నాడు. చెప్పులేసుకొని బొటన వేళ్ళు సర్దుకుని బ్యార్నీ వెనక్కి వెళ్ళాడు. -యన అటు వెళ్ళగానే కూతురు మనోరమ మంచమ్మీంచి లేచి కూర్చుంది. చెదరిన జుట్టును, పైటను సర్దుకుని తండ్రి వెళ్ళిన వైపు గబగబా నాలుగడుగులు వేసింది. లక్ష్మయ్య ముంగాళ్ళమీద కూర్చుని ఒంటేలు పోసుకుని పైకి లేస్తున్నాడు. బొయ్యి మంటూ -కాశంలో వినబడీ వినబడనట్లు శబ్దం... మిణుకు మిణుకు మంటూ ఎర్రలైట్లు వెలుగుతున్న విమానమొకటి -కాశంలో వెడుతోంది. ఎర్రలైటు వెడుతున్నంతసేపూ అలానే చూస్తూ నిలబడ్డాడు లక్ష్మయ్య. మనోరమ మనసు కుదుట పడింది. చేలో పురుగుమందు చల్లేపని అయిపోగానే ఖాళీ డబ్బాల్ని మిగిలిపోయిన మందుడబ్బాల్ని బ్యార్నీ వెనుక గుర్తుగా పూడ్చి పెడతాడు. లక్ష్మయ్య - ప్రదేశానికి దూరంగా ఉండటంతో కుదుట పడి గబగబా వచ్చి తన మంచం మీదకి చేరింది మనోరమ. ఇంతవరకూ ఒక వైపు తిరిగి పడుకున్న సుజాత ఇప్పుడు రెండో వైపు తిరిగి పడుకుంది.

లక్ష్మయ్య వచ్చి మంచమ్మీద కూర్చున్నాడు. పక్కగుడ్డలు మళ్ళీ దగ్గరకు చుట్టి మరొక్కసారి మంచాలవైపు చూచేడు. మనోరమ గప్‌చుప్‌గా కళ్ళు మూసుకుంది. పొద్దున పొలానికెడుతూ సుజాత అన్న మాటలు గుర్తుకు వచ్చాయి -మెకు.

"మేనల్లుడు, మేనల్లుడని నీకు ఇంజనీరు మొగుడ్ని కట్ట బెట్టాలని ఎగురుకుంటూ ఈ ఇంట్లో నా ఒళ్ళు గుల్ల చేసాడు మీ నాయన. -చదువుకు పెట్టిన డబ్బులున్నట్లయితే ఇయ్యాల నీ పెళ్ళి సలక్షణంగా జరిగిపోవును. ఇన్నాళ్ళూ అనుకున్న సంబంధం, అయిన సంబంధం ఎనక్కెడితే నలుగురూ ఏమనుకుంటారో? పిల్ల లోనే ఏదో లోపముందని అనుమాన పడుతారు గామాల. డబ్బుకు డబ్బూ పోయే, పరువుకు పరువూ పోయె. నలుగురిలో పలుచనయితిమి. అట్టాని నువ్వేమైనా అగాయిత్యం చేసుకుంటావేమో మల్ల! -గం చెయ్యబాక! జరిగిందేదో జరిగింది. జరగాల్సిందానికి - బగమంతుడున్నాడు. కాస్త మీ నాయన్ని కూడా కనిపెట్టుండు. రాత్రినుంచి మనలోకంలో లేడు."

కళ్ళు తెరిచి తల్లి మంచం వైపు చూచింది మనోరమ. బుగ్గ మీద వాలిన దోమను కళ్ళుమూసుకొని శబ్దం వచ్చేట్లు చేత్తో కొట్టింది సుజాత. మళ్ళీ చూపును తండ్రి మంచం వైపు కదిలించింది. కూర్చునే -కాశం వైపు చూస్తున్నాడు లక్ష్మయ్య. -కాశంలో ఎగిరిపోయిన విమానంకోసం దేవులాడుతున్నట్లుంది -మెకు. మళ్ళీ కళ్ళుమూసుకుంది మనోరమ.

గోడమీద కోడిపుంజు రెక్కలు టపటపా కొట్టుకుని కూత వేసింది. కరెంటు తీగమీద గుడ్లగూబ ఒకసారి ఆకాశంలో గిరికీలు కొట్టి మళ్ళీ అదే స్థానంలో కూర్చుంది. జెముడు కాకి అవిశ్రాంతంగా అరుస్తూ ఇంటిముందున్న చెట్టు చుట్టూ గిరికీలు కొడుతుంది. కళ్ళు మూసుకున్న మనోరమ కళ్ళ ముందు అనేక దృశ్యాలు...

పెద్ద మనిషి అయినప్పుడు మేనత్త వచ్చి వాటేసుకుని "నా బంగారు తల్లి" అంటూ తనచుట్టూ చేతులు తిప్పులాడి కణతల మీదుంచుకొని మెటికలు విరిచిన శబ్దం... సెలవలకొచ్చిన సురేషు పంచలో మంచం మీద కూర్చుని తండ్రితో మాట్లాడుతూ ఇంట్లోకి తొంగిచూసి తనకు మాత్రమే తెలిసేట్లు పెదవులమీద మెరిపించిన చిరునవ్వు... అట్లతద్ది పండుగ నాడు సాయంసంధ్యలో తను ఎక్కడ పడుతుందో అని సుతారంగా ఉయ్యాల ఊపిన సురేషు... నీకేమి ఇంజనీరు మొగుడంటగా అని తన వైపు ఈర్ష్యగా చూచిన తోటి ఆడపిల్లలు...

"తాను సురేషుని ప్రేమిస్తుందా?" తనను తానే ప్రశ్నించుకుంది మనోరమ. "లేదు లేదు అంతకన్నా ఎక్కువే. ప్రేమకు హద్దుంది. అనుబంధానికి హద్దులేదు. తను పుట్టగానే సురేషుకు పెళ్ళాం పుట్టిందని పడ్డపేరు... అలాఅలా ఎదిగి ఈ పద్దెనిమిదేళ్ళలో దృఢమైంది - ముద్ర..." ఆలోచిస్తోంది మనోరమ.

తండ్రి చితికిన మేనత్త సంసారానికి ఆసరా అయినాడు. అప్పోసొప్పో చేసి సురేషును బాపట్లలో ఇంజనీరింగు చదివించేడు. రేపు మాఘమాసంలో తిరుపతి వెళ్ళి - మూడుముళ్ళూ వేయిద్దామనుకున్నాడు. ఈ లోగా సురేషు అమెరికా వెళ్ళాలన్నాడు. ఖర్చులకు లక్షరూపాయలు కావాలంటూ ఇంటి చుట్టు తిరిగింది మేనత్త. ఊళ్ళో ఎవరినడుగుదామన్నా వెయ్యి రెండు వేలు కాదాయె. ఎక్కడి ధాన్యం అక్కడే ఉండి పచ్చనోట్లు చూడుటే కష్టంగా ఉంది. ఉన్న కాస్త పొలమూ పోకూరు కోమట్ల దగ్గర తాకట్టు పెట్టి మూడు రూపాయల వడ్డీకి తెచ్చేడు. అది ఇప్పటికి తడిసి వడ్డీతో మోపెడైంది. లక్షరూపాయలు సర్దటం తనవల్లకాదని చెప్పగానే కళ్ళనీళ్ళు పెట్టుకుంది మేనత్త.

ఏం మాట్లాడుకున్నారో ఏమో... రాత్రికిరాత్రి పెద్దమునసబు కొడుకు లక్షరూపాయలు సర్దాడని, అమెరికా వెళ్ళడానికి అన్ని ఏర్పాట్లు చేసేడనీ తెలిసింది. - రోజు పొద్దునే అమెరికా వెళ్ళి పోయాడనే కబురుతో పద్ధెనిమిదేళ్ళ మానసిక అనుబంధం లక్షరూపాయలలో తెగిపోయింది.

"అన్నాళ్ళూ వాడి చదువు పెట్టిన ఖర్చుకు అణా పైసలతో సహా వడ్డీకి కట్టి అబ్బాయి అమెరికా నుండి పంపగానే తీరుస్తామని" సురేషు తండ్రి అన్నట్లు ఊరంతా పుకారు. అన్నీ గుర్తొచ్చి మనోరమ మథన పడ సాగింది. "ఇలా ఎందుకు చేసేడు సురేష్? బాగా చదువుకున్న వాడు అన్నీ తెలిసిన వాడు.... తనంటే ఎంతో ఇష్టమనుకునేది. చిన్నప్పటినుండీ తనకు లెక్కలు రావనీ, లెక్కలు రాకపోతే చదువులో చాలా కష్టమని, తనని కష్టపడి లెక్కలు నేర్చుకోమని చెప్పేవాడు" తననుంచి సురేషుని దూరం చేసిన లెక్కల గురించి ఆలోచించ సాగింది మనోరమ. మెల్లిగా కళ్ళు మూతలు పడసాగాయి.

లక్ష్మయ్య మంచమ్మీద కూర్చుని ఆకాశం వైపు చూస్తున్నాడు. ఆయనకు భవిష్యత్తంతా చీకటిగా కనబడుతుంది. తనచుట్టూ జరుగుతున్న విషయాలేవీ అంతు చిక్కటం లేదు. మేనల్లుడు తనకూతుర్ని కాదని వేరే సంబంధం స్థిరపరుచుకుని ఎగిరి పోయేడు. ఎటు చూచినా అప్పులు... వెనక ఎదిగొస్తున్న పిల్లలూ... ఆయన మదినిండా ఎడ తెగని ఆలోచనలు... "కూతురి పెళ్ళి చేయగలనా... మగపిల్లలకి ఏదో ఒక దారి చూపగలనా..." సుజాత అన్నట్లు తెలిసో తెలియకో తన పిల్లలకు అన్యాయమే జరిగింది. వ్యవసాయం చేసి లాభం లేదు. పెట్టుబడులు, ఊర్నిండా అప్పులు తప్ప పైసా వెనక్కి చూడటంలేదు. ఈ పరిస్థితులన్నింటినీ భవిష్యత్తులో జయించ గలనా? గుండె నిండా దుఃఖం ....సమాధానం లేని ప్రశ్నలు... మళ్ళీ మంచమ్మీంచి లేచేడు. ధాన్యం పురిచుట్టూ ఒక చుట్టు తిరిగాడు. పుగాకు బ్యార్నీ పొయ్యిని ఒక చేత్తో తడిమాడు. మళ్ళీ బ్యార్నీ చాటుకు వెళ్ళాడు. మనోరమకు మాగన్నుగా నిద్ర పట్టింది. సుజాత కళ్ళు తెరిచి మనోరమ మంచం వైపు లక్ష్మయ్య మంచం వైపూ చూచి ఉలిక్కి పడింది. లక్ష్మయ్య కోసం బ్యార్నీ వెనక్కి పరిగెత్తింది. అప్పటికే లక్ష్మయ్య పురుగు మందులు పూడ్చి పెట్టిన దగ్గర పుల్లతో గుంటను తవ్వేడు. ముంగాళ్ళ మీద కూర్చుని మందుడబ్బాలు బయటకు తీసేడు.

ఒక్కోడబ్బాను రెండుచేతుల్తో ఊపిచూస్తూ ఖాళీ డబ్బాల్ని పక్కన పడేస్తున్నాడు. పురుగుమందు డబ్బామూత తీసేడు. సుజాత వెళ్ళి గభాల్న లక్ష్మయ్య చెయ్యి పట్టుకుంది. "నువ్వొక్కడివే తాగితే ఎట్టయ్యా! నా గొంతులోనూ, నా బిడ్డల గొంతులోనూ కాస్త పొయ్యి. సస్తే అందరం కలిసే సద్దాం. మళ్ళీ బతికినోళ్ళ ఉసురు నీకెందుకు" అంటూ లక్ష్మయ్య చేతిలోని మందు డబ్బాను విసురుగా లాక్కొని దూరంగా పారబోసింది. లక్ష్మయ్య లేచినిల్చుని నిలువెల్లా దుఃఖంతో వణుకుతున్నాడు. కాళ్ళు కంపిస్తుంటే నడక తడబడుతోంది. ఏదేదో గొణుక్కుంటూ చిన్నపిల్లాడిలా మెల్లిగా ఏడవటం మొదలు పెట్టాడు. పొంగిపొరలే దుఃఖం... మెల్లిమెల్లిగా కన్నీరై ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.

"ఏడవబాకయ్యా! గమ్మునుండు. అపరేత్రి... ఎవ్వరైనా చూస్తే బాగుండదు. ఇంట్లో పెళ్ళీడు కొచ్చిన పిల్లుంది, నలుగురిలో వెలితి పడతాము. అయినా నీ భ్రమ కానీ, ఇంత బతుకూ బతికి ఒక్కగానొక్క పిల్ల పెళ్ళి చేయలేక

పోతామా? మనకూ రెక్కలున్నయి గదయ్యా. ఈ మాయదారి సేద్యం కాకపోతే కూలి చేసైనా బతికిచ్చుకోమా బిడ్డల్ని! సరే పద! ఇట్టాంటి -లోచన ఇంకెప్పుడూ చేయబాక'' అంటూ లక్ష్మయ్య చేతి రెక్క పట్టుకుని లాక్కువచ్చి మంచమ్మీద కూర్చోపెట్టింది. మనోరమ జరిగింది చూచి నిశ్చేష్టురాలై మంచమ్మీద కూర్చునుంది. మగ పిల్లలిద్దరూ మంచి నిద్రలో ఉన్నారు. సుజాత ఖాళీ అయిన మంచి నీళ్ళ చెంబు తీసికొని ఇంట్లోకి వెళ్ళి నీళ్ళు నింపి లక్ష్మయ్య చేతికి అందించింది. పక్కనే కూర్చుని నీళ్ళు తాగిన తరువాత గుండెల మీద అరిచేతుల్తో మృదువుగా రాసింది. కాసేపటికి లక్ష్మయ్య తేరుకున్నాక వాములోంచి గొడ్లకు గడ్డి తీసి వేసొచ్చి మంచం కాళ్ళ కట్ట మీద కూర్చుంది. ''అమ్మాయ్! నువ్వు పడుకో'' అంది కూతురుతో. గుడ్లగూబ మిడిగుడ్లేసుకుని చూస్తూనే ఉంది. జెముడు కాకి అరుస్తూ చెట్టుచుట్టూ గిరికీలు కొడుతూనే ఉంది. బట్టెగొడ్లు మేతమెయ్యకుండా నిల్చోని మోరలెత్తి భయం భయంగా చూస్తున్నాయి.

ఇంతలో హఠాత్తుగా ఉరుము ఉరిమినట్లు శబ్దం.... -కాశాన కాకుండా భూమిమీద ఉరిమిన సవ్వడి... ఉత్తరం వైపు నుండి దక్షిణం వైపుకు దడదడమని భూమి కదిలిన జలదరింత.... పుడమి తల్లి పటపట మని ఒళ్ళు విరిచిన శబ్దం.... లిప్త కాలంలో మంచాలు, పందిరి, ఇల్లూ, గోడలూ .... సమస్త భూమండలమూ కంపించిన అదురుబాటు. ఇంట్లోని అటకమీద వస్తువులు దడదడ జారిపడిన శబ్దం....ఇంటి ముందు కట్టేసున్న పశువులు కట్టు కొయ్యని తెంచు కోవడానికి చేస్తున్న ప్రయత్నం.... కోళ్ళు, పశువులు, జంతువుల అకాలపు అరుపులతో కోలాహలం.

''దీని మోదులార నేల తిమ్మిరి గామాల! గుండె గుభేలు మనిపించింది. యాడ ఏ అట్టడుగు పొరల్లో పుట్టిందో. ఏ పాతాళాన కడబారిందో, ఈడంతా వణికించింది. అయ్యోయ్! పిల్లోల్లమీద చెయ్యెయ్యి, దడుచుకుంటారు'' అంటూ సుజాత గభాల్న వెళ్ళి పెద్ద కొడుకు మీద చెయ్యి వేసింది. మనోరమ వైపు తిరిగి ''అమ్మాయ్! భయపడమాక. నేల తిమ్మిరేలే! మనల్నేం చెయ్యదు''అంది.

లక్ష్మయ్య కొడుకుమీద చెయ్యివేసి నిమిరి సుజాత వైపు ధైర్యంగా చూసేడు. - రాత్రి నిద్రలో ఉన్న వాళ్ళెవరు భూకంపం వచ్చింది గమనించనే లేదు. మాగన్నుగా మేలుకున్న వాళ్ళు - ప్రకంపనాల్ని గుర్తించనేలేదు. లక్ష్మయ్య, సుజాత, మనోరమ లాంటి వాళ్ళు మాత్రం భూకంపాన్ని గుర్తించి అప్రమత్తులయ్యేరు.

**శ్రీ కాట్రగడ్డ దయానంద్:** *తెలుగు నాట వేగంగా జరుగుతున్న సామాజిక మార్పులను తమ రచనల్లో ప్రతిబింబిస్తున్న నేటి తరపు ఉత్తమశ్రేణి కథకుల్లో ఒకరు. చాలా మంచి కథలు, కవితలూ, వ్యాసాలూ రాశారు. ఒంగోలు వద్ద టంగుటూరు పోస్టాఫీసులో ఉద్యోగం. వీరు 1965లో దిగువ మధ్య తరగతి వ్యవసాయ కుటుంబంలో జన్మించారు. రైతుల దీనావస్థలను ప్రత్యక్షంగా చూసినవారు కావడం వలన వీరి కథల్లో బడుగుజీవితాల సాదక బాధకాలు వాటి మధ్య దాగివున్న మానవీయమైన విలువలూ కనిపిస్తాయి. హృదయాన్ని కదిలించేవిగా, మనల్ని -లోచింపచేసేవిగా వీరి కథలు ఉంటాయి. అనేకమైన పత్రికలూ, సంకలనాలలో వీరి కథలు చోటు చేసుకున్నాయి. 'జ్యేష్ఠ లిటరరీ అవార్డు', 'నందివాడ భీమారావు అవార్డు' గ్రహీతలు. వీరి కథ 'పండుటాకు' ను -ంధ్రజ్యోతి సాహిత్య వేదిక ఈ శతాబ్దపు వంద ఉత్తమమైన కథల్లో ఒకటిగా ఎన్నుకుంది.*

# సంసారి విలాపం

- మురళీకృష్ణ

యద్భావం తద్భవతి ఎందుకు నీకనుమానం?
పరనారిని వీక్షిస్తే రౌరవమే పరలోకం

తెలుగు ఫిలిం వచ్చిందట యేవండీ పోదామా
సరే పదా నీ కోరిక తీర్చుటయే నా ధర్మం

సినిమా సినిమాకి భలే సంస్కృతిలో పురోవృద్ధి
హీరోయిన్ -హార్యం కనులవిందు ఛీ ఛీ

పాటొస్తే నాకన్నులు మూస్తానంటే ఎట్లా
నాకన్నులు పత్తికాయ లౌతుంటే నా తప్పా?

యంటీవీ చూడరాదు బేవాచ్ ని వాచరాదు
సినిమాలో సీన్లొస్తే ఛానెల్ మార్చెయ్యవలెను

సోఫాలో కాళ్ళు జాపి సాంపారగ సేద తీరి
జీడిపప్పు నంజుకుంటు బీరుతాగుదామంటే

నో నో నో వీల్లేదు, శుక్లపక్ష చంద్రునివలె
పొట్ట పెరిగి పోతున్నది తగ్గించది, ఛంపుతాను

పొట్టలేని వాడెవడట? ఎంతుంటే అంత గొప్ప
ఇంట్లో వంటలు బాగా తింటున్నాడవును మరీ!

కొండలెక్కి దిగాలంట కసరత్తులు చెయ్యాలిట
కించిత్తుగ టయిముంటే కునుకు తీస్తె పాపమంట

బాబిగాడి డయాపర్లు మార్చాలా, ఛీ అంటే
అది అరోమ థెరపీ అట -రోగ్యానికి మంచిది

లాండ్రీలూ, వాక్యూములు పెంట పోగు పారేయుట
ఏమి దేశమో రామా ఏమి సుఖం పరంధామ!



# దక్షిణ భారతీయ భాషా శాస్త్రజ్ఞుడు: శ్రీ ముర్రే ఎమెనో

- మాధవ్ మాచవరం

Do you know why the right hand is called 'kudi ceyi' in Telugu, our mother tongue? That it has an ethno-cultural significance in Telugu, and in most other Indian languages? Do you know the stories we heard when we were kids, from our grand parents are more than mere tales? Do you know that irrespective of the language spoken, we all are bound by a common 'India-ness'? Well! This is what linguists do. They explore the secrets of languages, their evolution and the influence of the culture on the words we use day-to-day. And do you know, a great Indologist, a world renowned linguist, an expert in south Indian languages, lives among us, right here in Bay Area? That he is the one to give us the only etymological dictionary of our language family? That he is the one who investigated the extempore tribal poets of south India, whose talent in oral poetry is second to none? That Dr. Bh. Krishnamurti, a world renowned telugu linguist, was a dear student of him? In an exclusive interview, Prof. Emeneau shared with us his passion for linguistics, his respect for Indian linguistic heritage and his life in general. He is a true noble soul to who, we are forever indebted!

అనుకున్న సమయానికంటే ముందుగానే తలుపు తట్టినా, సాదరంగా -పేక్షతో లోనికి -హ్వానించారాయన. ఇంచుమించు వంద ఏండ్ల జీవితం ఏమాత్రమూ తగ్గించలేని ముఖవర్ఛస్సు... అనేక దశాబ్దాలుగా పోగుచేసుకున్న విజ్ఞానమూ, అనంతమైన వినయమూ, మానవత్వమూ మూర్తీభవించిన విగ్రహం... భారతీయ భాషల ప్రస్తావన రాగానే -యనలో ఉప్పొంగిన ఉత్సాహమూ -సక్తీ చూస్తే, -యన కేవలం 98 ఏండ్ల యువకుడనిపిస్తుంది.



ఎక్కడో కెనడాలో పుట్టి, ఇంగ్లాండు అమెరికాలలో చదువుకుని, అమెరికాలో పనిచేస్తూ. భాషా పరిశోధన కోసం, భారత దేశం వెళ్ళి, - జన జీవన స్రవంతిలో కలిసిపోయి, దక్షిణ భారతీయ భాషలూ, శబ్దాలూ, శబ్ద వ్యుత్పత్తులపై (Linguistics, phonetics and Etymology) పరిశోధన చేసి, వాటిని వెలుగు లోకి తెచ్చిన భాషామహర్షి శ్రీ ఎమేనో గారిని పున:పరిచయం చేయగలగడం నా అదృష్టంగా భావిస్తున్నాను.

ఎమెనో 28 ఫిబ్రవరి 1904 లో, కెనడా దేశపు నోవాస్కోషియా ప్రాంతపు లునెన్బర్గ్ అనే ఒక రేవు పట్టణంలో జన్మించారు. - పట్టణ జనాభా అంతా ఫ్రెంచి, జర్మనీ దేశాలనుంచి వలస వచ్చిన వారే. -ందువల్ల వాళ్ళ వాడుక భాష అయిన -ంగ్లం, -పట్టణానికే చెందిన ఒక ప్రత్యేకమైన యాసతో నిండి ఉండేది. ఎమెనోకి బాల్యం నుంచీ భాషా వ్యత్యాసాలలో కుతూహలం కలగటానికి అది కారణమైంది. చిన్నప్పటి నుంచీ -యన చదువుల్లో ప్రతిభావంతుడుగా రాణించారు. పుస్తకపఠనమంటే విపరీతమైన -పేక్ష. ప్రథమశ్రేణిలో స్కూలు చదువు పూర్తి కాగానే, డల్హౌసీ విశ్వవిద్యాలయంలో లాటిన్, గ్రీక్ భాషలలో బి.ఏ పట్టా పుచ్చుకున్నారు. అప్పుడాయనకు బంగారు పతకమూ, రోడ్స్ స్కాలర్షిప్పూ లభించాయి. దాంతో ఇంగ్లాండ్ దేశపు -క్స్ఫర్డ్ విశ్వవిద్యాలయంలో చదువు కొనసాగించారు. తరువాత అమెరికా దేశపు యేల్ విశ్వవిద్యాలయంలో లాటిన్ భాషోపాధ్యాయుడుగా జేరి, అదేసమయంలో సంస్కృతమూ, ఇండో-యూరోపియన్ భాషల వ్యాకరణమూ నేర్చుకొన్నారు. తాళపత్ర గ్రంథాల -ధారంగా సంస్కృత జానపద వాఙ్మయం 'భేతాళ పంచ వింశతిక' ను -ంగ్లంలో ప్రచురించినందుకు -యనకు యేల్ విశ్వవిద్యాలయం 1931లో డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది. - తరువాత 1935-38 మధ్యకాలంలో భారతదేశంలో స్వయంగా నివసించి, లిపిలేని (కేవలం మౌఖికమైన, non-literary) ద్రావిడ భాషలపై పరిశోధనలు చేశారు. అమెరికా లోని బర్కిలీ విశ్వవిద్యాలయంలో 1940 నుండీ

అధ్యాపకులుగా ఉన్నకాలంలోనూ, పదవీ విరమణ తర్వాత ఈనాటికికూడా అకుంఠిత దీక్షతో భారతీయ భాషాశబ్దశాస్త్ర రహస్యాల్ని అయన విశ్లేషిస్తూనే ఉన్నారు.

శ్రీఎమెనో ప్రచురించిన అసంఖ్యాకమైన వ్యాసాలూ, పుస్తకాలూ, -యన విజ్ఞానానికీ, భాషల పుట్టు పూర్వోత్తరాలపై -యనకి గల -సక్తికీ నిదర్శనాలు. -క్స్‌ఫర్డ్ విశ్వవిద్యాలయంలో పని చేసిన కీ.శే. బర్రో తో కలిసి ఎమెనో ప్రచురించిన 'ద్రావిడ భాషావ్యుత్పత్తీ విశేష నిఘంటువు(Dravidian Etymological Dictionary, aka. DED)' తరతరాలకూ నిలిచిపోయే ఉద్గ్రంథం. అనేక భాషలుండి, - భాషలన్నీ స్వతంత్ర ప్రతిపత్తిని కలిగివున్న ప్రదేశాన్ని 'భాషా ప్రదేశం(Linguistic Area)' అని శాస్త్రజ్ఞులు పిలుస్తారు. భారతదేశం కూడా అలాంటి ఒక భాషా ప్రదేశం(-ర్యావర్త, ద్రావిడ, ముండా భాష కుటుంబాల ద్వారా) అని -యన కనుక్కోవడం భారతీయ భాషలకు ఒక కొత్త వెలుగు ప్రసాదించింది. అంతేకాక, మనకు తెలియకుండానే కాలగర్భంలో కలిసిపోతున్న అనేక భారతీయ భాషల్ని కాపాడుకోవాల్సిన తక్షణ కర్తవ్యాన్ని మనకి గుర్తు చేసింది. ఎమెనో ప్రియ శిష్యుడు, -ంధ్రులు గర్వించదగ్గ భాషాశాస్త్రజ్ఞుడు, శ్రీ భద్రిరాజు కృష్ణమూర్తి మాటల్లో చెప్పాలంటే ఎమెనో కేవలం ఒక విశిష్ట శాస్త్రజ్ఞుడు మాత్రమే కాదు. ఒక మహామనీషి కూడానూ. -యన మంచితనం, ఏమాత్రమూ గర్వం లేని ప్రవర్తన, శాస్త్రీయ పరిశోధనలో -యన చూపించే ఏకాగ్రత, శ్రద్ధాసక్తులు -యన శిష్యులందర్నీ ఎంతగానో ప్రభావితం చేశాయి. -యన శిష్యులందరికీ -యన ఒక గొప్ప స్ఫూర్తి, మార్గదర్శి..

సిలికానాంధ్ర వారు నిర్వహిస్తున్న -ంధ్ర సాంస్కృతిక ఉత్సవం సందర్భంగా -యనను కలుసుకున్నప్పుడు భారతీయ సంస్కృతి, భాషలూ, వాటికిగల పరస్పర సంబంధాలూ, -యన జీవిత విశేషాలూ.. ఎన్నెన్నో విషయాలపై, -యన మాట్లాడిన సంగతులను సంక్షిప్తంగా మీకందిస్తున్నాను.

ప్ర. మీకు భాషాశాస్త్రంలో అభిరుచి ఎలా కలిగింది?

ఎమె: నేను పుట్టి పెరిగిన లునెన్బర్గ్ పట్టణపు యాస మిగతా ప్రాంతాలకంటే ప్రత్యేకంగా ఉండేది. ఒక విధంగా అదే మా పట్టణానికి గర్వకారణమైంది కూడా. అలా భాషోచ్చారణ, వాటిలోని ప్రత్యేకతలపై కుతూహలం ఏర్పడింది. నేను మొదటినించీ లాటిన్ గ్రీక్ భాషలు చదివినప్పుడు కూడా, - భాషల్లో వ్రాసిన కావ్యాలు చదవడం కంటే, - భాషల మౌలిక స్వరూపాలపైనే ఎక్కువ -సక్తి ఉండేది.

ప్ర. మీ బాల్యం ఎలా గడిచింది?

ఎమె: మా పూర్వీకులు ఫ్రాన్స్ నుంచి వలస వచ్చిన రైతు కుటుంబీకులు. మా తండ్రి ఒక ఓడకు తాలీము(క్యాప్టెన్)గా పనిచేసేవారు. -యన ఓ సముద్ర ప్రమాదంలో నా చిన్నప్పుడే మరణించారు. మా తల్లి కుట్టుపని చేస్తూ, అనేకమైన కష్టాలు పడుతూ మమ్మల్ని పెంచింది. అప్పటికీ నా చదువుపై చాలా శ్రద్ధ చూపించింది. నాకు మొదట్లో -ంగ్లభాష వ్రాయడం చాలా జటిలంగా ఉండేది. నేను దానిని అధిగమించడానికి మా తల్లి సహకారమే కారణం. నా చిన్నప్పటినుంచీ పుస్తకాలు చదవటమంటే విపరీతమైన మక్కువ ఉండేది. మాఇంట్లో పుస్తకాలు లేని కారణంగా ఇరుగు పొరుగు వారు నాకు పుస్తకాలు ఇస్తుండేవారు. ప్రతీ శనివారం, మా ఇంటి దగ్గరి ఒక వృద్ధురాలికి పొయ్యిగూడు(Fire Place) చిదుకులు కొట్టిస్తుండేవాణ్ణి. -మె నాకు ఓ పత్రిక బహుమతిగా ఇచ్చింది. దాంట్లో ఇండో-యూరోపియన్ భాషలపై వ్రాసిన ఒక గొప్ప వ్యాసం చదివాను. బహుశా మ్యాక్స్ మ్యూలర్ వ్రాసినది అనుకొంటాను. - వ్యాసం నన్ను చాలా ప్రభావితం చేసింది.

(మధ్యలో చిన్నగా నవ్వుతూ..) నాకు చిన్నప్పుడే జెర్మన్ మీసిల్స్ అన్న జబ్బు రావడంచేత కుడిచెవి వినికిడిశక్తి కోల్పోయింది. ఈమధ్య చూపుతో బాటు ఎడమచెవి కూడా సరిగ్గా పనిచేయడంలేదు. వయసు మీదపడ్డదిగదా..!

మా స్కూలు హెడ్‌మాస్టారికి నేను పైచదువులు చదవాలని గొప్ప కోరికగా ఉండేది. -యన సహకారంతోటే పై చదువులకి డల్హౌసీకి వెళ్ళగలిగాను. లెక్కలూ, ఫిజిక్సూ బాగా వచ్చినప్పటికీ, భాషలపై ఉన్న మక్కువతో లాటిన్ గ్రీక్ భాషలలో బి.ఏ చేశాను.

ప్ర. మీ చదువంతా లాటిన్, గ్రీక్ భాషలపై జరిగింది. మరి ఇండో-యూరోపియన్ భాషలపై -సక్తి ఎలా కలిగింది?

ఎమె: సర్ విలియం జోన్స్ వ్యాసాల వల్ల! -యన ఈస్టిండియా కంపెనీ కలకత్తాలో న్యాయాధికారిగా నియమించబడ్డప్పుడు, -యనకి హిందూ ధర్మశాస్త్రం చదివే అవసరం ఏర్పడ్డది. అందువల్ల, -యన సంస్కృతం నేర్చుకొని, తరువాత సంస్కృతానికీ, గ్రీకూ లాటిన్ భాషలకీ గల సామీప్యత గురించి 'ఏషియాటిక్ సొసైటీ -ఫ్ బెంగాల్' లో చర్చించాడు. 19వ శతాబ్దాంతానికి ఆ సామీప్యత రూఢి కావడమూ, ఇండో-యూరోపియన్ భాషా కుటుంబం అన్న పేరు రావడమూ జరిగింది. -యన - విషయంపై వ్రాసిన వ్యాసాలు నాలో చాలా ఉత్సుకతను కలిగించాయి. యేల్ లో ఉన్నప్పుడు సంస్కృతమూ, భాషల సమతూలనా వ్యాకరణం (Comparitive Grammar) నేర్చుకోవడం నా జీవితంలో ఒక మలుపు. నా చదువు కాగానే సంస్కృత ఉపాధ్యాయుడుగా జీవితం గడుపుదామనుకొన్నాను. కానీ తర్వాత నా భారతదేశ పర్యటన, నా పరిశోధనలను ఒక కొత్త మలుపు తిప్పింది.

ప్ర. మీరు భారతదేశం వెళ్ళడం ఎలా జరిగింది?

ఎమె: నాకు డాక్టరేటు పట్టా వచ్చేటప్పటికి, అమెరికాలో -ర్థిక మహాసంక్షోభం మూలంగా ఉద్యోగావకాశాలు అడుగంటాయి. నేను యేల్ లోనే ఉంటూ, అక్కడి భాషాశాస్త్ర విభాగంలో మా గురువుల దగ్గిర సహాయకుడిగా పని చేస్తూండేవాణ్ణి. అప్పుడే సంస్కృతంలోనూ, -శు పద్య రీతుల్లోనూ నాకు మంచి శిక్షణ లభించింది.

- సమయంలో యేల్ విశ్వవిద్యాలయానికి ఎడ్వర్డ్ శపీర్ రాక నాజీవితంలో మరొక మైలురాయి. -యన శబ్దశాస్త్రజ్ఞుడు(Phonetician). -యన వద్దనుంచి శబ్దశాస్త్రమూ, వాక్యనిర్మాణ విశ్లేషణ, ధాతు పరివర్తనం ఇత్యాది విషయాల్లో బోధన లభించింది. అదే సమయంలో హిందూ సంస్కృతి, సమాజ వ్యవస్థ, దైనందిక జీవన పద్ధతులూ, -చారాలూ కూడా చదివి -కళింపు చేసుకున్నాను. -ర్థిక మాంద్యత కొనసాగుతూ ఉన్న కారణంగా, 1935లో నా గురువులు నన్ను భారతదేశం పంపించడానికి నిశ్చయించారు. నా విద్యకు దోహదం చేయడమన్న కారణం కంటే, నన్ను భారతదేశంలో ఉంచితే నన్ను పోషించడం బాగా చవక అనేది ముఖ్య కారణం అయ్యుండొచ్చు (అంటూ నవ్వేరు). శపీర్ నన్ను ప్రత్యేకంగా ద్రావిడ భాషలనూ, అందులో తోడా భాషనూ పరిశోధించమన్నారు. అలా 1935లో భారతదేశం చేరాను.

ప్ర. - సమయంలో జాతీయోద్యమం ప్రబలంగా ఉండింది. దాని ప్రభావం మీమీద ఉండిందా?

ఎమె: గాంధీజీ నాయకత్వంలో అప్పుడు దేశమంతా ఒకటై స్వాతంత్ర్యం కోసం పోరాడుతోంది. భారతీయులకీ -ంగ్లేయులకీ సరిపడేది కాదు. అలాగే, హిందువులకూ ముసల్మానులకూ మధ్య చాలా పొరపొచ్చాలు ఉండేవి. అంత కల్లోల పరిస్థితుల్లో కూడా దైనందిన జీవితం ప్రశాంతంగా ఉండేది. **భారతదేశం చాలా పెద్ద దేశం. దాని అస్తిత్వానికి శాంతియుత జీవనం చాల అవసరం**. అయినా, నేనెక్కడో నీలగిరి కొండల్లో ఉంటుండేవాణ్ణి. అందువల్ల నాకు ఎక్కువ తెలియలేదేమో.

ప్ర. భారతదేశంలో మీరు చేసిన పరిశోధనలగూర్చి వివరిస్తారా?

ఎమె: - మూడేళ్ళూ నా వృత్తిపరంగా చాలా ముఖ్యమైన కాలం. నేను ప్రధానంగా మౌఖిక భాషలైన నీలగిరి ప్రాంతపు తోడా, కోట, మధ్య భారతానికి చెందిన కొడగు, బాడిగలపై అపార సమాచారాన్ని కూడబెట్టాను. మౌఖికం అంటే లిఖిత సాహిత్యం లేనిది అని. అలా మౌఖికమైన భాషల శబ్దాలను లిఖితపూర్వకంగా నమోదు చేసుకోడానికి నేను కనిపెట్టిన పద్ధతి ఇప్పటికీ ప్రాచుర్యంలో ఉంది. తోడా, కోటా భాషలు సుమారు 2000 సం.రాల క్రితం, - తెగలు నీలగిరి అడవుల్లోకి వలస పోవడం ద్వారా, తమిళం నుంచి వేరు పడ్డాయి. అందువల్ల తమిళంలో జరిగిన మార్పులూ చేర్పుల ప్రభావం - భాషపై పడలేదు. - భాష ఇంకా అప్పటి పదాలతోనే నిండివుంది. తోడా తెగ పరిణామ క్రమం గురించి అప్పటికే తెలుసు కానీ వారి భాషా, -శుకవిత్వ ధారణల గురించి ఎవరికీ తెలియదు.

ప్ర. దయచేసి తోడాతెగ వారి గురించి మరికొంత విపులంగా చెప్పండి.

ఎమె: తోడా తెగవారు ప్రధానంగా పశువుల కాపరులు. నీలగిరి కొండల్లో వలస తిరిగేవారు. గొప్ప -శుకవులు. ప్రతీ సందర్భానికీ పాటలు కట్టేవారు. - పాటలన్నీ వారి జీవితం గురించీ, - కొండలూ, పచ్చికబయళ్ళ గురించీ ఉండేవి. నా 'తోడా పాటలు' అన్న పుస్తకంలో 250కి పైగా పాటల్ని నమోదు చేశాను. మీకో చిన్న కథ చెబుతాను వినండి.

పచ్చికబయళ్ళు బీడువారడం చేత ఒక తోడా కాపరి కుటుంబాన్నీ, పశువుల్నీ తీసుకొని వలస పట్టాడు. అతని 8, 9 ఏళ్ళ వయసున్న ఇద్దరు -డపిల్లలున్నారు. మార్గమధ్యంలో వారికి, వదిలివచ్చిన ఇంటిపై దిగులు పుట్టింది. వెంటనే ఏం చేశారో తెలుసా? -శువుగా వారి దిగులును వర్ణిస్తూ పాడటం మొదలు పెట్టారు. అది తర్వాత వారు తరచూ పాడుకునే పాటల జాబితాలోకి చేరిపోయింది.

అలాగే, ఒకసారి నేనొక పాటను సరిగ్గా నమోదు చేసుకోలేక పోయాను. అది వివాహసందర్భంలో పాడే పాట. చాలా జటిలమైన పదాలున్న పాట. దానికి మగవారందరూ గుమిగూడి చేసే నృత్యం కూడా కష్టమైనదే - సంగతి తెలిసి కొంతమంది తోడావారు మరుసటిరోజు పొద్దున్నే నా వద్దకు వచ్చి, - పాట నేను ఏ తప్పులూ లేకుండా వ్రాసుకొనేవరకూ తిరిగివెళ్ళలేదు. ఒకటా, రెండా, -పాటకు 85చరణాలు!(అని చెబుతూ నవ్వారు)

ప్ర. ఇది నిజంగా ఒక అద్భుతమైన కళ. ఇది ఎలా సాధ్యపడింది?

ఎమె: సాధారణంగా ఈ ప్రక్రియ సూత్రబద్ధమై (Formulaic) నడుస్తుంది. అంటే కొన్ని ప్రత్యేక పదాల కూర్పును ఒక సూత్రంగా చెప్పుకోవచ్చు. అనేక వేల సూత్రాల -ధారంగా చెప్పిన పదాల్ని తిరిగి చెపుతూ పాట కడతారు. లిఖిత సాహిత్యం కల భాషల్లో కూడా ఈ ప్రక్రియ మీకు కనిపిస్తుంది. కవి హోమర్ వ్రాసిన మహా కావ్యాలనుండీ, హిందూ వేదాలనుండీ, ఇప్పటి వరకూ చాల పద్యసాహిత్యం సూత్రబద్ధమే. కానీ తోడా వారు ఈ కళను ఒక అనితరసాధ్యమైన స్థాయికి చేర్చారు.

అదేరకంగా యుగొస్లావియా, అల్బేనియా తదితర దేశాల్లో ఇలా

మౌఖికంగా, పాటల రూపంలో భాషను తరతరాలుగా కాపాడుకొనే జాతులున్నాయి. ఆఫ్రికాలో ఇప్పటికీ అనేక తెగలు ఈ సాంప్రదాయాన్ని పాటిస్తున్నాయి.

ప్ర. ఈ సంస్కృతులన్నీ అర్వాచీన నాగరికతా ప్రభావానికి బలికావడంలేదా?

ఎమె: అవునూ, కాదూ! సాంఘిక సంక్షేమ పథకాలూ, వైద్య వసతుల వల్ల ఈ తెగలు అంతరించి పోకుండా ఉన్నాయి. కానీ ఈ తెగల పిల్లలూ అందరిలానే నూతన రాష్ట్రీయ విద్యావిధానాలలో ప్రవేశించడంతో, వారి సొంత భాషలని క్రమేణా కోల్పోతున్నారు. ఎవరూ వాటి రక్షణ గురించి శ్రద్ధ చూపలేదు.నాకు తెలిసి శ్రీ పేరి భాస్కరరావు చాలా శ్రమతో ఈ భాషల్ని కంప్యూటరైజ్ చేస్తున్నారని విన్నాను.

ఆంత్రొపాలజిస్టులలో ఒక వాడుక ఉంది "భారత దేశంలో ఏదీ అంతరించి పోదు" అని. చూడండి! ఎవరూ మాట్లాడక పోయినా సంస్కృతం మూడువేల ఏండ్లుగా బ్రతికేవుంది. కానీ ఈ మౌఖిక భాషలు అలా ఉండలేవు అని నా భయం.

ప్ర. కానీ ఈ మార్పు పరిణామక్రమబద్ధం కాదా? వీటిని కాపాడుకోవాలంటే ఏంచేయాలి?

ఎమె: భాష ఒక జీవ సంఘటన(Biological Event). మానవుడి పరిణామ క్రమంలో భాష ఒక ప్రధానమైన మైలు రాయి. సాంఘిక జీవనం వల్ల భాషలు మార్పు చెందుతాయి. ద్రావిడ భాషలపై సంస్కృతపు ప్రాబల్యం ఇలాంటిదే. భాషకు మార్పు సహజం. కానీ మనం ఆ మార్పులన్నింటినీ పరిశోధించి పొందుపరచు కోవాలి. భారత దేశంలో ప్రతీ భాషపై ఇతర భాషల ప్రభావం ఉంది. అనేక భాషలున్న దేశంకదా! ఉదాహరణకి తోడా తెగ వారు సంత కెళ్ళి నప్పుడు తమిళము, బాడిగ ఇత్యాది భాషలు మాట్లాడవలసి వచ్చేది.

ఆంత్రొపాలజిస్టులలో ఉన్న ఇంకో వాడుక "An Indian who atleast not a bilingual is dysfunctional!" (పెద్దగా నవ్వేరు) ఇది ఒక రకంగా నిజమే! చాలామంది భారతీయులు రెండుకంటే ఎక్కువ భాషలు మాట్లాడగలరు. కొంతమంది 10, 12 భాషల దాకా!

ఇక వీటి సంరక్షణ అంటారా! ఈ భాషల్ని విశ్లేషించి, కాలానుగుణ్యంగా జరిగిన మార్పులన్నీ ఇవి అంతరించక ముందే పొందు పరుచుకోవాలి. అభివృద్ధి చెందిన సంస్కృతులు తొందరగా అంతరించవు. కానీ బడుగు ప్రజల సంస్కృతి ఆర్థిక కారణాలవల్ల చాలా త్వరగా ఉనికి కోల్పోతుంది. సంస్కృతం ఇంకా బ్రతికి ఉండటానికి ఇదే కారణం – జన బాహుళ్యానికి అది ఇంకా కావలసి రావడం. వాటికన్, ఎప్పుడైతే దైవ ప్రార్థన వాడుక భాషలో చేయవచ్చని చెప్పిందో యూరోపులో లాటిన్ అప్పుడే అంతరించింది. హిందువులు ఇంకా అటువంటి నిర్ణయం తీసుకోలేదు. "But, the culture of India is not the culture of west. What gets lost is different in these two worlds"

గత శతాబ్దంలో ఈ భాషల రక్షణకై చాలా కృషి జరిగింది. కానీ ఇంకా చాలా జరగాల్సి ఉంది. ముఖ్యంగా మధ్య భారతం, నర్మదా, గోదావరీ పరీవాహక ప్రాంతాల్లో ఇంకా అనేక భాషలు ఈనాటికీ పరిశోధింప బడలేదు.

ప్ర. ఈనాటి యువతరానికి భాషాశాస్త్రం గురించి, దాని ఆవశ్యకత గురించి ఎలా నచ్చచెప్పాలి? నచ్చచెప్పాలని ఎందుకన్నానంటే విజ్ఞానాన్ని కూడా ఆర్థిక దృష్టితోనే బేరీజు వేయడం నేటి ఆనవాయితీ అయ్యింది కదా!

ఎమె: లాభాపేక్షే ముఖ్యం అనుకుంటే ఇవేవీ ముఖ్యం కాదు. కానీ, మనిషి అతని మేధ పనిచేసే తీరును అర్థం చేసుకుంటే గానీ సంపూర్ణమైన ప్రగతి రాదు. అది జ్ఞాన సముపార్జన వల్లే సాధ్యం. మానవుడు కేవలం తిండి కోసమే తన శ్రమనంతా వినియోగించి, దానితోనే సంతృప్తి చెందడం అన్న దశను దాటి అనేక సహస్రాబ్దాలు అయ్యింది. సంస్కృతీ నాగరికతలు – దైహిక అవసరాల స్థాయికి పై మెట్టులోనే సాధ్యమైనాయి. ఇది చాలా ముఖ్యమైన సంఘటన. హిందూ నాగరికత ఇలానే ఆలోచించివుండాలి. ఆఖరికి హిందూ బ్రాహ్మణుల కర్తవ్యం అదే కదా! విజ్ఞానాన్ని సముపార్జించడమూ, ముందు తరాలకి అందజేస్తూ సంస్కృతిని పరిరక్షించడమూనూ!

ప్ర. భారత దేశం ఒక బహుళభాషా ప్రాంతం కదా. దీని గురించి మీ అభిప్రాయం ఏమిటి?

ఎమె: (నవ్వి) నేను మొదట్లో అలానే అనుకున్నాను. కానీ చాలా కొద్ది కాలంలోనే నా అభిప్రాయం మార్చుకున్నాను. భారత దేశం అంతటా అంతర్లీనంగా ఒక ఏకత్వం ఉంది. ఈ ఏకత్వం భాషల హద్దుల్ని దాటి ఉంది. అందుకనే భారత దేశం అఖండంగా ఉండగల్గింది. ఉదాహరణకి "ప్రతిధ్వన్య ధాతువు(Echo-word motif)" అనేక భారతీయ భాషల్లో కనిపిస్తుంది. దీనివల్ల ఏం తెలుస్తోంది? భాషలు వేరైనా భారతీయత ఒక్కటే అని. ఇది ఎలా అంటే, ఒకే మనిషి వేరు వేరు దుస్తుల్లో ప్రత్యక్షం అయినట్లన్నమాట. ఈ ధాతువుకి ఉదాహరణలుగా తెలుగులో పులీ-గిలీ, గుర్రం-గిర్రం, కన్నడంలో కుదురే-గిదురే, తమిళంలో తన్నీర్-కన్నీర్, మొదలైనవి చెప్పొచ్చు. ఇలాంటి శబ్ద ప్రయోగాలు కేవలం వాడుక

భాషలోనే అని గమనించాలి. వీటికి నిఘంటువుల్లో, వ్యాకరణ గ్రంథాల్లో చోటు లేదు.

ఈకథ వినండి! ఒక నరమాంసం మరిగిన పులి ఒక గ్రామ సరిహద్దులోకి వచ్చింది. ఒక గ్రామస్తుడు పొదల్లో చప్పుడు విని పులి అని గ్రహించి తోటి వాడితో "చీకటి పడింతర్వాత జాగ్రత్త. పొదల్లో పులీ గిలీ ఉంటే ప్రమాదం" అన్నాడు. - రెండవవాడు తెలివైన వాడు. విషయం గ్రహించి, "-! పులి ఏముంది లెద్దూ! గిలి అంటేనే నాకు భయం" అన్నాడు. అది విన్న పులి, వాడిని నిలేసి గిలి ఎక్కడుంటుందో చూపించమంది, గిలిని చంపేసి తన పరాక్రమం చూపించుకోడానికి కాబోలు. అప్పుడా గ్రామస్తుడు - పులిని, గిలిని వెతుక్కుంటూ పొమ్మని గ్రామానికి దూరంగా కొండకోనల్లోకి పంపించి దాని బారి నుంచి గ్రామాన్ని రక్షించాడు.

ఇలాంటి కథలు చిన్న చిన్న మార్పులూ చేర్పులతో అన్ని దక్షిణ భారతీయ భాషలవారూ చెప్పుకొనే జనపదాలు. అయితే, చాలా కథలు ఇలాగే పద చమత్కారం మీద -ధారపడ్డవి.

ప్ర. మీ అమూల్య గ్రంథరాజం 'ద్రావిడా భాషావ్యుత్పత్తీ విశేష నిఘంటువు (D.E.D)' గురించి చెప్పండి.
ఎమె: 1938లో నేను అమెరికా తిరిగి వచ్చేటప్పటికి నా దగ్గర మూడేళ్ళ కృషి ఫలితంగా అపారమైన సమాచారం పోగైంది. అప్పటికే కీ. శే. బర్రో -క్స్‌ఫర్డ్ నుంచి భారతీయ భాషలపై కొన్ని వ్యాసాలు ప్రచురించి ఉన్నారు. - కాలంలో అందరు పరిశోధకులు ఎవరికివారే వారికి కావలిసిన శబ్దవ్యుత్పత్తులు సమకూర్చుకునేవారు. ఇందుకోసం చాలా సమయం ఖర్చు అయ్యేది. అందువల్ల నేనూ, బర్రో పరస్పర సహకారాలతో అప్పటిదాకా లభ్యమైన అన్ని వ్యుత్పత్తులనూ క్రోడీకరించి ఒక గ్రంథంగా వెలువరించాము. మొదటి ప్రచురణ అలా 1961లో వెలుగు చూసింది.

- తరువాత బర్రో, కీ.శే. శుద్ధిభూషణ్ భట్టాచార్యతో కలిసి చాలా కృషి చేశారు. వారు అడవుల్లోకి వెళ్ళి వారాల తరబడి కాలి నడకన తిరుగుతూ అనేక భాషల శబ్దాల్నీ, వాటి వ్యుత్పత్తులనీ రెండవ ప్రచురణలో పొందుపరచారు. ఈ ప్రచురణలు ఇప్పుడు దొరకటం లేదనుకుంటాను.

ప్ర. మీ ప్రియ శిష్యుడు -చార్య భద్రిరాజు కృష్ణమూర్తి మీ అడుగుజాడల్లోనే 'మాండలిక వృత్తి పదకోశం' అనే గ్రంథాన్ని, ఎంతో ప్రయోజనకరంగా రూపొందించారు. వారితో మీకు ఎలా పరిచయం?

ఎమె: కృష్ణమూర్తి పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్రంలో డాక్టరేటు కోసం చేరాడు. కానీ అక్కడ ద్రావిడ భాష తెలిసినవారు ఎవ్వరూ లేకపోవడంచేత అతని సిద్ధాంత వ్యాసానికి పర్యవేక్షకుడిగా ఉండమని నన్ను కోరారు. నాకు భాషాశాస్త్రం తెలిసినా తెలుగు అంతగా రాదు, మరి అతనేమో తెలుగులో ఉద్దండుడు. అలా మా జోడీ సరిగ్గా కలిసింది. చాలా మంచి పరిశోధనలు చేశాం మేమిద్దరమూ కలిసి.



-చార్య ఏమెనో -చార్య భద్రిరాజు కృష్ణమూర్తి

అతను, చాలా మంచి మనిషి. గొప్ప శాస్త్రజ్ఞుడు మాత్రమే కాదు, గొప్ప అధ్యాపకుడూ, పరిపాలనా దక్షుడు కూడా. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో భాషాశాస్త్ర విభాగాన్ని ఎంత వృద్ధిలోకి తెచ్చాడో! అతను హైదరాబాదు విశ్వవిద్యాలయానికి ఉపాధ్యక్షుడుగా ఉన్నప్పుడు, నాకొక గౌరవ డాక్టరేటు ఇచ్చారు. నాకు చేయబడిన అన్ని సన్మానాలలోనూ ఇదంటే నాకు చాలా గర్వమూ, మక్కువానూ. నా ప్రియ శిష్యుడిచ్చింది కదా! (గర్వంగా -పట్టాని చూపించారు. అది, వారు ఎక్కువ సమయం గడిపే ముందుగదిలో కొట్టవచ్చినట్లుగా కనబడేటట్టు అలంకరించారు)

కే. వీ. గోపాలస్వామి -క్స్‌ఫర్డ్‌లో నాస్నేహితుడు. -యన -ంధ్ర విశ్వవిద్యాలయం రిజిస్ట్రారుగా ఉన్నప్పుడు కృష్ణమూర్తి అతని శిష్యుడూ -పై మిత్రుడునూ. అదే కృష్ణమూర్తి తరువాతి కాలంలో నాకు శిష్యుడూ స్నేహితుడూ అవడం గొప్ప కాకతాళీయం.

ప్ర. యువశాస్త్రజ్ఞులకి మీరిచ్చే సందేశం ఏమిటి?

ఎమె: శ్రమ యేవం జయతే! కష్టించి పని చేయమని చెబుతాను. ఏదీ సులభంగా రాదు. ఏ శాస్త్ర పరిశోధన అయినా చాల కష్టంతో కూడిన పని. గొప్ప ఫలితాలు రావాలీ అంటే చిత్తశుద్ధి, అకుంఠిత దీక్ష, శ్రమ అవసరం. ఇంతకు మించి ఏమి చెప్పగలను!?

ప్ర. -ఖరుగా, భారతదేశం గురించి మీ అభిప్రాయం ఏమిటి?

ఎమె: Ex Oriente Lux! కాంతి తూరుపు నుండి వస్తుంది. భాషాశాస్త్రంలో వెలుగు భారతదేశంనుంచి వచ్చింది. పాశ్చాత్య ప్రపంచ నాగరికతలన్నీ చీకటిలో ఉన్నప్పుడే భారతీయులు భాషకు శబ్దప్రమాణాల్ని నిర్ణయించి ఎంతో ముందంజ వేశారు. భాషాశాస్త్రానికి ఎనలేని మేలు చేశారు. పాణిని వ్యాకరణం చదివారా? ఒక వాక్యాన్ని ఎలా వ్రాయాలీ అనేకాక ఎలా ఉచ్ఛరించాలీ అనేది కూడ బోధిస్తుంది. అందువల్లనే ఇన్ని సహస్రాబ్దాల తరువాత కూడా సంస్కృత ఉచ్చారణలో మార్పు లేదు. గ్రీక్, లాటిన్ ఈ విషయంలో చాలా వెనుకబడినవి. మిగతా భాషల గురించి ఇక చెప్పనవసరమే లేదు. 1955లో అమెరికన్ ఓరియెంటల్ సొసైటీ కి ఇచ్చిన ఉపన్యాసంలో ఈ విషయాలన్నీ విపులంగా చర్చించాను.

వ్యక్తిగతంగా నా భారతదేశానుభవం ఒక మరపురాని సంఘటన. అది ఒక అద్భుతమైన వరం. నేను అక్కడ ఉన్నప్పుడు, తమిళనాడూ ఒరిస్సాలలోని దేవాలయాలూ, తాజ్ మహల్ దర్శించాను. కలకత్తా, కాశీ, బొంబాయి నగరాలు తిరిగాను. బాడిగ తెగ వారు మంటలతో చేసే వీధి గారడీలనుంచి అనేక వింతలూ చూశాను. వంగ దేశీయుల చేపల కూరలూ, దక్షిణాత్యుల పిండివంటకాలు, చాలా కారమైన కూరలూ తిన్నాను. ప్రతి అనుభవం ఒక అద్భుతం. ఒక్క మాటలో చెప్పాలంటే, భారతీయ సంస్కృతీ జీవనది లో మునకలేసి తడిసిపోయాను. ఒక అలౌకికమైన -నందం నాకు - అనుభవస్రవంతిలో లభించింది. ఈ అనుభవాలన్నీ భారతీయ సంస్కృతి అన్న వర్ణ చిత్రంలో మిళితమైన రంగుల్లాంటివి. గత శతాబ్దంలో భారతీయ భాషాశాస్త్రం చాలా వృద్ధి చెందింది. అందుకు నా చిన్నపాటి కృషి కొంత దోహదం చేసినట్టు అనిపిస్తే, అది నాకు చాలా గర్వ కారణం.

— — — —

అంతతో -యన దగ్గిర శెలవు తీసుకున్నాం. సాదరంగా వీధివాకిలి దాకా వచ్చి వీడ్కోలు పలికారు. మేము కనుమరుగయ్యేదాకా చేయి ఊపుతూ అలాగే నిలబడ్డారాయన. భారతదేశ భాషాభివృద్ధికి ఎనలేని కృషిచేసి, కాలగర్భంలో కలిసిపోతున్న మన భాషాసంస్కృతిని రక్షించుకోవాల్సిన అత్యవసరాన్ని గుర్తుచేసి, మన సంస్కృతీ పురోగమనానికి ఎంతో మేలు చేసిన - మహామనీషికి శతకోటి నీరాజనాలర్పిస్తూ వెనుదిరిగాం మేము.

జయంతితే సుకృతినో రససిద్ధా కవీశ్వరః నాస్తిః క్లేశా యశః కాలే నాస్తిః జరా మరణజం భయం

**డా. మాధవ్ మాచవరం :** *ప్లెజెంట్ హిల్, కాలిఫోర్నియా నివాసి. నిరంతరాన్వేషి. ప్రపంచ సాహిత్యంతో చెప్పుకోదగ్గ పరిచయం ఉంది. -ంధ్రాంగ్ల భాషలలో లోతైన పరిజ్ఞా నం. వేదాంతమైనా, కవిత్వమైనా, కథైనా, నవలైనా చదివేసే గుణం - చదవాలన్న తాపత్రయం. ప్రతి విషయం మీదా ఓ అవగాహన ఏర్పరచుకోవాలనే తపన. కొత్తగా రచనా వ్యాసంగం వైపు ఈయన దృష్టి సారించటం ముదావహం.*

# ఆంధ్ర దేశము - పల్లెనివాసము

- ఎం. వి. సుబ్బారావు

భరత దేశము నందు పల్లెసీమలకు
ప్రాభవంబును గూర్చి పలికెదన్ నేను
వంద ఏళ్ళకు మునుపు పల్లెసీమలలో
పొలముపై నాధార పడెడి వారనుచు
కష్టమ్ము జేయుచున్ గడుపు వారనుచు
ఒజ్జ చెప్పగవింటి ఓర్పుగా నేను

పల్లె విడిచిపోవ బస్సులేదాయె
ఎడ్లబండీ దప్ప ఏమి లేదాయె
ఎంత దూరమునైన ఎడ్ల బండీయె
కాస్త లేనోడెళ్లు కాలినడకాన

సంధ్య వేళన ఒకడు చిమ్మ చీకట్లో
కిరసనాయీ బుడ్డి కాస్తంత దెచ్చి
వీధి మూలన ఎక్కి వెలిగించి పోవ
జనులు సంతోషించి జీవించె నాడు.

గుంట ఓనామాలు గురువు నేర్పంగ
వ్రేలుతో నేలపై వ్రాసి దిద్దంగ
శ్రద్ధ నుండే వాడె చదువుకై రాగ
విద్యార్థి లోకాన వింతగా నుండె

కులవృత్తి నాడు బహుగొప్పగా నుండె
చాకలీ మంగలీ సర్వ జాతులును
జన జీవనంబునన్ చక్కగా కలిసి
గ్రామలు నిర్మించి, కలిసి జీవించె

పంచాంగమును జెప్పు బ్రాహ్మణుండొకడు
వస్తువుల్ అమ్మేటి వైశ్యరాజొకడు
కట్టుబాటూ జేయ, కరణంబు యొకడు
వివిధ వర్ణంబులూ వుండివానాడు

ప్రతి ఇంటికీ, నాడు పాతరల్ యుండె
ధాన్యంపు నిలువలు దానిలో వుంచి
అవసరానికి తీసి, అందు ధాన్యమ్ము
రోకళ్ళతో దంచి, రొప్పు బుట్టంగా
బియ్యమ్ము జేసుకొని, బ్రతికిరానాడు

పులనీళ్ళతో కుండ పులియంగ జేసి
చద్దియన్నంబుతో చక్కగా నింపి
ఎర్రకారంబును ఏలితో నాకి
దోసిళ్ళ నిండాను తినిరి ఆనాడు

సాయంపు వేళాన సందు సందులలో
భజనల్ జేసేరు భక్త బృందాలు
కోలాట మాడేరు, కోర్కె తీరంగ
ఉయ్యాల లూగేరు, ఊపుఊపూన

పగలంత కష్టించి, పడెడి రైతునకు
ముంజెలూ, తేగలూ, ముంత గింజలును
చిరుతిండిగానుండె, చిలిపిగా ఉండె
అలసటల్ దీర్చుకొని రందురా భంగి

పిన్నవయసులోన పెండ్లిండ్లు జేసి
అన్నదమ్ములు అంద రైకమత్యమున
ఎట్టి తగవులు లేక ఏకమైనారు
వంశాభివృద్ధికే వాంఛించె వారు

సంక్రాంతి ముగ్గులన్ సంబరంబుగను
ఆడవారూ వేసి ఆనంద పడగ
మగవారి పనులనే మగవారు సేయ
ఇంటి వంటలకంత, ఇంతులేనాయె

ప్రతి ఇంటి ముంగిట పాడి పశువుండె
వాకిటన్ కట్టుటకు పలుపులూ ఉండె
గొడ్ల మేపుటకుండె కుర్రకుంకలును
పాలు పితుకుటకుండె, పడతు లానాడు

వైద్యుడే లేని - వెర్రి రోజులలో
శొంఠియూ, మిరియాలు, చొప్పగా దంచి
వేపాకు వుండలూ విరివిగా మింగి
వత్తులూ వేసికొని వంటాముదముతొ
ఆరోగ్య భాగ్యమును అందరూ పొందె

చిల్ల కంపను దెచ్చి చితుకులన్ గొట్టి
పొయ్యి క్రిందనుబెట్టి పొగను రాజేసి
రాగిసంకటి తోటి రాతి చిప్పలతొ
వంట జేసిరి జనము, వూరూర నాడు

సంక్రాంతి పండుగల్ సంబరాలనుచు
జంగమల్ దేవరలు జనములో తిరుగ
హరిదాసు కీర్తనల్ అదర గొట్టంగ
సంతోష మెల్లడన్ సందడీ జేసె

పౌరాణికంబులూ, పుర బుర్ర కథలు
వీచిత్ర వేషాలు, వీధి డ్రామాలు
తోలుబొమ్మా వాళ్ళు తగ సందడింప
ప్రభలు కట్టెడి వారు, పుర వీధులందు

నాటి రోజులలోన నీతి న్యాయములు
దాన ధర్మములన్ని దండిగా నుండె
చదువు లేదేగాని సఖ్యతల్ ఉండె
తండ్రి తాతా యనెడు తీపి పలుకుండె

మంత్రసానులు ఉండె, మంత్రమ్ములుండె
విభూతి పెట్టేటి వెంకోబు లుండె
పాపమను పుణ్యమను పరమార్థముండె
నమ్మకమ్ముల తోడి నమ్మి సుఖియించే

ఒరుల సొమ్మును పరులు, విషముగా ఎంచి
తాకుటకు జంకేరు, తగ్గి వుండేరు
ఎంత కష్టమునైన ఎంత బాధైన
భరియించె నాడు, - పుణ్యంపు జనులు

**శ్రీ ఎం.వి. సుబ్బారావు:** *శ్రీ సుబ్బారావుగారు ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ -ఫ్ ఇండియా ఒంగోలు బ్రాంచిలో పనిచేస్తున్నారు. ఎకనామిక్సులో ఎం.ఏ చేశారు. బాల్యం అంతా పల్లెటూరి వాతావరణంలో గడిచింది. సాహిత్యాభిలాష మెండు. ఛందోబద్ధ పద్యం అల్లడంలో దిట్ట. వీరి పద్యాలన్నింటిలోనూ చక్కటి భావమూ, మానవీయతా కనబడతాయి. సిలికానాంధ్ర కోసం ప్రత్యేకంగా ఒకప్పటి మన పల్లె జీవనంపై -యన మంజరీ ద్విపదలో వ్రాసిన వ్యాసం ఇది.*

# బతుకు

- చంద్ర కన్నెగంటి

## సెప్టెంబర్ 10

పికప్ ట్రక్ గాడెవడో సిగ్నలేయకుండానే చటుక్కున లైనుమారి బ్రేక్ కొట్టాడు.

తిక్క రేగింది వాసుకి. "యాడెమ్మ.." తిట్టుకున్నాడు తనూ బ్రేక్ పెడల్ గట్టిగా నొక్కుతూ. కోపమొచ్చినప్పుడు తను చిన్నప్పుడు నేర్చుకున్న తిట్లలోకి దిగిపోవడం మామూలయిందతనికి. కార్లో ఇంకెవళ్ళయినా ఉన్నప్పుడు



ఇంగ్లీషులో తిట్టటం కూడా.

"ప్రతివాడూ ఫాస్ట్ లేన్ లోనే వెళ్ళాలంటే ఎట్లా కుదురుతుంది? కళ్ళు మూసుకుని సూటిగా వచ్చేయటమే పక్కకి తిరిగికూడా చూడకుండా చంపాలనా, చావాలనా?" విసుక్కున్నాడు.
కాస్త నెమ్మదించేలోగానే ట్రాఫిక్ వేగం కూడా తగ్గింది. పక్క లైన్ మరీ నెమ్మదిగా పోతూంది. ముందున్న పికప్‌కీ దాని ముందున్న కారుకీ మధ్య దూరం పెరుగుతోంది. వాసులో అసహనం కూడా.

"వీడు పోడు, నన్ను పోనివ్వడు. స్పీడ్ లిమిట్ దాటకూడదని రూలు పెట్టుకున్నట్టున్నాడు!" మళ్ళీ తిట్టుకున్నాడు. పికప్ వెనక అద్దం మీద కాల్విన్ వుచ్చ పోస్తున్నాడు ఫోర్డ్ లోగో మీద.
ముందు దూరంగా వరసగా ఎర్రగా బ్రేక్ లైట్లు. సాఫీగా సాగిపోతున్న ట్రాఫిక్ చటుక్కున -గిపోయింది. "ఇక ఇది కదలదు".

స్టాక్ మార్కెట్ గుర్తొచ్చింది అలవాటుగానే. అది కూడా పైకి కదలదు. అప్పుడే సొమ్ము చేసుకుని ఉంటే.. ఇప్పుడనుకుని ఏం లాభం? తల్చుకుంటే తేరుకోలేని డిప్రెషన్..
సెల్ మోగింది, ప్రసాద్.. రోజులు బాగుండేప్పుడు బిజినెస్‌లో ఒకరికొకరు సాయం చేసుకునేవాళ్ళు. పైకి కనపడని పోటీ కూడా.

‘‘హలో ప్రసాద్! ఏమిటి ఎట్లా ఉంది బిజినెస్?’’

‘‘కొత్తేముంది? మొన్ననే ఇంకో నలుగుర్ని ఫ్లైటెక్కించాం! పెద్ద పెద్ద కంపెనీలు కూడా బీదరుపులు అరుస్తున్నాయి కదా? అక్కడెట్లా ఉంది?’’

‘‘మేం కూడా ఇంటికి పంపించేస్తున్నాం. ఈ నెలాఖరుకి ఇంకో ఇద్దరు బెంచ్ మీదికొస్తున్నారు. ఏం చేయాలో!’’ తెలియకుండానే ఒక నిట్టూర్పు.

‘‘ఇట్లాగే ఉంటే ఇక ఐపీ పెట్టేయాల్సిందే! ఇక్కడ కంపెనీ ఎపార్ట్‌మెంట్ కూడా ఖాళీ చేద్దామని చూస్తున్నా. ఇంకో ఇద్దరున్నారు, మీ ఎపార్ట్‌మెంట్లో ఏమన్నా సర్దుకోవచ్చేమోనని కాల్ చేస్తున్నా!’’

వొట్టి కబుర్లు. మార్కెట్ ఊపులో ఉన్నప్పుడు కోతలు తెగ కోసేవాడు గోరంతలు కొండంతలు చేసి. కొంచెం గాలి ఎదురు తిరిగేసరికి బొత్తిగా రోడ్డున పడిపోయినట్టు ఏడుపులు. స్టాక్ ప్రైస్ లాగే... అనుకుని నవ్వుకున్నాడు.

‘‘లేకపోతే చెప్పు పర్వాలేదు. వాళ్ళనీ ఫ్లైటెక్కించేస్తా. ఇక లాభం లేదు.’’ ఎంతవరకూ నమ్మాలో తెలీదు. అతని మాటల్లో ఎప్పుడూ సగం కంటే నిజముండదు. ఏ సగమన్నది ఎప్పటికో కానీ తెలియదు.

‘‘చూద్దాం! పొజిషన్ చెక్ చేసి చెప్తా!’’

‘‘బై’’ చెప్పి పెట్టేశాడు. మనసులో ఓ మూల తృప్తి. తను ఒక్కడే కాదు ఈ మునిగిపోతూన్న పడవలో ఉంది. రన్‌వే మీద జోరందుకున్న విమానం పైకి ఎగరాల్సింది పోయి ట్రాఫిక్ జాంలో ఇరుక్కున్నట్టయి పోయింది. ఈ ఏడు రెవెన్యూ పది మిలియన్లవుతుందని వేసుకున్న అంచనా తారుమారై అత్యాశగా మిగిలిపోయింది. కొత్త ప్రాజెక్ట్ దొరకటం కనాకష్టమవుతూంది నానాటికీ. కన్సల్టెంట్స్ సగం కంటే మిగల్లేదు. ఇట్లాగేసాగితే ఇంకో ఏణ్ణెల్లలో బిజినెస్ మూసేసుకోవటమే మంచిది.

ట్రాఫిక్ కదలదు. ముందు ఏక్సిడెంట్ అయిందేమో తెలియదు. కాల్విన్ ఇంకా వుచ్చ పోస్తూనే వున్నాడు. అసలు ఇంత పొద్దున్నే రాకుండా ఉండవలసింది. తెల్లవారు జామున మెలకువ వచ్చి ఇక నిద్రపట్టలేదు మార్కెట్ సంగతి బుర్ర తినేస్తుంటే.

సెల్ మళ్ళీ మోగింది, సాయి... ఆఫీసు పనులూ, మార్కెటింగూ చూస్తాడని ఇండియానుంచి తెప్పించి పెట్టుకున్న చుట్టాలబ్బాయి.

‘‘ఏమిటి సాయీ?’’

‘‘- బాబ్ రిచర్డ్‌తో మాట్లాడాను. ఇవాళ లంచికి కలుద్దామన్నాడు.’’

‘‘ఓహ్.. గుడ్!’’ అంత గుడ్ ఏం కాదు. అలవాటయి.. అంతే. వెధవ తిని తాగి పోతాడు. ఎప్పుడొ మొదలయ్యేదో అసలు మొదలు కానిదో ప్రాజెక్ట్ కోసం వాడిని మేపక తప్పదు.

‘‘నారాయణ మళ్ళీ ఫోన్ చేశాడు. పోయిన నాలుగు నెలల జీతం ఇవ్వకపోతే కోర్టు కెళతాడట!’’

‘‘వాడి మొహం! అప్పుడు కాళ్ళా వేళ్ళా పడ్డాడు జీతమివ్వకపోయినా పర్లేదు ఫైర్ చేయొద్దని. ఇప్పుడీ వేషాలా? నేను -ఫీసుకే వస్తున్నా, వచ్చాక చూద్దాంలే వాడి సంగతి!’’ పెట్టేశాడు ఫోన్ ఈ నారాయణగాడితో పెద్ద తలకాయ నొప్పి. పరిస్థితి అర్థం చేసుకోడు. అమాయకుడల్లే కనిపించాడప్పుడు. మనుషుల్ని నమ్మటానికి లేదు. ఎట్లా వదిలించుకోవాలో ఆలోచించాలి.

మాటల్లో ఎప్పుడో ట్రాఫిక్ కదిలింది. ఏక్సిడెంటూ లేదు, ఏమీ లేదు. -ముడి ఎందుకు పడి ఎట్లా వదులయిందో తెలియదు.

సెల్ మళ్ళీ మోగింది. ఇంటినుంచి.

‘‘ఏమిటి రాజీ? డ్రైవ్ చేస్తున్నా!’’

‘‘సాయంత్రం త్వరగా ఇంటికి వస్తారేమోనని..’’

రాడు. పగలంతా వాడికీ వీడికీ ఫోన్లు చేసీ, - ఎకవుంట్స్ చూసుకునీ చూసుకునీ విసుగెత్తాక సాయంత్రం బార్ కి చేరుకుని ఓ రెండు గంటలు కాస్త రిలాక్స్ అవందే కుదరదు. మిగతా వాళ్ళతో బాతాఖానీ, నెట్వర్కింగూ ఇంకోడి ఏడుపులో తోడు దొరికిన ఓదార్పూ..

‘‘మాట్లాడరేం?’’

‘‘ఎందుకూ?’’

‘‘చిట్టికి మ్యూజిక్ స్కూల్లో ఫంక్షన్ ఉంది -రింటికి!’’

‘‘నాకు కుదరదులే!’’

‘‘సరేలెండి అయితే!’’

పెద్దగొడవ చెయ్యదెప్పుడూ. పిల్లల పనంతా తానే చూసుకుంటుంది. సంపాదిస్తున్నాడనో ఏమో తన మానానికి తనని వదిలేస్తుంది.

సెప్టెంబర్ 11

నిద్ర లేచేసరికి -లస్యమయింది. లేస్తూనే రోజూలానే ‘‘ఇవాళ ఒక ప్రాజెక్టయినా సంపాయిస్తాను’’ అనుకున్నాడు ప్రతిజ్ఞ చేస్తున్న వాడిలా. డైనింగ్ టేబుల్ దగ్గరికి వచ్చేసరికి ఇడ్లీ ప్లేట్ సిద్ధంగా ఉంది. కూర్చోబోతూ

టీవీ -న్ చేశాడు మార్కెట్ వార్తల కోసం. అంతా గోలగా, గందరగోళంగా ఉంది. ఏమవుతూంది? అదేమిటి? ఎట్లా? ఎందుకు? ఒర్నీ! అయ్యో!

విధ్వంసం.. వినాశనం.. నిలువెత్తు మనిషి కణతలకి గురిపెట్టి వదలగా దూసుకొస్తున్న బులెట్లా విమానం.. నెత్తురు చిమ్మినట్టు భగ్గున మంటలూ.. అదే దృశ్యం మళ్ళీ మళ్ళీ తెర మీదా, మనసులోనూ.. మరెన్నటికీ మర్చిపోకుండా మళ్ళీ మళ్ళీ దిద్దీ దిద్దీ..

అవి గర్వమూ, అహంకారాలా? మనిషి ఎగరేసిన విజయకేతనాలా? నిబ్బరంగా నగరాన్ని కాపుకాచే పెద్దమనుషులా? నిలువునా చెట్లు కూలుతున్నట్టు.. పక్షులయితే ఎగిరిపోయే వీలుండేది.. అర్థాంతరంగానే ముగిసిపోతున్న -ఖరి సందేశాలు.. ఎంత జాగ్రత్తగానో నిర్మించుకున్న భవనాలూ, జీవితాలూ క్షణాల్లో నామరూపాల్లేకుండా ముక్కలు ముక్కలుగా విరిగి తునిగి.. రెండు పెద్ద సమాధులుగా మిగిలి..

బెదిరిపోయిన మనుషులు.. భీతిల్లిన కళ్ళు.. చావును తాకి తిరిగి వచ్చిన -నవాళ్ళు.. నగరం నడిబొడ్డున అప్రకటిత యుద్ధం.. యుద్ధమే పెద్ద అవినీతి.. ఇక యుద్ధంలో నీతేమిటి? నిరాయుధంగా, నిస్సహాయంగా, నిరాశ్రయంగా.. ఎక్కడికని పారిపోతారు వొంటి నిండా వల్లకాటి బూడిద రాసుకుని? అకారణంగా, అకస్మాత్తుగా.. ఎవరికీ పీడకలగా కూడా వచ్చి ఉండదు.. అప్పటికింకా ఎవరో జోకు సగం మాత్రమే చెప్పి ఉండాలి.. ఎవరిదో నవ్వు సగంలోనే తెగిపోయుండాలి.. ఎవరిదో కాఫీ కప్పు సగం నిండుగానే ఉండి ఉండాలి.. ఎవరిదో -శ అసలు తీరకపోయీ ఉండాలి.

భయాందోళనల మధ్య ఒకటొకటే బయటికొస్తున్న జాలి కథలు హృదయవిదారకంగా.. భర్తలూ, భార్యలూ, పిల్లలూ, తండ్రులూ, తల్లులూ, తోబుట్టువులూ.. రోదనలూ, దుఃఖాలూ, కన్నీరూ..

దిమ్మ తిరిగిపోయిందతనికి. గుండెల్లో ఎక్కడో బెదురూ, వణుకూ. ముందు ఇది హార్ట్ ఎటాక్ కాదు కదా అన్న భయం ఒకటి! ఇక భద్రజీవితమంటూ లేదు. భూమండలంలో ఎక్కడా శత్రువులేని సురక్షితమైన ప్రదేశం లేదు.

- రోజు తిన్నా తిననట్లే ఉంది. తినకున్నా తిన్నట్లే ఉంది. చాలామంది లానే టీవీని చూస్తూ ఒక సామూహిక దుఃఖంలో మునిగి అందులోనే కలిసి పోయాడు.

సెప్టెంబర్ 12

పొద్దున్నే లేచి చిట్టి గదిలోకి వెళ్ళాడు. పక్కనే పడుకుంటే కళ్ళు తెరిచి -శ్చర్యంగా చూసింది "డాడీ!" అంటూ. మెడ చుట్టూ చేతులు వేయగానే దగ్గరికి తీసుకుని హత్తుకున్నాడు. - నులివెచ్చని స్పర్శను పూర్తిగా -స్వాదించడానికన్నట్టు కళ్ళు మూసుకున్నాడు. రెప్పలవెనక చెమరింతను దాచుకోవడానికన్నాడానేమో!

అంతలో బాబు తొంగి చూసి ఏదో అర్థమయినట్టు "డాడీ" అంటూ ఎగిరి మంచం మీదికి దూకాడు. వాణ్ణి తనే పొట్టమీదికి ఎక్కించుకుని వాడు ఎగురుతుంటే "నెమ్మదిగా, నెమ్మదిగా!" అంటూనే నవ్వుతున్నాడు.

వీళ్ళ గొడవకు వాళ్ళ అమ్మ కూడా లేచి వచ్చింది "ఏమిటివాళ పొద్దున్నే లేచారు?" అంటూ.

"మా ఇష్టం! కదరా చిట్టీ!"
"చిన్నా! తప్పు దిగమ్మా డాడీ మీదనించి!"
"మా ఇష్టం, మేం దిగం! కదమ్మా?" ముద్దు చేస్తున్న కొద్దీ పిల్లల గొంతుల్లో ఉత్సాహం హెచ్చుతూంది. "అవును, అవును!" అంటూ కేకలు.

మురుసుకుంటూ చూసింది తల్లి. పిల్లల అల్లరి తగ్గాక వాళ్ళని వదిలి, లేచి -మెని దగ్గరికి తీసుకున్నాడు.
"అయ్యో, అదేమిటీ.. పిల్లలు" వారిస్తూ నెమ్మదిగా అందామె.

"ఉత్తినే! When did I hug you last time?"
"అటుమొన్న రాత్రి అనుకుంటా!"
"ఛీ అందుకని కాదు. ఉత్తినే ఇట్లా ఏ కోరికా లేకుండా!"
-మె బదులివ్వలేదు. చేతులు మాత్రం అతన్ని చుట్టుకున్నాయి. పిల్లలూ లేచొచ్చి వాళ్ళిద్దరినీ కలిపి చుట్టేశారు.
కాసేపయ్యాక చిట్టి అంది "మనకివాళ బ్రేక్ ఫాస్ట్ లేదా?"
నవ్వుతూ వదిలేశాడు -మెని.
వెళ్ళి ఫోన్ అందుకుని వాళ్ళ అక్కకి చేశాడు. "ఏమ్రిటా ఈ మధ్య అసలు ఫోన్ చేయటం లేదు. ఎప్పుడు చేసినా రజనీతోటే మాట్లాడటమవుతుంది!"
"ఏం లేదక్కా కొంచెం పనుల్లో బిజీగా ఉన్నా!"
"ఇంటికి కూడా చేయటం లేదటగదా? ఎప్పుడు ఫోన్ చేసినా అమ్మా, నాన్నా నన్నడుగుతారు!" నిష్ఠూరంగా అంది.
"లేదు, ఇప్పుడు చేస్తాను నీతో మాట్లాడాక! పిల్లలెట్లా ఉన్నారు? నిన్న బాగా భయపడ్డారా?"

చాన్నాళ్ళయినట్టుంది అక్కతో మాట్లాడక. అక్కతో మాట్లాడాక ఎందుకో చిన్నప్పుడు తాము కలిసి -డుకున్న -టలు గుర్తొచ్చాయి.

చుట్టుపక్కల దుడుకుపిల్లలనించి తనని ఎప్పుడూ ఒక కంట కనిపెట్టి రక్షించుకుంటూ.. ఎప్పుడో, ఎక్కడో దూరం పెరిగిపోయింది. -రొందల మైళ్ళ దూరం లోనే ఉన్నా ఏడాదికోసారి కలవటం మాత్రమే అక్కాతమ్ముళ్ళ బంధానికిగాను మిగిలింది ఇప్పుడు. ఎప్పుడో బిజినెస్‌కి పనికొస్తారని కాంటాక్ట్‌లో ఉంచుకోవటం కోసం ముక్కూ మొహం తెలీని వాళ్ళకి రోజూ ఫోన్ చేసే తను..

ఇండియాకి కూడా ఫోన్ చేస్తే వాళ్ళూ సంతోషించేరు "బాగా కంగారు పడుతున్నామబ్బాయ్! టీవీలో ఏవేవో చూపిస్తున్నారు. మీరు అక్కడ లేరని తెలుసుగానీ ఎందుకో భయం!" అంటూ. - ముచ్చటా ఈ ముచ్చటా చెప్పేసరికి వాళ్ళ బెంగ తీరినట్టనిపించింది.

కిచెన్‌లోకి వచ్చేసరికే పిల్లలిద్దరూ స్కూల్ కి సిద్ధమై ఉన్నారు.

"నేను డ్రాప్ చేస్తాలే రాజీ వాళ్ళని!" చెప్పాడు. -మె తలతిప్పి చూసి నవ్వింది.

ఎదురుగా కిటికీలోంచి గులాబీలు గాలికి ఊగుతున్నాయి. మొక్కలు చేతులూపుతూ పలకరిస్తున్నట్లు. - మొక్క గుర్తుంది. ఎప్పుడో రాజీతో కలిసి తను నాటిందే

"- యెల్లో రోజ్ చూడు ఎంత బాగుందో!" అతని మాటలకి -మె మళ్ళీ నవ్వింది. "అది మొన్ననే పూసింది"

అతనూ నవ్వి -మెని దగ్గరికి తీసుకున్నాడు.

ఎక్కడో సన్నగా తన నిస్సహాయత గురించి భయం. - మాయ మళ్ళీ కమ్మేస్తుంది. మళ్ళీ తను మామూలుగానే తన పనుల్లో మునిగిపోతాడు. ఇన్ని -నందాల్నీ వదులుకుని. అప్పుడు ఇంకో సెప్టెంబర్ 11 వస్తుందా? అసలు ఇందుకు ఒక సెప్టెంబర్ 11 రావలసి ఉందా?

**శ్రీ చంద్ర కన్నెగంటి:** *డల్లాస్, టెక్సస్ నివాసి. వీరి కథలు, కవితలూ వివిధ పత్రికల్లో ప్రచురించబడ్డాయి. సమకాలీన ప్రవాస జీవితాలను ప్రతిబింబిస్తూ, పాఠకుల హృదయాలను హత్తుకునేలా రచనలు చేస్తున్న తెలుగు రచయితల్లో వీరు ఒకరు. ప్రవాసాంధ్రుల సాహితీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే వీరు, ౧౯౯౯ తానా సోవనీరుకు సంపాదకత్వం వహించారు.*

# నేనూ - నా నాట్యావధానం

- డా. ధార రామనాథశాస్త్రి

Who do you call a great actor? The one, who can enact any required emotion in any situation, don’t you agree? Now imagine a great actor, director, scriptwriter, editor and makeup artist, all bundled in to one! Don’t stop there! Go wild! Give him a theme, any theme - historical, mythological, social or a mere fantasy! And tell him he has only few minutes to come up with a well-defined act! And he did it! Did it superlatively! You do not need to imagine all this, were you witnessing ‘nATyAvadhAnam’, the great art of extempore theatrics. This art was conceived, nurtured and honed in to a great art form, via highly regarded performances of the illustrious thespian, Dr. Shastri himself. In this article written exclusively for us by the father of this art, Dr. Shastri shares with us his art, its complexities and nuances, his vision and gratefully acknowledges you for sharing his passion.

అది 1952వ సంవత్సరం. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఎం.ఏ. చదువుతున్న రోజులు. బాల్య యౌవన సంధి శాఖలో బ్రతుకు రథం పయనిస్తున్న సమయం. -శలకీ -శయాలకీ -లోచనలకీ -దర్శాలకీ నియమ నిబంధనలు కానీ ఒక తార్కిక క్రమంగానీ ఉండటానికి వీలు, అవసరం లేని వయసు.

ఓ సాయంకాలం మెరీనా బీచ్‌లో కూర్చుని ఉండగా మెరుపులాంటి -లోచన మనస్సులో మెదిలింది. నటుడు నటిస్తున్నాడు, రచయిత నాటకం రాస్తున్నాడు, మేకప్ మాన్ వేషం దిద్దుతున్నాడు. దర్శకుడు వీనిని సంధానం చేస్తున్నాడు. అన్ని పనులూ ఒక్కడే అదీనీ పృచ్ఛకుల కోరిక మేరకి అప్పటికప్పుడు చేస్తే ఎలా ఉంటుంది?

నా -లోచనకి నాకే నవ్వు వచ్చింది. కానీ - ఊహ మనస్సు పొరల్లో కొన్నాళ్ళు తొలుస్తూనే ఉన్నది. అసలు ఇలాంటి ఊహలూ, కలలూ రావడానికి ఒక నేపథ్యం ఉన్నది. అది చెపితే గానీ మెరుపుటూహకి ఒక సామరస్యం గోచరించదు. మా వాళ్ళు మూడు తరాలుగా నటులు, సాహితీ పరులు. -ధ్యాత్మ విదురులు, మహా బ్రాహ్మణ్యులై జీవితంలో పరాలకు సమానంగా పణించుకున్న తాతగారు గొప్పనటులు, కవి, -ధ్యాత్మ కర్త. -యన పేరు వెంకట సుబ్బారావు గారు. టంగుటూరు ప్రకాశం పంతులుగారితో కలిసి నాటకాలు -డిన మనీషి. నాన్నగారు వెంకటేశ్వరశాస్త్రి గారు రాజయోగి, భోగి, ఉత్తమ నటులు. స్థానం, యనవల్లి, చిత్తూరు నాగయ్య ప్రభృతులతో కలసి నటించిన వారు. చెప్పవచ్చింది, - మహనీయుల తాలూకు ఏ సంస్కారలేశమో జన్మతః అబ్బి ఉండుటచేత నాకు వచ్చే -లోచనలూ ఊహలూ, నా -శలూ -శయాలూ, అప్పటికీ ఇప్పటికీ సాహిత్య నాట్య యోగవిద్యలకి చెందినవై ఉంటాయి. ఇవి గాక గుంటూరు హిందూ కాలేజీలో బి.ఏ. చదువుతున్నప్పుడు నాజీవితంలోకి తెలుగుమాస్టారిగా ప్రవేశించి నా సర్వస్వానికీ మాస్టరైన జగద్గురువు ఎక్కిరాల కృష్ణమాచార్యుల వారు. నేను -యన దర్శకత్వంలోనూ ఇతరుల దర్శకత్వంలోనూ నటించిన ఎన్నో నాటకాలని చూచి తలయూచి మదిమెచ్చి ఉన్న మీదట, ఓనాడు ఓ కొలిమిపూసలాంటి మాటన్నారు. నీనుండి ఏదో ఒక గొప్ప క్రియేటివ్ -ర్ట్ రావాలోయ్ అని. అదికూడ అంతశ్చేతనలో ఓ ప్రభావంగానో నా పాలిటి -శీస్సుగానో పనిచేసి ఉండవచ్చు. కారణాలు ఏవైతేనేం అలాగ బీచ్‌లో మెరసిన ఊహ పూర్వాపరాలు అంగోపాంగాలు అనుసంధించి ఓనాటి సాయంకాలం నలుగురు మిత్రుల్ని -హ్వానించి ఓ చిన్న ప్రదర్శన చేసి నాట్యావధానం అనే పేరుతో ప్రసిద్ధమైన విద్యకి శ్రీకారం చుట్టటం జరిగింది.

-కారం కవితా శ్రీకారం చుట్టుకొని అలా అలా విస్తరిల్లి ఇవ్వాళ కాస్త చదువు, సాహిత్య నాటకీయ సంస్కారమున్న తెలుగు వాళ్ళకి ఇలా అని చెప్పగానే ఓహో అలాగా అని శిరఃకంపనం చేసేంత మాత్రం ఎన్నికా మన్నికా సంతరించుకొని యాభై ఏళ్ళుగా ఎదుగుతూ స్వర్ణోత్సవ సంరంభానికి ఉవ్విళ్ళూరుతున్న ఈ తరుణంలో ప్రవాసాంధ్ర సహృదయ శేఖరుడు ఓ సావనీరు వేస్తున్నాం, నాట్యావధానం గూర్చి వ్రాయండి అని కబురు చేసినప్పుడు సంతోషమై మది నుండి ఎడదాక మల్లడిగొన్న జ్ఞాపకాలు వ్యాపకాలు అనుసంధించి వీలైనంత తటస్థంగా (ఎందుకంటే ఈ కళాస్వరూపం పూర్వం లేదు. నేను సృష్టించాను కాబట్టి దీని తాలూకు బ్రహ్మత్వము విష్ణుత్వము నాకే చెంది ఉన్నాయి కాబట్టి) నాలుగుముక్కలు వ్రాయాలని పూనుకొని క్రింది విధంగా వ్రాస్తున్నాను.

తెలుగుదనానికి అవధాన విద్యకి ఒక విడదీయరాని సంబంధం ఉన్నదనుకుంటాను. అందుచేత మనకి అష్ట శత సహస్రవధానాలు సాంప్రదాయంలో పరంపరగా వచ్చాయి. అవధానం అనుమాటకి చిత్తం

యొక్క ఏకాగ్రత అని -లంకారిక (దండి) నిర్వచనం. అంటే ఒకరి చిత్తం దేనిమీద ఏకాగ్రత చెంది ఉంటుందో అతడు దానికి సంబంధించిన అవధాని అని అర్ధం. పూర్వం వేదవిద్య నేర్చుకొని గురుకులం నుండి బయటకు వెళ్ళే విద్యార్థులకు గురువుల అంగుళీ యొక్క చలనం చేత స్వరం సూచించి - వేదమంత్రాన్ని విద్యార్థి అప్పగించగా స్వరంపై(వేద మంత్ర) అవధానం కలిగినవాడు కాబట్టి స్వరావధాని అనేవారలు. అలా బయలుదేరిన అవధాన విద్య కాలాంతరాన సాహిత్య ప్రపంచంలోకి వచ్చిందని ఊహించవచ్చు. తాత్పర్యంలో ఒక వ్యక్తి ఏకాగ్రతని అవధానం అంటున్నాం. కానీ ఏకాగ్రతతో బాటు ఏకకాలంలో -యా విద్యల విన్యాసంకూడా జరుగుతున్నది. రంగస్థల ప్రక్రియ అయిన నాట్యావధానంలో ఈ రెండో అంశం అంటే సర్వోవిన్యాసం ప్రాధాన్యం వహిస్తుంది.

పైన చెప్పిన ముచ్చటలో వేషధారణలేని తొలి అవధానం అయ్యాక విద్యాపూర్తి ఉద్యోగప్రాప్తి అయిన పిదప అలాగే కొంతమంది మిత్రులను -హ్వానించి ఒంగోలులో నా రూములో మరొక చిన్న అవధానాన్ని మేకప్ ఉండీ లేనట్టు నిర్వహించాను. గుంటూరు హిందూ కాలేజీలో ప్రిన్సిపాల్ వల్లభజోస్యుల వారి సమక్షంలో ఇతర గురువుల సన్నిధిలో మొదటి రంగస్థల విన్యాసం అధిక సంఖ్యాకులైన ప్రేక్షకుల సమక్షంలో, 1954లో అని గుర్తు, జరిగింది. - దరిమిలా సారస్వతనికేతనం ప్రదర్శనకి ముందు అప్పటికి పేరు లేని ఈ ప్రక్రియని జమ్ములమడుగు మాధవరాయశర్మ నాట్యావధానం అని పేరు పెట్టారు. నిబద్ధ సాహిత్య ప్రక్రియలైన నాట్యాదుల్లో విన్యాసం చేసే నటనకి నాట్యమని పేరు. ఇందులో నాలుగు అంగాలున్నవి: -ంగీరస(శరీర అవయువాల కదలిక) -హార్యం(అలంకరణ) వాచికం(సంభాషణం) సాత్త్వికం(భావప్రదర్శన). ఈ నాలుగింటి సమాహారం నాట్యం. - నాట్యాన్ని అప్పటికప్పుడు ప్రదర్శిస్తున్నారు కనుక ఈ ప్రక్రియకి నాట్యావధానం అని పేరు. ఒక నాటకీయ ప్రక్రియగా దీన్ని చూచినప్పుడు ఇందులో పైన చెప్పిన చతుర్విధాభినయాలు అప్పటికప్పుడు సృష్టింప బడడమే కాక వాచికాభినయానికి -సరా అయిన సాహిత్య సృష్టి అప్పటికప్పుడు సృష్టింపబడుట కూడా ఒక కొత్త కొలత. సాహిత్య ప్రక్రియగా చూచినప్పుడు సాహిత్యంతో బాటు చతుర్విధాభినయాలు అప్పటికప్పుడు సృష్టించబడటం ఒక కొత్త కొలత. అందుచేతనే పలుసందర్భాలలో నాట్యావధానం చూచి తలలూచిన పెద్దలెందరో దీనిని ఒక సమాహారకళగా పేర్కొన్నారు. ఇదికాక నావైపు నుండి మరొక గమనిక. పృచ్ఛకుడిచ్చిన సన్నివేశం అనే అస్థిపంజరానికి రూపకల్పన చేయుడం (వివిధాభినయాల ద్వారా) మరలా, - సన్నివేశాన్ని నిర్వహించడంలో ప్రారంభము సంఘర్షణ సమాహారము(ది బిగినింగ్ ది మిడిల్ ది ఎండ్) అనే అన్ని అంశలనూ గమనించి నాటకీయ శిల్పానుగుణంగా నడపడం, అవసరం. బహుశా నా విద్యకదే పరాకాష్ఠ అనుకుంటాను.

తొలుత -ంధ్ర దేశంలోని నగరాలలో ప్రదర్శించిన ఈ ప్రక్రియ క్రమంగా రాష్ట్రేతరకేంద్రాలలోనూ, ఇటీవల(అంటే 1993 తానాసభల సందర్భగా) అమెరికాలోనూ ప్రదర్శితమై విజ్ఞుల, రసజ్ఞుల, ప్రముఖ పత్రికల -మోదాన్ని చూరగొన్నది. నేను వృత్తిరీత్యా కళాశాలాధ్యాపకునిగా ఉంటూ ఒక ప్రవృత్తిగా మాత్రమే ఈ విద్యని ప్రదర్శిస్తూ వస్తుండడం వలన ఇప్పటికి ఐదారువందల ప్రదర్శనలు మాత్రమే చేసి ఉంటాను.

తొలి దశాబ్దంలో నేనొక్కడినీ ప్రదర్శించిన ఈ విద్యలో మలిదశాబ్దంలో నా తమ్ముళ్ళు (ధారా రాధాకృష్ణమూర్తి, సత్యనారాయణశర్మ) దరిమిలా నా కుమారుడు వాశిష్ఠ ఈ ప్రదర్శనలో భాగస్వాములైనారు. ఇంకా నా స్ఫూర్తితో మరికొందరు అభ్యసిస్తున్నారని విని -నందించాను. ఈ పరంపర వృద్ధి కావడమే నా -శయం.

2002 నాట్యావధానానికి స్వర్ణోత్సవం. అందుచేత దీనికి పరంపర ఏర్పాటు చెయ్యాలని సంకల్పించి కొన్ని ప్రణాళికలు రూపొందించి సహృదయుల సహాయ సహకారాలతో వీనిని అమలు చేయ నిర్ణయించాను.

మొదటిది : నాట్యావధాన లక్ష్యలక్షణ ప్రవచనంతోనూ నా సమగ్ర అనుభవాలతోను వివిధ సన్ని వేశాలతోనూ కొత్తగా నేర్చుకునే వారికోసం కొన్ని పాఠాలతోనూ కూడుకున్న ఒక సమగ్ర గ్రంధ ప్రచురణం.

రెండవది : ఇన్నాళ్ళ నాట్యావధాన చరిత్రని ప్రతిబింబించిన ప్రముఖ సన్నివేశాలతో, కొత్తవారికి పాఠ్యప్రాయంగా ఉండే సీ.డీ. లను తయారు చెయ్యడం.

**డా. ధారా రామనాథ శాస్త్రి:** *1932లో జన్మించారు. శ్రీ ఎక్కిరాల కృష్ణమాచార్యులవారి శిష్యులు. మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో ఎం.ఏ, తరువాత -ంధ్ర యూనివర్సిటీలో పి.హెచ్.డి చేశారు. ఒంగోలు శర్మా కాలేజీలో తెలుగు అధ్యాపకులుగా పనిచేసి పదవీ విరమణ చేశారు. నాట్యవధాన ప్రక్రియకు మూలపురుషులు. వీరి రంగస్థల ప్రదర్శన చూడటం మనకు పది కాలాలూ గుర్తుండే మంచి అనుభవం. జంధ్యాల పాపయశాస్త్రి గారిచే కనకాభిషేకం, భీమవరం సాహితీపరిషత్తు వారి సాహిత్యపురస్కారం, అప్పాజోస్యుల విష్ణుభొట్ల ఫౌండేషన్ వారి ప్రతిభామూర్తి అవార్డు వీరి కళా ప్రపూర్ణతకు కొన్ని మచ్చుతునకలు. అనేక రాష్ట్రాల పత్రికలచే ప్రశంసించబడ్డారు. నాట్యావధాన ప్రక్రియను జనబాహుళ్యానికి అందజేయడం వీరి అభిలాష. ప్రస్తుతం --శయసిద్ధి కోసమే నిరంతరంగా శ్రమిస్తున్నారు.*

# ప్రేమకవితకు చెల్లుచీటీ

- తమ్మినేని యదుకుల భూషణ్

రాతిమనిషిని
రాసి వస్తిని
ప్రేమకవితకు చెల్లుచీటీ
రాలిపోయిన పూవులన్నీ
రాశిగా
వింతవాసనతో

పారిపొమ్మని
పిరికి గొంతులు
సారిసారికి సారహీనత
వాననీటిని తోడిపోస్తూ
విసిగిపోతిని
పాతయింట్లో

తాగలేనని
తెలిసికూడా
తేనెతుట్టెను కదిపి నిలిచితి
అడవిలోపల అరుపులెన్నో
-దుకొన్నవి
కొండగుట్టలు

చేరువకాని
వెన్నెల హాని
మరిగి మసిలితి
మందబుద్ధిని
మురికినీడల బెదిరి వెదికితి
చూరువీడని
గబ్బిలాన్నై

దారినిండా
కాలిముళ్ళే
పరుగులెత్తీ కూలబడితిని
ఎరుపు తగ్గని చివరికాంతీ
మరచి నవ్వితి
మరలు చీకటి



# గజ గామిని

- సత్యం మందపాటి

*(ఎం.ఎఫ్. హుస్సేన్ "గజగామిని" సినిమా చూశాక ఈ కథ వ్రాయాలనిపించింది. కొన్ని ప్రముఖ పాత్రలను కథలోకి తీసుకురావటం తప్ప - సినిమాకీ ఈ కథకీ వేరే ఏమీ సంబంధంలేదు. కాకపోతే - సినిమాలో చూపించినట్టు, కొన్ని నిజాల్ని అబ్స్ట్రాక్ట్ గా చెబితే ఎలా వుంటుంది అన్న ఉద్దేశ్యంతో ఈ కథని కేవలం కొంత సరదాగానూ, కొంచెం బాధతోనూ, ఊహాపరంగా వ్రాసిందే)*

**చి**త్తు కాగితాల మీద చిత్తుగా చిత్రించిన అక్షరాలు చిత్రంగా కనిపిస్తున్నాయి. ఒకటి... వంద... వెయ్యి... లక్ష... కోటి... తర్వాత కోట్లు... మరిన్ని కోట్లు...



ఈలోగా బ్లాక్ అండ్ వైట్ లో ఒకమ్మాయి వీపు. చాల సన్నగా, నున్నగా, నగ్నంగా అందంగా వుంది.

"సిగ్గేస్తుందా...సిగ్గేస్తుందా..." అన్న ఏనాటిదో - పాత తెలుగు సినిమా పాటకు స్టెప్పులు... స్టెప్పులు వేస్తున్నది. కానీ -మె ఎవరో తెలియటం లేదు. అసలు వెనక్కి తిరిగితే కదా ముఖం చుడటానికి. ముఖం చూపించటానికి సిగ్గేస్తున్నదేమో, -మె ఒక గోడ వేపు తిరిగి వీపు చూపిస్తూ డాన్స్ చేస్తున్నది. అక్కడా ఇక్కడా రెండు మూడు గుడ్డ పీలికలు తప్ప -మె వీపంతా తెల్లగా నగ్నంగా మెరుస్తున్నది. -మె నడక అందంగా యేనుగు నడిచినట్టు వుంది.

సైకిల్ నడిపించుకుంటూ నెమ్మదిగా వచ్చాడు -యన అక్కడికి. మూసి వున్న గుప్పిట, చూపుడు-మధ్య వేళ్ళ నడుమ ఒక సిగరెట్టు ఎర్ర బావుటాలా కాలుతున్నది. వచ్చి పక్కనే నుంచుని, - గజ గామిని నృత్యాన్ని చూస్తూ నుంచున్నాడు.

ఈలోగా ఒక పెద్ద మూట బ్లాక్ అండ్ వైట్ లో, -కాశం లోనించి నెమ్మదిగా స్లో మోషన్ లో క్రింద పడుతున్నది. - అమ్మాయి వయ్యారపు

సొగసుల అందాలను క్రింద పడుతున్న - మూట కనపడకుండా దాచేస్తున్నది. - మూట క్రింద పడగానే ఒక్కసారిగా వాతావరణం పంచరంగుల్లోకి మారిపోయింది. - పంచరంగుల మూటలో నించి పచ్చనోట్లు, బంగారు నాణేలూ, వెండి పళ్ళాలు ఎగిరి బయటపడ్డాయి. - వెండి పళ్ళాల మీద పెళ్ళి పత్రికలు ముద్రించి వున్నాయి కూడాను.

-మె అవన్నీ గబ గబా -బగా యేరుకుని మూట కట్టింది. మూట పక్కన పెట్టి, మళ్ళీ నృత్యం చేయటం మొదలు పెట్టింది. అయినా ముఖం మాత్రం చూపించటం లేదు. -శ్చర్యమేమిటంటే ఇప్పుడు -మె నడుము సన్నగా లేదు. నడుమే కాదు శరీరంలోని యే భాగమూ సన్నగా లేదు. -మె లావుగా వుంది. బాగా లావుగా వుంది. -మె వెడల్పు కొన్ని గజాలు వుంది యేనుగులాగా. భారంగా బరువుగా అడుగులు వేస్తూ డాన్స్ చేస్తున్నది. మొదట్లో కొన్ని స్టెప్పులు బ్లాక్ అండ్ వైట్లో సన్నటి పాదాలతోనూ, తర్వాత కలర్ లో యేనుగుపాదాలతోనూ సింబాలిక్ గా కనిపిస్తున్నయి.

అప్పుడే లాంగ్ షాట్ లో నించి దగ్గరకు వచ్చాడు -యన. మంచి ఒడ్డూ పొడుగుతో కాటికాపరిలా వున్నాడు. దగ్గరికి వచ్చాక కానీ తెలియలేదు. -యనే నట సార్వభౌమ, యశస్వి, స్వర్గీయ ఎస్వీరంగారావు అని. తెలుగు దేశంలో పుట్టినందుకు సాటి తెలుగువాడు కనుక -యన్నీ -యన పేరునీ మన గోడలు దాటకుండా భద్రంగా దాచుకుని ఎంతో జాగ్రత్తపడ్డామే, -యనే ఈయన అదే ఇంకో రాష్ట్రంలోనో ఇంకో దేశంలోనో ఎక్కడయినా పుట్టి వుంటే ఒకటో పదో -స్కారులు సంపాదించుకుని ప్రపంచ ప్రఖ్యాత నటుడయే -స్కారం వుండేదాయనకి అంత గొప్పనటుడు మరి, ఇక్కడిలా కాటికాపరిలా వున్నాడేమిటి?

సైకిల్ మీద వచ్చి, అక్కడే నుంచుని చూస్తున్న కవిగారితో అన్నాడు ఎస్వీరంగారావ్. ''ఓహో గురువుగారా! మహాకవులు శ్రీశ్రీగారికి నమోన్నమః! మీ అనుమానమేమిటో అర్థమయింది. నేను ఇక్కడెందుకున్నాననే కదా మీ అనుమానం. కళ్ళు మూసుకోండి కథంతా అర్థమవుతుంది. నేను సత్యహరిశ్చంద్ర సినిమాలో కాటికాపరిలా ఎంతో బాగా నటించానని, నన్ను స్వర్గాన్నించి పిలిపించి నాకీ టెంపరరీ ఉద్యోగాన్నీ, తాళంచెవుల్నీ ఇచ్చాడు చిత్రగుప్తుడు!'' అన్నాడు నవ్వుతూ ఎస్వీరంగారావ్.

చేతిలోని అగ్నిహోత్రాన్ని గుండెల నిండా పీల్చి, రుద్రాలిక నయనజ్వాలికలా పొగ వదులుతూ, ఒక్కసారి పొగ గొట్టపు భూంకార ధ్వని చేసి ''యేమిటోనయ్యా రంగారావూ. నువ్వు సెలవంటూ - లోకాన్ని వదలి తల వంచుకు వెళ్ళిపోయాక మళ్ళీ ఇప్పుడే కనపడటం. అయినా నీ ప్రాభవం మమ్మల్ని వదలలేదు. తీరా రెక్కలు విప్పిన రివల్యూషన్ లా నువ్విన్నాళ్ళకి కనపడితే, స్వర్గం అంటున్నావ్, చిత్రగుప్తుడంటున్నావ్, నేను నమ్మని కథలు చెబుతున్నావ్! యేవేవో సినిమా కబుర్లు చెబుతున్నావ్! అంతా గందరగోళంగా వుంది నాకు. అసలిదే ఊరు? ఇంతకీ ఎక్కడున్నాం మనం?'' అన్నాడు శ్రీశ్రీ ఏమీ అర్థం కాక.

ఒక దుర్యోధనవ్వు నవ్వి, ఇలా అన్నాడు రంగారావ్. ''మిమ్మల్ని కలిసిన ఈ శుభసందర్భంలో ఒక చక్కటి పద్యం పాడాలని వుంది. కానీ చచ్చి స్వర్గాన వున్నాడు - పుణ్యాత్ముడు మాధవపెద్ది నేపథ్య సత్యం. మరణానికి ప్రాణం పోస్తాం, స్వర్గానికి నిచ్చెన వేస్తాం అని మీరే కదండీ అన్నారు''

''ఎక్కడ ఉన్నామో, ఎక్కడకు పోతామో తెలియని -వేశంతో వున్న నన్నింకా ఇబ్బంది పెట్టక అసలు సంగతి చెప్పు. ఇదే ప్రపంచం?'' సూటిగా అడిగాడు శ్రీశ్రీ

మళ్ళీ నవ్వాడు రంగారావ్. ''-గ్రహించకండి కవిగారూ. ఇది మరో ప్రపంచం. - భూమికి, పైన స్వర్గానికీ, క్రింద నరకానికీ ఎంతో దూరంగా వున్న మరో ప్రపంచం''

''మరి ఈ మరో ప్రపంచపు జలపాతాల హృదంత గర్జనలేవీ? వర్షుకాభ్రముల ప్రళయ ఘోషలేవీ? కణ కణ మండే త్రేతాగ్నులేవీ? ఈ మరో ప్రపంచపు కంచు నగారా విరామ మెరుగక మ్రోగదేమిటి? ఏవీ - అగ్ని కిరీటపు ధగధగలు, ఎర్ర బావుటా నిగనిగలు, హోమజ్వాలల భుగభుగలు...'' అడిగాడు శ్రీశ్రీ -వేశపు సెగలూ, సిగరెట్టు పొగలూ గుప్పుమని వదులుతూ.

రంగారావు గుంభనంగా నవ్వి, ''అవన్నీ - రోజుల్లో సారూ! ఇప్పుడవన్నీ పోయాయి. అలా చూడండి - గజగామిని పిటపిటలూ! సుందర మొదనష్టపు పాటల పెటపెటలూ! ఇది యోగ్యతా పత్రం పొందిన - మరో ప్రపంచం కాదు. యోగ్యత లేని ప్రపంచం ఇలా చూడండి - గోడని'' అని ఎదురుగా వున్న పెద్ద గోడను చూపించాడు.

గ్రేట్ చైనా వాలంత పెద్దది కాదు కానీ, మన సినిమాహాళ్ళ దగ్గర ''ఇచ్చట ఉచ్చలు పోయరాదు'' అని రాసుంటుందే, అంత పెద్ద గోడ. మూడు రంగుల్లో వుంది. పైన కాషాయం రంగులాటి ఎరుపు. మధ్యన తెలుపు. దాని క్రింద బాగా ముద్దగా పులిమేసిన -కుపచ్చ. -కుపచ్చ రంగు ఎంత ముద్దగా వుందంటే, చటుక్కున చూస్తే నల్లగా కనిపిస్తుంది. - మూడు రంగుల గోడల్లోనూ, పెద్ద పెద్ద అలమరలు వున్నాయి.

''ఇవిగో చూశారా ఈ తాళం చెవులు. ఈ అలమరల సొరుగులన్నిటికీ తాళం చెవులు నా దగ్గర వున్నాయి. ముందిలా ఈ -కుపచ్చ అలమరలు చూడండి'' అన్నాడు.

''అవి నాకు -కుపచ్చరంగులో కనబడటం లేదు. రగులుకోబోయే

రాక్షసి బొగ్గులా నల్లగా వున్నాయి'' అన్నాడు శ్రీశ్రీ యే మాత్రం ముఖమాటం లేకుండా.

ఎస్వీరంగారావు తన ట్రేడ్ మార్క్ హాసం చేసి ఇలా అన్నాడు ''అవి మొదట్లో -కుపచ్చ రంగులోనే వుండేవి. వాటిని నల్ల డబ్బు దాచటానికి కేటాయించటంతో, గోడలోని - భాగమంతా నల్లగా మారిపోయింది! అయినా - పచ్చని పసుపు పూర్తిగా మాసిపోలేదు సుమా!'' అని అక్కడికి వెళ్ళి, ఒక పెద్ద సొరుగు తాళం తీసి సొరుగు లాగి చూపించాడు. దాన్నిండా నోట్ల కట్టలు, రూపాయి నోట్లు, డాలర్ల బిల్లులు, స్విస్ ఫ్రాంకులు, బ్రిటీష్ పౌండ్లు. అప్పుడే వచ్చారు ముగ్గురు వ్యక్తులు.

వాళ్ళల్లో ఒకతను అన్నాడు. ''ఇది మా పిడబ్ల్యూడి ఛీఫ్ ఇంజనీర్ గారిది. -యన నెమ్మదిగా ఇంకా కొన్ని మూటలు కూడగట్టుకుని వస్తాట్ట. నేను వస్తుంటే నాతో పంపించాడివి ఎడ్వాన్స్‌గా. ఇది మా బామ్మర్దిది. బొంబాయి కస్టమ్స్ -ఫీసులో పనిచేస్తున్న రోజుల్లోని వాడి కష్టార్జితం. దాంట్లో అమెరికన్ డాలర్‌లూ, బ్రిటిష్ పౌండ్లూ కూడా వుండాలి చూడండి. ఇక నా సంగతి. నేను బతికున్న రోజుల్లో రిజిస్ట్రార్ -ఫీసులో సబ్ రిజిస్ట్రారుగా పనిచేసేవాడిని. ఇదిగో నా మూట'' అని మూడు పెద్ద మూటలు చూపించాడు.

రెండవ అతను ''నేను - ఇంజనీర్ గారి హయాంలోనే బ్రిడ్జీలు కట్టిన కంట్రాక్టర్.. ఒకరోజు నేను కట్టిన బ్రిడ్జి మీదే వెడుతుంటే గాలికి - బ్రిడ్జి కూలిపోయి, నన్ను నా మారుతిలో నించి విసిరేసి ఇక్కడికి పంపించింది. ఇవిగో నా బాక్సులు'' అన్నాడు.

- మాటలు వింటూ కత్తుల రత్తయ్యలాగా గంభీరంగా నిలుచున్న రంగారావ్‌ని చూస్తూ, గూండాలా వున్న మూడో అతను అన్నాడు ''నేను సంపబోయిన - దొంగనాయాలు నన్నెనకనించీ కొట్టిండు గనీ, అదే ఎదురుగా వచ్చుంటే నేనీ రోజు బతికుండేవాడ్ని, రాజకీయాల్లో చేరిపోయి పెజాసేవ సేస్తుండే -డ్ని. ఇయిగో నా సోనాలీ బిందెలు''

రంగారావ్ రెండు కళ్ళూ మూసుకుని ''మాతా! నన్ను క్షమించు. వీళ్ళ దగ్గర లంచాలు తీసుకుని, దేవేంద్రుడు చేస్తున్న అనాచారమిది. నా ఉద్యోగధర్మం నేను నెరవేర్చక తప్పదు'' అని మనసులో అనుకుని, వాళ్ళ వేపు చూడకుండా ''అవిగో! - -కుపచ్చ అలమార్లన్నీ మీలాటివారి కోసం రిజర్వ్ చేసినవే. వాటిలో మీ డబ్బు...అదే మీరు తెచ్చిన డబ్బు...డిపాజిట్ చేసి తాళం వేసుకోండి. నా దగ్గర డూప్లికేట్ లు వున్నాయి. ఇక్కడ లెఖ్ఖలూ పత్రాలూ ఏమీ వుండవు. అంతా నమ్మకంమీదే జరుగుతుంది'' అన్నాడు.

వాళ్ళు ముగ్గురూ తెచ్చిన నల్లడబ్బు, మూడు -కుపచ్చని అలమరలలో పెట్టగానే, అవి నల్లగా మారిపోయాయి. వాటికి తాళం వేసి వాళ్ళ నరకంవేపు వాళ్ళు వెళ్ళిపోయారు.

చటుక్కున - ఫ్రేం లోకి హఠాత్తుగా(!) చొచ్చుకు వచ్చాడు పాత సినిమా నటుడు రాజబాబు. అతను బాపుగారి అందాల రాముడు సినిమాలో ముళ్ళపూడి వెంకటరమణగారి అప్పుల అప్పారావ్ వేషం లో ఉన్నాడు.

రంగారావ్ తో అన్నాడు ''పోదురూ బడాయి! ఎక్కడయినా చచ్చిపోయిన వాళ్ళు పోతూ పోతూ సామాన్లు మోసుకొస్తారా యేమిటీ! ఈమాట మీరొక్కళ్ళే అంటున్నారు. మన వేదాలూ, తీతా...సారీ తీతా కాదు...గీతా కూడా, మనం శరీరంతో పాటూ అప్పు చేసినవే కాకుండా, స్వంత చొక్కా లాగులతో సహా అన్నీ అక్కడే వదిలేసి, ఇక్కడికి మన -త్మని ఒక్కదాన్నే తీసుకు వస్తామని చెప్పటం లేదూ'' అన్నాడు.

''అవన్నీ కథలూ కాకరకాయలూరా డింభకా! అదే నిజమయితే - భూమ్మీద పుట్టిన మనుషులు చచ్చేదాకా దోపిడీలూ, దొంగతనాలూ, అన్యాయాలూ, హత్యాలూ చేయడమెందుకూ, అంతంత సొమ్ములు మూటలు కట్టుకోవటం ఎందుకూ. స్వంత అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ళు, తండ్రీకొడుకులు, -ఖరికి భార్యాభర్తలు కూడా మారణహోమాలు చేసుకోటమెందుకు? అన్యోన్యంగా సంసారం చేసుకోబోతున్న కోడళ్ళనూ, భార్యలనూ తెచ్చిన కట్నం డబ్బు చాలలేదని తగలేయటమెందుకూ? వాళ్ళందరికీ తెలుసు - మూటల్ని చనిపోయాక తమతోనే తీసుకు వెళ్ళవచ్చనీ, ఓవర్ లగేజికి లిమిట్ కూడా ఏమీ లేదనీ...''

''అవును గురూ! అదీ పాయింటే! - మాట ముందే చెబితే మరిన్ని అప్పులు చేసి, నేనూ ఒక భోషాణపుడు ఫైవులు తెచ్చేవాడ్ని కదా''

తనకి అన్యాయం జరిగిపోయిందని కూసింత బాధపడ్డాడు అప్పారావ్.

''ఎవరికి ఎంత ఋణమో అంతే దక్కుతుందిరా లంబూ! నీకు అంబ పలకలేదు. యేం చేస్తావ్!'' అన్నాడు రంగారావ్ ఓదార్పుగా.

పక్కనే వున్న శ్రీశ్రీని చూసి పలకరింపుగా ''నమస్కారం అన్నగారూ. మీరూ ఇక్కడే వున్నారా?'' అన్నాడు రాజబాబు.

శ్రీశ్రీ నవ్వి ''అవును తమ్ముడూ. యేమిటి నీముఖంలో ప్రశ్నార్థకాలు జగన్నాథ రథచక్రాల్లా తిరుగుతున్నాయ్'' అన్నాడు.

''ఈ -కుపచ్చ.. అదే నల్ల సొరుగుల్లో నల్లడబ్బు వుందన్నారు! మరీ తెల్ల సొరుగుల్లో యేముంది?'' అడిగాడు రాజబాబు.

''ఈ తెల్లసొరుగుల నిండా ఇండియన్ రూపాయలే కాదు, అమెరికన్ డాలర్‌లూ, స్విస్ ఫ్రాంక్ లూ, స్వీడిష్ క్రోనాలూ, ఫ్రెంచ్ ఫ్రాంక్ లూ.. ఒకటి కాదు. అన్నిరకాల కరెన్సీలూ వున్నాయి. యాభై నాలుగేళ్ళ కష్టార్జితం మరి..'' అన్నాడు రంగారావ్.

రాజబాబు కాస్త తలవంచి, పళ్ళన్నీ కనపడేలా నవ్వుతూ ''యాభై నాలుగేళ్ళ కష్టార్జితం! -హా! ఓహో! అదా సంగతీ.. అర్థమయిందిలేవో'' అన్నాడు.

''ఒక పెద్దమనిషి చచ్చిపోయి, తను అక్రమంగా సంపాదించినదంతా మూట కట్టుకుని ఇక్కడికి తీసుకొచ్చాడు. వీటిల్లో సగం చందాలు ఒక్క నవాబ్ బజార్ లోనే సంపాదించాడని అంటుంటారు కొంతమంది కిట్టనివాళ్ళు. కిట్టనివాళ్ళంటే - డబ్బుల్లో వాళ్ళ వంతు కిట్టని వాళ్ళు కాదు. -యనంటే కిట్టనివాళ్ళు. ఇంతకీ మా మాయాబజార్ కన్నా మాయగా వుంది - నవాబ్ బజార్'' అని చిన్నగా నవ్వాడు ఎస్వీరంగారావ్.

''అయ్యో! అమ్మా! మీరు మరీనూ! అమెరికాలోనూ, స్విడ్జర్లాండ్ లోనూ, స్వీడన్ లోనూ, ఫ్రాన్స్ లోనూ - నవాబ్ బజార్లు వుంటాయా యేమిటీ...''

అన్నాడు రాజబాబు తన ధోరణిలో.

ఘటోత్కచుడిలా గరగరా చూశాడు రంగారావ్ అతన్ని. ''లెస్సగా పలకరా డింభకా! రకరకాల పార్టీల నాయకులు, రకరకాల టెక్కులతో, టెక్నిక్కులతో సంపాదించిన డబ్బది. రకరకాల దేశాల కరెన్సీ లో వుండదా మరి!'' అన్నాడు కొంచెం గట్టిగానే.

రాజబాబు కొంటెగా చూసి ''మరీ అలా కోప్పడకు గురూ. అసలే చితకవాడ్ని'' అన్నాడు.

శ్రీశ్రీ అన్నాడు ''యేమిటో అంతా గందరగోళంగా వుంది. పదండి ముందుకు. పదండి పోదం. పోతూ మాట్లాడుకుందాం!'' అన్నాడు, తను ముందుగా ముందుకు నడుస్తూ.

గజగామిని తన భారీశరీరంతో ఇక డాన్స్ చేయలేక అక్కడే వున్న రాళ్ళ మీద చతికిలపడింది. కూర్చుని కూడా - ఊరికే కూర్చుంటే వెండా, బంగారమా అని- అక్కడ రత్నాలేవైనా వున్నాయేమో దోచుకుందామనీ, దాచుకుందామనీ, - రాళ్ళల్లో చేతులు దూర్చి వెతుకుతున్నది.

''అదేంటి గురూ! -విడకి మరీ అంత కక్కుర్తి. హాయిగా అడవిలో మీసాల వీరాస్వామి దగ్గర అప్పు చేసి బతకొచ్చు కదా! అసలే - రాళ్ళల్లో పెద్ద పెద్ద తేళ్ళూ, మండ్రగబ్బలూనూ...'' అన్నాడు రాజబాబు స్వగతంలో.

గజగామిని చటుక్కున చేయి బయటకు తీసుకుని, ఒక్క క్షణం -గి అక్కడలాటివేమీ లేవని నిర్ధారణ చేసుకుని, మళ్ళీ - రాళ్ళల్లో రత్నాలూ, - మట్టిలో మాణిక్యాలూ వెతకటం మొదలు పెట్టింది.

శ్రీశ్రీతో అన్నాడు రాజబాబు.''కొంతమందికి మనమేం చెప్పలేం అన్నయ్యగారూ. రక్తం తాగిన పెద్దపులులనుకోండి. ఒక్కసారి - రుచి చూస్తే ఇంక వదలరు''

''పోనీరా డింగరీ! వాళ్ళ పాపం వాళ్ళనే తినేస్తుంది'' అన్నాడు ఎస్వీరంగారావ్ కాషాయం రంగు అలమరలను చూస్తూ - గోడ దగ్గర తారాడుతున్న కుక్కని చూసి.

''అదేంటి గురూ! కుక్కలకి కూడా డబ్బు దోపిడీ అలమరలు ఇచ్చారా?'' అడిగాడు రాజబాబు హాచ్చెర్యపోతూ.

''అది మామూలు కుక్క కాదురా జంబూ! కుక్క చావు చచ్చిన కుక్క!''అన్నాడు సావిత్రి వేషంలో వున్న ఘటోత్కచుడిలా.

రాజబాబు హీ..హీ..అని అన్ని పళ్ళూ ఒకేసారి ఇకిలించి ''బలే జోకు వేశారు సార్ మీరు..ఒక ఫైవ్..అదే ఒక ఫైవ్ చిరునవ్వులు చిందించే జోకు వేశారు. కుక్కలు కుక్కచావు చావకుండా ఎలా వుంటాయిష''

శ్రీశ్రీ తన రెండు శ్రీలనీ రెండు పెగ్గుల్లోనూ బిగించి, రెండు సిగరెట్లు ఒకేసారి వూది, ఎర్రగా నవ్వాడు.

రాజబాబు మాటలకు నవ్వి, అతనిది ప్రశ్నార్థకం కాదు కనుక తను కూడా జవాబు వ్యర్థం చేయకుండా ఎస్వీరంగారావ్ ''కుక్కపిల్ల మీదా, అగ్గిపుల్ల మీదా కవితలు వ్రాయొచ్చన్నారు కానీ, మీరెప్పుడూ రాసినట్టు లేదు గురువుగారూ!'' అన్నాడు.

-యనా డైలాగ్ చెబుతున్నప్పుడే - కుక్క అక్కడే వున్న ఒక నిచ్చెన ఎక్కి, కాషాయం రంగు లాంటి ఎర్రటి సొరుగునీ, దానికిందనే వున్న తెల్లటి సొరుగునీ తెరిచి, వాటిల్లో వున్న సంపదనీ, -భరణాల్నీ ఒకసారి తన కుక్కమూతితో వాసన చూసుకుని మళ్ళీ భద్రంగా తాళం వేసుకుని, వెనక్కి తిరిగి వెళ్ళిపోయింది.

''ఇది చూడండి. ఇవి ఇక్కడినించీ భూలోకానికి డైలీ సప్లయ్'' అని ఎస్వీరంగారావ్ కొన్ని కాషాయం రంగు సొరుగులు తెరిచాడు. ఒక దాంట్లో మేడ్ ఇన్ శ్రీలంక శివలింగాలు, ఇంకో దాంట్లో మేడ్ ఇన్ జపాన్ సీకో వాచీలు, ఇంకో దాంట్లో మేడ్ ఇన్ ఇండియా విభూది వున్నాయి.

''ఒకాయన తన తొంభై తొమ్మిది రోల్స్ రాయిస్ కార్లనూ వీటిల్లో పెడతానంటాడు, ఈ సొరుగుల్లో పట్టవయ్యా మగడా అంటే వినకుండా. చివరికి అమెరికాలోని డల్లాస్ లో ఒక కార్ డీలర్ కి - కార్లన్నీ అమ్మేసి డాలర్లు తెచ్చాడనుకోండి!'' అన్నాడు రంగారావ్ నరకాసురుడిలా పగలబడి నవ్వుతూ.

అది విని, - భాగోతమంతా చూసి, రాజబాబు నోరు తెరిచాడు.

శ్రీశ్రీ ముక్కు మీద వేలేసుకుని ''నేను కొంత అనుకున్నాను కానీ, ఇంత అనుకోలేదు'' అన్నాడు మరో మహాప్రస్థానం మనసులో మెదులుతుంటే.

యశస్వి రంగారావ్ దీర్ఘంగా నిట్టూర్చి ''నేనిక ఈ ఉద్యోగం చేయలేనని చెప్పేశాను... ఈ మరో ప్రపంచం కన్నా అక్కడ స్వర్గంలోనే బాగుంది. రేలంగి, రమణారెడ్డి, సూర్యకాంతాలతో రోజా పేకాటన్నా -డుకోవచ్చు'' అన్నాడు.

గజగామిని పొట్ట ఇంకా లావయిపోవటంతో అక్కడే కూలబడింది నీరసంగా.

''ఈ గజగామిని ఒక మనిషి కాదు. ఒక వ్యవస్థ. కుళ్ళిపోయిన ఒక రాజకీయ, సాంఘిక వ్యవస్థ. నెమ్మదిగా అలా నడుస్తూనే వుంటుంది. దారిలో ఎదురు పడిన అమాయకులని కూడా లోపలికి లాగేస్తూ వుంటుంది. నానా గడ్డీ కరుస్తూనే వుంటుంది. కడుపు ఇంకా ఉబ్బినా నెమ్మదిగా అలా నడుస్తూనే వుంటుంది. దానికి కారణం ఈ గజగామినిని అణచి పెట్టే గట్టి మావటివాళ్ళు లేకపోవటం. కొంతమంది వున్నా మనకెందుకులే అని ముందుకు రాకపోవటం!'' అన్నాడు శ్రీశ్రీబాధాతప్త హృదయంతో.

**శ్రీ సత్యం మందపాటి** : *-స్టిన్, టెక్సాస్ నివాసి. వీరి రచనలు అన్ని ప్రముఖ తెలుగు పత్రికలలోనూ అచ్చాయ్యాయి. చాలా కథల సంపుటాలు ప్రచురించారు. వీరి అమెరికా బేతాళ కథలు పాఠకుల ప్రశంసలనందుకొంది. కొన్ని రచనలు ఇతర భారతీయ భాషల్లోకి కూడా అనువదించబడ్డాయి*

# మనసున్న తెలుగు సినిమాపాటలు

- కాంతి కిరణ్

మనిషి, మనసు, మమత - కేవలం మూడు అక్షరాలలో ఎంతో అర్థాన్నీ, -ర్ద్రతనీ, భావాల్నీ దాచుకున్న పదాలివి. ఈ పదాలు ఏ కవితలో కనిపించినా, ఏ పాటలో వినిపించినా, -లోచించే అలవాటున్న ఏ వ్యక్తికైనా, ఓ విధమైన పులకింతా, -లోచనల పలవరింత కలుగుతుందంటే అతిశయోక్తి కాదేమో. మనిషి జీవితంలో మనసు, మమతలకున్న స్థానం, విలువల గురించి వేరుగా చర్చించనవసరం లేదనుకుంటాను. ఈ 'మనసు' గురించి సినిమా కవులు ఎవరు ఏమన్నారు? ఈ అంశాన్ని విశ్లేషించేందుకు సినిమా పాటలనే ఎన్ను కోవడానికి ముఖ్య కారణం - వాటికున్న ప్రచారం, ప్రజల్లో వాటికి గల -దరణ. తెలుగు సినిమాల్లో మనసు పాటల్ని తన సొంతం చేసుకుని, మనసు పాటలకి అప్రకటిత -సామిగా పేరొందిన సినీ కవి -చార్య -త్రేయ. అత్యల్ప పదాలతో అనంతమైన భావాల్ని పొందుపరచడం -త్రేయ కొక్కరికే చెల్లింది.

"మనసు గతి ఇంతే
మనిషి బ్రతుకింతే
మనసున్న మనిషికీ
సుఖము లేదంతే.."

ఇందులో కవితా గాఢత లేకపోవచ్చు, అర్థం కాని పదాలు కూడా ఏమీ లేవు. ఈ మామూలు పదాలు కలిసి అందించిన అర్థం మాత్రం అనంతం. చలం అనుకుంటా.. ఒక చోట రాస్తాడు "ఈ లోకంలో -నందంగా ఉండగలిగిన వాళ్ళు.. ఇద్దరే మహా ఋషులూ, పిచ్చి వాళ్ళూ..". మహా ఋషుల మనసు పూర్తిగా పరిణితి చెంది ఉంటుంది, పిచ్చి వాడేమో దేన్నీ పట్టించు కోడు. మనసుండీ అంతో ఇంతో -లోచించే మనిషికి సుఖం లేకపోవడమనేది చాల సమయాల్లో ఎదురౌతుంది.

"ఒకరికిస్తే మరలి రాదు
ఓడి పోతే మరిచి పోదు
గాయమైతే మాసి పోదు
విరిగిపోతే అతుకు పడదు.."

మనసుకున్న కొన్ని బలహీనతల్నీ, బలమైన గుణాల్నీ కూడా, మరోసారి -త్రేయ మాత్రమే వ్రాయగలడు.

"ఊహల ఉయ్యాలవే మనసా
మాయల దయ్యానివే..
లేనిది కోరేవు
ఉన్నది వదిలేవు
ఒక పొరబాటుకు
యుగములు పొగిలేవు.."

ఒక పొరబాటుకు యుగాలు బాధ పడడం అనే ప్రయోగం - అలోచనల పరంపరకి నాందిగా లేదూ..?

"వయసు కోతి వంటిదీ
మనసు కొమ్మ వంటిదీ
ఊపేసి పోతుందీ మొదటిది
- ఊపు మరువనంటుందీ రెండవది.."

"వయసు - మనసు = కోతీ - కొమ్మా" ఇంత సులభమైన పోలికతో, జ్ఞాపకాల వలల్ని విసిరేయడం.. -త్రేయ పదప్రయోగానికిదొక మచ్చుతునక..!

"వలచుట తెలిసిన నా మనసునకు
మరచుట మాత్రమూ తెలియనిదా?
మనసిచ్చినదే నిజమైతే
మన్నించుటయే ఋజువు కదా.."

ప్రేమించి విఫలమైనంత మాత్రాన ఎదుటి మనిషిని ద్వేషించాల్సిన అవసరం కానీ, జీవితాన్ని అసహ్యించుకోవాల్సిన అవసరం కానీ లేదనే ఈ మాటలు -త్రేయ కలాన్నుంచీ జాలువారిన -ణిముత్యాలు.

"కళ్ళు కలిసినాక వెళ్ళలేవు
వెళ్ళినా మూన్నాళ్ళు ఉండలేవు
మనసు మనసు తెలిసినాక మారలేవు
మారినా మనిషిగా బ్రతకలేవు.."

ప్రేమలో పడుతున్న వాళ్ళకీ, ప్రేమలో పడబోయే వాళ్ళకీ ఇదో హెచ్చరికా, ముందు జాగ్రత్తా..!

"తలుపుమూసిన తలవాకిటనే
పగలూరేయీ నిలుచున్నా
పిలిచి పిలిచీ బదులేరాకా
అలసి తిరిగి వెళుతున్నా..
నా దాహం తీరనిదీ
నీ హృదయం కదలనిదీ..
నేనొక ప్రేమ పిపాసినీ..నీవొక -శ్రమ వాసివీ.."

సఫలం కాని ప్రేమనీ, చిగురించని వలపునీ ఇంత సున్నితమైన పదాలతో, చిత్రీకరించడంలో ఆత్రేయ అసామాన్యుడు..!

"బుద్ధికి హృదయం లేక
హృదయానికి బుద్ధే రాక
నరుడే ఈ నరలోకాన్నీ
నరకం చేశాడూ.."

హృదయానికి స్పందనతో బాటు, ఆలోచించే గుణం కూడా వుండాలి. ఆలోచనా, స్పందనా ఒకదానికొకటి తోడు కాకపోతే - మనిషి తనని తాను శిక్షించుకోవడమే కాక, తన పరిసరాల్ని సైతం 'నరకం' చేస్తాడు. ఇదీ ఆత్రేయ పరిశీలనలో, విశ్లేషణలో వెలుగు చూసిన మరో ఆణి ముత్యం.

"కునుకు పడితె మనసు కాస్త కుదుట పడతదీ
కుదుట పడ్డ మనసు తీపి కలలు కంటదీ
కలలె మనకు మిగిలిపోవు కలిమి చివరకూ.."

విడిపోయిన మనసుల మధ్యనున్న మూగబాధని ఇంతకంటే సున్నితంగా ఎవరైనా చెప్పగలరా.. ఆత్రేయ తప్ప!

తెలుగు సినిమా పాటల్లో మనసు విశ్లేషణని చర్చించుకొనేప్పుడు గుర్తుకు తెచ్చుకోదగ్గ మరి కొన్ని పాటలు..

"మనసనేదే లేని నాడు
మనిషికేదీ వెలా?
మమతనేదే లేని నాడూ
మనసు కాదది శిలా..!"

మనిషికి మనసుండడం ఎంత ముఖ్యమో, మనసుకి మమతుండడం అంత కంటే ముఖ్యం. రాజశ్రీ కలం నుంచీ రాలిన ఓ ఆణి ముత్యం ఈ చరణం.

"మనసున మనసై
బ్రతుకున బ్రతుకై
తోడొకరుండిన
అదే భాగ్యమూ.. అదే స్వర్గమూ.."

మెటీరియలిస్టిక్ విలువలతో మనిషికీ మనిషికీ మధ్య అనుబంధాలు తరిగి, దూరాలు పెరుగుతున్న ఈ రోజుల్లో కూడా నిత్య నూతన సందేశాన్నిస్తుందీ శ్రీశ్రీ గీతం. " నీ వెంట నేనున్నానన్న.." విశ్వాసం ఎవరికైనా కొండంత బలాన్నిస్తుంది. విప్లవాన్ని శ్వాసించిన శ్రీశ్రీ సైతం మనసు విలువని వర్ణించిన ఈ పల్లవి అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ నిత్య నూతనం..!



# నటన

– కె. వి. ఎస్. రామారావు

ఇంటిమీద అప్పుచేసి ఇంటర్నెట్ స్టాక్ లు కొన్నవాడిలా వెలవెలబోతున్న మొహంతో కొండమీంచి సముద్రంలోకి దూకేస్తున్నాడు సూర్యుడు.

ఇంటికొస్తూ - దృశ్యం చూస్తోన్న శ్యాంకుమార్ మనసులో కూడా అలాటి -లోచనలే గజిబిజిగా గంతులేస్తున్నయ్.



-రేళ్ళుగా కూడబెట్టిందంతా -ర్నెలల్లో హరించుకుపోయింది, స్టాక్ మార్కెట్ చావు దెబ్బతో. డబ్బుతో పాటే రోజురోజుకీ పెరుగుతూ వచ్చిన ధీమా కూడా ఎయిడ్స్ రోగిలా ఎండి ఈ మధ్యనే పూర్తిగా బాల్చీ తన్నేసింది. ఎవర్తోనన్నా కళ్ళలోకి చూసి మాట్టాడాలంటే గుండెల్లోంచి వొణుకు పుట్టుకొస్తోంది. ‘‘బిన్ లాడిన్ అనుచరుడివి కదా నువ్వు!’’ అని ఎవరైనా గట్టిగా దబాయిస్తే కిక్కురుమనకుండా ఒప్పేసుకునే పిరికితనం -వహించిందతన్ని. ‘‘ఎవరికేది ప్రాప్తమో వాళ్ళకదే దక్కుతుంది’’ అనేది నిత్యపారాయణగా మారింది, భగ్గుమనే మనసు మీద నీళ్ళు పోయటానికి.

ఎన్నో వేల కదలని క్షణాల నరకయాతన తరవాత, వందలు పెట్టి కొన్న స్టాక్ లన్నీ ఒకట్లలోకి, సున్నాల్లోకి కృశించాక, ఏడంకెల చరాస్తులు మూడంకెల్లోకి ముడుచుకున్నాక, మిణుకుమిణుకుమన్న -శ పూర్తిగా కొండెక్కిపోయింది. ‘‘ఇంతకన్నా నరకం నయంగా ఉండితీరాలి’’ అనిపిస్తోంది.

ఇంట్లో ఇందిరతో కూడా నిజం చెప్పుకోలేని దౌర్భాగ్యస్థితి! ‘‘మార్కెట్ టాప్ లో ఉన్నప్పుడే మన స్టాక్ లన్నీ అమ్మేశాలే!’’ అని బింకంగా చెప్పిన అబద్ధం యిప్పుడు గొంతు పట్టుకుంటోంది.

ఈ భీభత్సం చాలదన్నట్టు - రెండేళ్ళుగా కుక్క చాకిరీ చేస్తూ స్వర్గానికి వేసుకున్న నిచ్చెన్లు యిందాకే ముక్కలుగా విరిగిపోయినయ్. బిలియన్ల వాల్యుయేషన్ వస్తుందనుకున్న కంపెనీ కాస్తా కొత్త రౌండుకు ఇన్వెస్టర్లు దొరక్క మూతబడింది. - ఉప్పెనలో అంతా కొట్టుకుపోయారు - శ్యాంకుమార్ తో సహా!

ఇప్పుడున్న పరిస్థితుల్లో - తనకున్న క్వాలిఫికేషన్లతో - మరో జాబ్ దొరకటం కల్ల.

ఇలాటప్పుడు ఏ మొహంతో ఇంటికెళ్ళటం? ఏ నోటితో ఫ్రెండ్స్ కి చెప్పటం? ఇండియాలో ఈవిషయం తెలిస్తే ఇంకేమన్నా ఉందా?

ఇదంతా తెలిస్తే ఇందిర ఏమంటుంది? పెళ్ళై సరిగ్గా మూడేళ్ళు కాలేదు. కేవలం తను అమెరికాలో వున్నానన్న ఒక్క కారణం వల్ల తప్ప ఎంత తపస్సు చేసినా తనలాటి వాడికి ఇందిర లాటి అందగత్తె దొరికేదా? మరిప్పుడిలా డబ్బుతో పాటు జాబ్ కూడా పోగొట్టుకున్నట్టు తెలిస్తే ఏమంటుంది? పోనీ చెప్పకుండా ఉందామంటే తన కంపెనీ నిండా తెలుగువాళ్ళే. ఎవరో ఒకరు పనిగట్టుకునైనా ఏదో విధంగా చెప్పకమానరు.

ఇందిర జాబ్ కూడా ఈమధ్యనే పోయింది. ఇప్పుడింక ఇల్లు గడవటం ఎలాగ?

దిక్కూదరీ తోచని -లోచనలు. బుర్ర గిర్రున తిరుగుతోంది. అలవాటుగా ఇంటికే దారి తీసింది కారు. గరాజ్ లో దిగాక గాని గుర్తుకి రాలేదు ఇందిరతో ఈవిషయం ఎలా చెప్పాలనేది అప్పటిదాకా -లోచించలేదని! బిక్కుబిక్కుమంటూ అదురుతోన్న గుండెల్తో లోపలికి అడుగుపెట్టాడు, యింకేం చెయ్యాలో అర్థం కాక.

పరిగెత్తుకుంటూ అతనికి ఎదురొచ్చింది ఇందిర. అనుకోకుండానే -మెను దగ్గరకు హత్తుకున్నాడతను. ఇందిర కూడ అతన్ని కౌగిలించుకుని జుత్తు నిమురుతూ అన్నది - "ఏమీ బాధపడకు శ్యాం, జాబ్స్ దేముంది, వస్తయ్, పోతయ్, మళ్ళీ వస్తయ్ . వాటి గురించి మనసు పాడుచేసుకుంటే ఎలా? దా. గబగబా డిన్నర్ చేసి బయటికెళ్ళి ఏదన్నా సిన్మా చూసొద్దాం."

ఒక్కసారిగా గుండెల్లోని బాధంతా గట్టు తెంచుకుని బయటికొచ్చింది శ్యాంకి. కళ్ళలోంచి వరదలుగా కారింది. ఎక్కిళ్ళు పెడుతూ భోరుమని ఏడ్చేశాడు -మె బుజాన తల -నించి.

చేత్తో అతని కళ్ళు తుడుస్తూ బెడ్ రూం లోకి తీసుకెళ్ళి బెడ్ మీద పడుకోబెట్టిందతన్ని. "కాసేపు రెస్ట్ తీసుకో, హాయిగా ఉంటుంది. ఇక దాన్ని గురించి -లోచించకు" "కాదు, కాదు. జాబ్ పోవటమే కాదు.. ఇన్నాళ్ళూ నీకు చెప్పలేదు గాని బ్యాంకులో ఇప్పుడున్నది అంతా కలిపి వెయ్యిడాలర్లే. మిగిలిందంతా స్టాక్ మార్కెట్లో పోయింది. నేనో దౌర్భాగ్యుణ్ణి. స్టుపిడ్ ఫెలోని. ఫూల్ ని. రాస్కెల్ ని... నన్ను క్షమించు..." విపరీతమైన ఎక్కిళ్ళ మధ్య బయటికొచ్చిన మాటల సారాంశం ఇది. "ఐనా గాని ఏడిస్తే పోయినవి తిరిగిరావు కదా! ఏం చెయ్యాలో తర్వాత తాపీగా -లోచిద్దాం. ముందు కాసేపు పడుకో. ఈలోగా డిన్నర్ రెడీ చేస్తా. మూవీ కెళ్దాం."

మగతగా పడుకున్నాడు శ్యాం. ఇందిర ప్రవర్తన కొత్తగా, వింతగా ఉంది. తన జాబ్ పోయినట్టు అప్పుడే ఎవరు చెప్పారో! కళ్ళు మూసుకుంటే ఏవేవో భయంకరదృశ్యాలు కళ్ళముందు కనపడుతున్నయ్. తనకు ఐదేళ్ళప్పుడు తాతయ్య చనిపోయిన దృశ్యం - అదే తను చూసిన తొలిచావు. కాలేజి రోజుల్లో ఓసారి సముద్రంలో యీదబోయి తను దాదాపుగా చావబోయిన సన్నివేశం... మరోసారి వేసవి సెలవల్లో ఊరు బయట కొండెక్కుతూ కాలుజారి పెద్దబండ మీద పడబోతూ స్నేహితుడి కాలు పట్టుకు వేలాడిన సంఘటన.. దృశ్యాలన్నీ కలగాపులగమై పోయి అలుక్కుపోయి ఒకటిగా కలిసిపోయి.. నిద్రపట్టేసింది.

- మిగిలిన రోజెలా గడిచిందో తెలీదతనికి. ఇందిరే ఎక్కడెక్కడికో తీసుకెళ్ళింది, ఏవేవో చేయించింది. కలలో ఉన్న జాంబీ లాగా చెప్పినవన్నీ కిక్కురుమనకుండా చేశాడు. ఏదో సినిమా కూడా చూసినట్టున్నాడు.

మర్నాడు శనివారం - -చారం ప్రకారం ఉద్యోగాల్ని ఊడబీకేది శుక్రవారం నాడు కదా! పదకొండుకి నిద్ర లేచాడు శ్యాం. తల ఇంకా దిమ్ముగానే ఉంది గాని మెదడు ఇప్పుడిప్పుడే కాస్త -లోచించటం మొదలెట్టింది. ఐతే మొదటగా వచ్చిన -లోచనలు అంత -రోగ్యవంతమైనవి కావు. వాటి వెనకనే బోలెడు ప్రశ్నలు పుట్టుకొచ్చినయ్ - మళ్ళీ ఇప్పట్లో ఎక్కడైనా జాబ్ దొరుకుతుందా? అందుకు వేట ఎక్కడ, ఎలా మొదలెట్టాలి? హెల్ప్ చేసే వాళ్ళెవరన్నా ఉన్నారా? ఉన్న డబ్బు ఎక్కువ రోజులు రాదు, చివరి పేచెక్ ని కలుపుకున్నా గాని. ఈ పరిస్థితుల్లో ఇక్కడ ఉండటం మంచిదా లేదా కొన్నాళ్ళపాటు ఇండియా వెళ్ళి ఉంటే బాగుంటుందా? లెక్కలేనన్ని ప్రశ్నలు. సరైన సమాధానాలే కనపట్టం లేదు.

లంచ్కి దోసెలు చేసింది ఇందిర. వాటితో సాంబారు కూడా. ఈ గోల లేకుండా ఉంటే కొంతమంది ఫ్రెండ్స్ని రమ్మని పిలవాలనుకుంది ఇందిర. అందుకు రెడీ చేసి ఉంచినవే ఈ దోసెపిండీ, సాంబారూను. తింటూండగా అడిగిందతన్ని - "ఇక చెప్పుడు చెప్పు విషయం అంతా. బ్యాంక్ లో ఎక్కువ డబ్బులు లేవని నిన్ననేదో అన్నట్టు గుర్తు." ఒక్కసారిగా

విలవిల్లాడాడు శ్యాం. పీడకల మళ్ళీ మొదలౌతోంది. చెప్పుకోలేని బాధ మూలుగ్గా ముసుగేసుకుని బయటికొచ్చింది.

“అవును. ఇన్నాళ్ళూ నీకు చెప్పాలంటే భయవేసి చెప్పలేదు. స్టాక్ మార్కెట్ లో పెట్టిందంతా పోయింది. ఇప్పుడున్న పరిస్థితిలో వాటిని అమ్మితే ఏమీ రాదు” తలదించుకుని సాంబార్ ని కెలుకుతూ అన్నాడు.

“స్టాక్ లన్నీ కేష్ ఎకౌంట్ లోనే ఉన్నాయని చెప్పావు కదా, అదైనా నిజమా కాదా?”

“కాదు. -రేళ్ల క్రితం దాన్ని మార్జిన్ ఎకౌంట్ గా మార్చాను.”

“ఐతే మొత్తం ఎంత పోయింది?”

“ఉన్నదంతా పోయినట్టే”

“ఒకప్పుడు స్టాక్ పోర్ట్ ఫోలియో వాల్యూ మిలియన్ పైగా ఉందన్నావ్ కదూ! అదీ నీ అబద్ధాల్లో ఒకటా?”

“కాదు, కాదు. మార్కెట్ బాగా హైలో ఉన్నప్పుడు నిజంగానే మిలియన్ దాటింది.”

“అందులో మన ఒరిజినల్ ఇన్వెస్ట్మెంట్ బయటికి తీసి మనీ మార్కెట్లో పెట్టమని ఎన్నో సార్లు చెప్పాను కదా! అలా చెయ్యలేదన్న మాట!” మౌనమే అతని సమాధానం.

“మూడేళ్ళ నుంచి ఇద్దరం కలిసి సంపాయించి సేవ్ చేసింది కనీసం రెండు లక్షలు ఉంటుంది. ఇక అంతకు ముందు మూడేళ్ళలో నువ్వు సేవ్ చేసింది మరో లక్ష అనుకుంటే మొత్తం మూడు లక్షల డాలర్ల సొంత డబ్బు పోయిందన్న మాట. ఇంత డబ్బు పోతున్నప్పుడు ఒక్కసారైనా ఐడియా రాలేదా ఒరిజినల్ ఇన్వెస్ట్మెంట్ బయటికి తీసుకోవాలని?”

“ఎక్కడ చూసినా, ఎవరితో మాట్టాడినా స్టాక్ మార్కెట్ లో ఎలా సంపాయించాలో సలహా ఇచ్చే వాళ్ళే కదా! -ఫీసులో గాని, పార్టీల్లో గాని, ఎవడితోనన్నా ఫోన్‌లో మాట్టాడినా గాని, ప్రతివాడూ స్టాకుల్లో రోజుకి ఎంతెంత సంపాయిస్తున్నాడో చెప్పి ఊదరగొట్టేస్తుంటే చూస్తూ చూస్తూ బయటికి తియ్య బుద్ధి కాలేదు. దానికి తోడు ప్రతి తలమాసిన వాడూ వాడి స్టాక్ -ప్షన్ల వ్యాల్యూ ఐదు మిలియన్లు, పది మిలియన్లని చెవి కింద జోరీగ లాగా హోరెత్తిస్తుంటే తట్టుకుని నిలబట్టం ఎవరి వల్లౌతుంది?..” ఇందిర కూడా తనతో పోటీగా ఓ చిన్న ఎకౌంట్ ఓపెన్ చేసి దాన్లో పెట్టిన ముప్ఫైవేల డాలర్లూ పోగొట్టిందన్న విషయం గుర్తు చేసేంత తిక్క వొచ్చినా అతి కష్టం మీద తమాయించుకున్నాడు.

“ఇంత జరుగుతున్నా నాకు ఒక్కసారి కూడా నిజం చెప్పలేదు నువ్వు”- -మె గొంతులో స్పష్టంగా వినిపించిన కోపానికి, విసుక్కి బిక్క చచ్చిపోయాడు శ్యాం.

“పొరపాటైపోయింది, మళ్ళీ ఎప్పుడూ నీకు అబద్ధం చెప్పను.” అతని వంక సూటిగా చూసింది ఇందిర.

“ఇక నుంచి రూల్స్ మారబోతున్నయ్. ఈ యింట్లో డబ్బు విషయాలన్నీ నేను చూడబోతున్నా. బిల్స్ పే చెయ్యటం దగ్గర్నుంచి అన్ని విషయాలు నేనే చూసుకుంటా. చెక్ రాయాలన్నా, క్రెడిట్ కార్డ్ ఉపయోగించాలన్నా నన్నడక్కుండా చెయ్యటానికి లేదు. సరేనా?”

బుద్ధిగా తలూపాడు శ్యాం.

“ఊరికే తలూపితే చాలదు. ఇది చాలా సీరియస్ వ్యవహారం. నీకేదో పెద్ద తెలుసునని చెప్పి నేను పట్టించుకోకపోతే మిలియన్ డాలర్ల పైగా తగలేశావ్ నువ్వు. నీకిచ్చిన ఛాన్స్ ఐపోయింది. ఇక ముందెప్పుడూ డబ్బు విషయంలో నిన్ను నమ్మేది లేదు. ఈ నిర్ణయానికి కట్టుబట్టంలో నీకే మాత్రం అనుమానం ఉన్నా సరే, యిప్పుడే చెప్పెయ్యి.”

“లేదు, లేదు. ఏ మాత్రం అనుమానం లేదు. నువ్వు చెప్పినట్టే చేస్తా.”

“తరవాత మళ్ళీ మాట తప్పావంటే మాత్రం మర్యాద దక్కదు. అప్పుడు నేనేం చేస్తానో నాకే తెలీదు.”

“తప్పను, తప్పను. మా అమ్మ మీద ఒట్టేసి చెప్పమంటావా?”

“ఒట్లెందుకులే! ఇదంతా రికార్డ్ చేసి ఉంచుతున్నాగా!”

“సరే ఐతే. మరైతే ఇప్పుడు మనిద్దరికీ జాబ్స్ లేవు కదా, డబ్బెక్కణ్ణుంచొస్తుంది?”

“అంతా పోగొట్టి ఇప్పుడు ఏడుపు మొహంతో నన్నడిగితే నా దగ్గర రెడీ మేడ్ సొల్యూషన్ ఉంటుందా ఏమిటి? ఏదో -లోచిస్తాలే. రాత్రికి మధు వాళ్ళింట్లో పార్టీ ఉంది కదా, అక్కడ ఉపయోగపడే విషయాలు ఏవన్నా తెలియొచ్చు.”

“నేను గూడా కనుక్కుంటా, ఎవరన్నా హెల్ప్ చేస్తారేమో.”

“వొద్దొద్దు. కావాలంటే జాబ్స్ గురించి మాట్టాడు గాని స్టాకుల్లో డబ్బులు పోయిన విషయం మాత్రం ఎవరికీ చెప్పొద్దు. - సంగతి ఎవర్తోనన్నా అన్నావంటే ఊరుకునేది లేదు.”

“అలాగలాగే. ఒట్టు, ఎవరితోటీ అనను.”

నవ్వేసింది ఇందిర.

వాళ్ళు వెళ్ళేసరికి శివరాం వాళ్ళ ఇల్లు హడావుడిగా ఉంది. శ్రీను, మాధవ్, సుధాకర్ వాళ్ళు అప్పటికే వచ్చేశారు. శివరాం భార్య మధు యథాప్రకారంగా గలగలా మాట్టాడేస్తూ అటూయిటూ తిరుగుతోంది. అందరూ బీర్ బల్బులై నిలబడి మాట్టాడుకుంటున్నారు. ఓ టేబుల్ మీద నట్స్, చిప్స్, పకోడీలు ఉన్నయ్.

-ఫ్ఘనిస్తాన్ లో బాంబుల గురించీ అమెరికాలో యాంత్రాక్స్ గురించీ గబగబా కొంచెం సేపు మాట్టాడేసుకున్నాక అందరూ ఎదురుచూస్తున్న విషయం రానే వచ్చింది.

“ఈ ఎకానమీ యింకా ఎంతకాలం ఇలా ఉంటుందో తెలీటం లేదు గాని కంపెనీలు మాత్రం లెఫ్ట్ అండ్ రైట్ మూతబడిపోతున్నయ్” అన్నాడు అప్పుడే వచ్చిన రమేష్.

అప్పటికే శ్యాం కంపెనీ సంగతి తెలిసిన మిగిలిన వాళ్ళంతా ఒక్కసారిగా నిశ్శబ్దం ఐపోయి తలలు దించుకుని కొనచూపుల్తో శ్యాం వంక, రమేష్ వంక చూస్తూ నిలబడిపోయారు. ఇంతలో ఇందిర కల్పించుకోకపోతే అలా ఎంతసేపు ఉండేవాళ్ళో!

“నిజమేనండీ, మరీ అన్యాయంగా ఉంది. నిన్ననే శ్యాం వాళ్ళ కంపెనీ కూడా మూసేశారు. ఏదో ఇదివరకు సేవ్ చేసుకున్న మనీ ఉంది గనక మనలాటి వాళ్ళకి ఫర్లేదు గాని అలా సేవ్ చేసుకోకుండా ఏ స్టాక్ మార్కెట్ లోనో పెట్టిన వాళ్ళ పరిస్థితి ఏం కావాలో?” అంది ఏ మాత్రం తొణక్కుండా.
“ఔనౌను, ఈస్ట్ కోస్ట్‌లో ఉండే మా కజిన్ వాళ్ళొకళ్ళు యీ మధ్యనే ఇండియా తిరిగెళ్ళారు. ఇక్కడ ఒక నెలకయ్యే ఖర్చుతో అక్కడ ఒక యేడాది గడపొచ్చు కదా!” అన్నాడు శ్రీను కళ్ళు మూసుకుని ఏదో -లోచిస్తూ.
“నాకు తెలిసిన వాళ్ళు చాలా మంది స్టాక్ మార్కెట్ లో బాగా దెబ్బ తిన్నార్లే. ఐనా మరీ అత్యాశకి పోయి ఉన్నదంతా స్టాకుల్లో పెట్టటం ఎందుకూ? ఇప్పుడు అదంతా పోయిందని ఏడవటం ఎందుకు? -జ్ఞానం ముందే ఉండాలి” -వేశంగా అన్నాడు శ్యాం, భార్య మాటల్తో ఉత్సాహం పుంజుకుంటూ.

“మార్కెట్ పడుతుంది, పడుతుంది అని అంతా అన్నవాళ్ళే గాని నిజంగా అది పడుతున్నప్పుడు మాత్రం చాలా కొద్ది మందే ముందుగా బయటపడింది. చేతులూ, కాళ్ళూ కాల్చుకున్న వాళ్ళే చాలా ఎక్కువ” అన్నాడు సుధాకర్ సాలోచనగా.
“నా కళ్ళకి ఇక్కడ అందరికీ కాళ్ళూ చేతులూ బాగానే ఉన్నట్టు కనపడుతున్నయ్” అన్నాడు మాధవ్ వాతావరణాన్ని కొంత తేలిక పరుస్తూ.
అంతా నవ్వేశారు. “నిజమే, నిజమే. మన టీంలో ఎవరూ పెద్దగా దెబ్బ తిన్నట్టు లేరు” అన్నాడు రమేష్ .

“ఏమో బాబూ, ఏనాడైతే యాహూ రొండొందల నించి ఒక్కసారిగా నూట యాభైకి పడిపోయిందో అప్పుడే నాకు గట్టిగా అనిపించింది ఈ మార్కెట్ ఇంక కిందికే గాని పైకి పోయేది కాదని. వెంటనే స్టాక్సన్నీ లిక్విడేట్ చేసి బయటికొచ్చేశా!” అన్నాడు శ్యాం తన పాత్రని అద్భుతంగా పోషిస్తూ.

“శ్యాం, రెణ్ణెళ్ళ నాడు నీ యాహూ స్టాక్ అంతా ఇంకా అలాగే ఉందని చెప్పావు గదా?” అనడిగాడు శ్రీను అమాయకంగా.

గొంతులో హఠాత్తుగా పడ్డ పచ్చి వెలక్కాయని మింగటానికి శ్యాం తిప్పలు పడుతుంటే వెంటనే అతన్ని రక్షించటానికి ఇందిర రంగం లోకి దూకేసింది.

“అది కాదు శీనూ, ఏదో మన ఫ్రెండ్స్ మధ్యన మనం నిజం చెప్పుకోవచ్చు గాని బయటివాళ్ళు ఉన్నప్పుడు మాత్రం అందర్లాగే మనకీ స్టాక్ మార్కెట్ లో బాగా లాసొచ్చినట్టు యాక్ట్ చేస్తానన్నాడు శ్యాం. అదీ నిజమే కదా, లేకపోతే మళ్ళీ లేనిపోని జెలసీలు” అంది అతన్తో నచ్చజెబుతున్నట్టుగా.
“- రోజు కూడా బయటివాళ్ళు ఎవరూ లేరనుకుంటానే” అని పట్టువదలని విక్రమార్కుడిలా లాగబోతున్న శ్రీను మాటల్ని మొదల్లోనే తుంచేస్తూ మధు అందుకుంది -

“ఇందూ, నువ్వు నమ్మవు గాని నాకూ అదే ఐడియా వచ్చింది తెలుసా? - మాటే శివాతో అంటే అతనేదో హరిశ్చంద్రుడికి అన్నైనట్టు, చూస్తా చూస్తా అంత అబద్ధం చెప్పటం నా వల్ల కాదు పొమ్మన్నాడు. అడిగిన వాళ్ళకీ అడగని వాళ్ళకీ ఒకటే చెప్పటం, మాకు స్టాకుల్లో -రొందల వేలు వొచ్చినయ్యని. ఒక పక్కన ఉన్నయ్యన్నీ పొయ్యి వాళ్ళు ఏడుస్తుంటే మధ్యలో ఇదెక్కడ గోలని నేను ఎంత చెప్పినా వినడే!” అంది మధు కూడా ఇందిర శృతిలోనే పాడుతూ.

భార్య దగ్గరున్నప్పుడు భాషని అతి పొదుపుగా వాడే శివరాం ఎవరో గొంతు పట్టుకున్నట్టు ఏవో శబ్దాలు చేశాడు, ఎవరూ పట్టించుకోక పోయినా.

అంతా తలా కాసేపు అలా మనసులు విప్పి చెప్పుకున్నారు స్టాక్ మార్కెట్ లో ఒక్కొకరు ఎంత సంపాయించి, మార్కెట్ పడటం మొదలు కాగానే ఎలా బయటికొచ్చేసిందీను. ఇప్పుడున్న బేర్ మార్కెట్ లో నైనా సరే కాస్త జాగ్రత్తగా ఉంటే చాలు సంపాయించటం ఎంత తేలికో కథలు కథలుగా వివరించుకున్నారు. - తరవాత ఒక చిన్న పోటీ పెట్టుకున్నారు - ఒకే ఒక్కరోజులో ఎవరెవరు ఎంత సంపాయించారో, అందర్లోకి ఎవరు ఎక్కువ సంపాయించారోనని. దాన్లో కూడా శ్యామే గెలిచాడు - యాభై ఇంటెల్ కాల్స్ ఒక్కొకటీ రెండు డాలర్లకి కొని పదికి అమ్మి ఒక్కరోజులో నలభై వేలు సంపాయించాడు (ట)!

అక్కణ్ణుంచి స్టాక్ మార్కెట్ లో పోగొట్టుకున్న వాళ్ళ మీదికి మళ్ళినయ్ మాటలు. పదేళ్ళపాటు చచ్చీచెడీ దాచిన సేవింగ్స్ అన్నీ డాక్టర్ కూప్ డాట్ కాం లో పెట్టి పోగొట్టుకున్న వాళ్ళని గురించి ఒకరు చెప్తే, ఇంటిమీద సెకండ్ మార్ట్ గేజ్ తీసుకుని - డబ్బు కూడ మార్కెట్ లో పోగొట్టుకున్న వాళ్ళ గురించి మరొకరు చెప్పారు. క్రెడిట్ కార్డ్ మీద అప్పుచేసి తెచ్చిన యాభై వేలూ ఇంటర్ నెట్ స్టాక్ ల మీద వొదిలించుకున్న వాళ్ళ కథ ఒకరు వినిపిస్తే పెన్షన్ ప్లాన్ నుంచి లక్ష

డాలర్లు విత్ డ్రా చేసి మార్జిన్ మీద ఇంకా అంత అప్పుచేసి టెక్ స్టాకుల్లో అదీ ఇదీ అంతా కలిపి పోగొట్టుకున్న వాళ్ళ గురించి మరొకరు అభినయించి చూపించారు.

నవ్వుల్తో, కేరింతల్తో నిండిపోయింది వాతావరణం అంతా.

“హబ్బ, హబ్బ, నవ్వలేక చస్తున్నా” పొట్ట పట్టుకుంటూ అన్నాడు శ్రీను, కన్నీళ్ళొచ్చేలా నవ్వుతూ. అంతలోనే ఎందుకో హఠాత్తుగా - నవ్వు కాస్తా ఎక్కిళ్ళ లోకి తర్జుమా అయింది.
“ఇంకో బీర్ తాగు” సలహా ఇచ్చారెవరో.
చూస్తుండగానే ఎక్కిళ్ళకి ఏడుపు కూడా జతయ్యింది.
అతనికి ఏవైందో ఎవరికీ స్పష్టంగా అర్థం కాలేదు.

ఎలాగో గొంతు పెగుల్చుకుని మాట్లాడాడు శ్రీను - “ఇంక యీ యాక్టింగ్ నా వల్ల కాదు ... నిజం చెప్తున్నా వినండి.. ఈ దేశానికి వొచ్చిందగ్గర్నుంచి సేవ్ చేసిందంతా స్టాక్ మార్కెట్ దెబ్బతో కొట్టుకుపోయింది. బోలెడంత తీసుకుని ఇండియాకి తిరిగెళ్ళి దర్జాగా లైఫ్ గడపొచ్చని ఇక్కడ తిండి కూడా సరిగా తినకుండా దాచిన డబ్బది. బ్యాంకులో ఇప్పుడెంతుందో తెల్సా? పదిహేనొందలు! బోడి పదిహేనొందలు! ఈ ఉన్న ఉద్యోగం కూడా ఎన్నాళ్ళుంటదో తెలీదు. రోజూ నిద్రపట్టటం లేదు. పీడ కలల్తో చస్తున్నా. ఇక్కడ తిండి దొరక్క ఇండియాకి పోయినట్టూ, అక్కడందరూ పురుక్కిుంద చూసి ఇంట్లోంచి బయటికి నెట్టినట్టు - ఏవేవో పిచ్చి పిచ్చి -లోచనలు. సూయిసైడ్ చేసుకుందావా అని కూడా అనిపిస్తుంది అప్పుడప్పుడు!” బావురుమన్నాడు శ్రీను.

అంతలోనే కొంతవరకు సంభాళించుకుని ఏడుపునవ్వుతో అన్నాడు - “సారీరా, నన్ను క్షమించండి. ఎవరికో ఒకరికి చెప్పుకోకపోతే పిచ్చెక్కేట్టుంది. కాని, ఇంకెవరికీ ఈవిషయం చెప్పకండిరా!” దీనంగా ఉన్నాయతని మాటలు. అంతా బిక్క చచ్చిపోయి జాలిగా అతని వంకే చూస్తున్నారు. మరో మూల కొంత తృప్తి కూడ.

“ఇంకా నయం, నా సంగతి కూడ చెప్పాను కాదు” మనసులోనే అనుకుని -నందించాడు శ్యాం.

మిగిలిన వాళ్ళు కూడా అందరూ అదే స్థితిలో ఉన్నారు.

**డా.కె.వి.ఎస్. రామారావు:** *ప్రస్తుత నివాసం -స్టిన్, టెక్సస్‌లో. సాహిత్యం, ముఖ్యంగా సంప్రదాయ కావ్యాలు చదవటం, “ఈమాట” వెబ్ పత్రిక నడపటం, ఎప్పుడన్నా కథలూ కవితలూ రాయటం. సాహిత్యవిమర్శ అభిమాన వస్తువు.*

# భరత ధాత్రి వందనం

- రామభద్ర డొక్కా

భరతధాత్రి వందనం,
మాతృమూర్తి వందనం,
మరల మరల నిను తలవగ
మనసు పూల నందనం..
—— భరత ధాత్రి ——

తన్ను మరచి, తనువు వంచి,
ప్రవాసాన నివసించి,
తవనామము పలవరించు,
తనయుని మదినలరించే.
—— భరత ధాత్రి ——

పాశాలను ప్రక్కన బెట్టి,
దేశాంతరసీమ మెట్టి,
నిముసమైన నినుమరవని,
నీ ప్రియపుత్రులు మ్రొక్కే..
—— భరత ధాత్రి ——

ఉన్నత శిఖరాలనెక్కి,
జయపతాక నెగురవేసి,
సకల జగము మెచ్చుకొనే,
సాంకేతిక కీవిదెచ్చి..
—— భరత ధాత్రి ——

శాంత్యహింసలు చిందే,
యాదర్శపు ప్రగతి గీతి
ప్రపంచాన ప్రవచించి,
పలువురిచే పలికించే.
—— భరత ధాత్రి ——

భరతధాత్రి వందనం,
మాతృమూర్తి వందనం,
మరల మరల నిను తలవగ
మనసు పూల నందనం..
—— భరత ధాత్రి ——

# చెప్పగలిగారా, చూద్దాం! సాహిత్య ప్రహేళిక జవాబులు.

1. కొంపెల్ల జనార్దన రావు 2. తల్లావఝ్ఝుల శివ శంకర శాస్త్రి (మిగిలిన వారంతా కలం పేరుతో ప్రసిద్ధులు; జంధ్యాల పాపయ్య శాస్త్రి - కరుణశ్రీ, పెనుమర్తి విశ్వనాథ శాస్త్రి - అజంతా, భాగవతుల శంకర శాస్త్రి - -రుద్ర, రాచకొండ విశ్వనాథ శాస్త్రి - రావి శాస్త్రి) 3. రాధ, గోపాలం 4. బారిష్టరు పార్వతీశం 5. గజ్జెల మల్లారెడ్డి 6. పాల్కురికి సోమనాథుడు 7. విశ్వనాథ సత్యనారాయణ 8. కాళ్ళకూరి నారాయణరావు 9. గురజాడ అప్పారావు 10. విజయ విలాసం (చేమకూర వెంకట కవి రాసిన ఈ ప్రబంధం క్షీణ యుగంలో వచ్చింది. మిగిలినవన్నీ అష్ట దిగ్గజాలు రాసిన కావ్యాలు. మను చరిత్ర: అల్లసాని పెద్దన, పాండురంగ మహత్యం: తెనాలి రామలింగ కవి, కాళహస్తీశ్వర శతకం: ధూర్జటి, వసు చరిత్ర: రామరాజు భూషణుడు, పారిజాతాపహరణం: నంది తిమ్మన) 11. ముద్దు పళని 12. డాక్టరు కొమ్మూరి వేణుగోపాలరావు 13. పాలగుమ్మి పద్మరాజు 14. ఏనుగు లక్ష్మణ కవి 15. జలసూత్రం రుక్మిణీనాథ శస్త్రి (జరుక్‌శాస్త్రి) 16. గుర్రం జాషువా 17. మరో మొహంజొదారో- ఎన్ -ర్ నంది, ఎన్ జీ వో- -త్రేయ, నిజం- రావి శాస్త్రి, కీర్తిశేషులు- భమిడిపాటి రాధాకృష్ణ, చీమ కుట్టిన నాటకం- యండమూరి వీరేంద్రనాథ్ 18. నాటకాల్లో విదూషకుడు 19. బమ్మెర పోతన రాసిన భాగవతంలోని గజేంద్ర మోక్షంలోని పద్యమిది. 20. దేవులపల్లి కృష్ణశాస్త్రి 21. దేవరకొండ బాలగంగాధర తిలక్ 22. ప్రఖ్యాత -ఫ్రోఅమెరికన్ గాయకుడు, కవి. ‘ఓల్డ్ మ్యాన్ రివర్’, ‘మదర్లెస్ ఛైల్డు’ బాగా ప్రాచుర్యం పొందిన పాటలు. 1998లో ఇతని శత జయంతి జరిగింది. 23.‘రవల వెలుగుల గంగ రమ్మందిరా యెంకి శివమెత్తి తానాలు సేసిందిరా! కాశిదేవుని యుదుట గరవాన నిలిసింది - తల తడుముకుని తానె అబ్బిబ్బులైనాడు!’ గంగలో స్నానం చేసి యెంకి కాశి దేవుని (శివుని) యెదుట నిలబడగానే నా శిగలో ఉండాల్సిన గంగ నా యెదురుగా కనబడుతోందేమిటని తల తడుముకుని తబ్బిబ్బులైనాడని భావం. 24. కొడవటిగంటి కుటుంబరావు 25. దువ్వూరి రామిరెడ్డి (‘పాన శాల’)

# తెలుగునాట నాటకరంగం

- బి.వి. సుబ్బారావు

Once a flourishing art form in our homeland, the drama, now has become a mere shadow of its past glory. This art in its evolution over centuries shed its influence of other cultures, languages and of restricted story lines. The Telugu drama not only brought mythology and history to the common man but also grew in its scope to become a powerful medium to enlighten our society of the evils that plague it. It became not only an entertaining but also an educational art form through its powerful portrayal of socially important and thought provoking themes. This art form played a significant role in our cultural evolution. Though not prevalent today, we still see its influence on our modern dramas, which we call cinema. The Indian cinema owes its histrionics to these great drama artists of yore. In this elucidating article, the author gives us a historical perspective of this art and introduces to us some of the great artists of its glorious past.

తెలుగునాటక రచన, ప్రదర్శనలు ఎప్పుడు ప్రారంభమై ఎలా ఎదిగినవో పరిశీలిస్తే, మొదట్లో కనపడేవి సంస్కృతము నుండి తెలుగులోనికి అనువదించబడిన నాటకములు. అవికూడా ఒక ప్రక్రియ గా మాత్రమే ఉండేవి. తెలుగునాట మొట్టమొదట రంగ ప్రదర్శనకు నోచుకున్నది "యక్ష గానములు" ఇవి ఎక్కువగా మధుర నాయక రాజుల -స్థానము నుండి రంగరాజమ్మ, ముద్దుపళ్ళ నళిని లాంటి వారి ద్వారా వచ్చినవే! వీనిని కృష్ణా జిల్లా కూచిపూడి గ్రామమునకు చెందిన వారు (కూచిపూడి భాగోతులు అంటారు) వారిదైన ప్రత్యేక శైలిలో ప్రదర్శించేవారు.

తోలుబొమ్మలాటలు కూడా ప్రదర్శించేవారు. ఇప్పుడు అవి కనుమరుగైనవి. హైదరాబాదు శివారు గ్రామము శిల్పారామములో ఇప్పటికీ ప్రదర్శించ గలిగిన వారు ఉన్నారు.

తెలుగు నాటక రచన 19 వ శతాబ్దములో ప్రారంభమైనది. అన్నీ సంస్కృత ప్రభావిత భాషలో వ్రాయబడిన పౌరాణికాలే! అందులో ప్రధానమైనవి సత్య హరిశ్చంద్ర, నరకాసుర వధ, కనక తార, పాదుకా పట్టాభిషేకము, చిత్ర నళినీయం, భక్త రామదాసు, భక్త తుకారాం, ద్రౌపదీ వస్త్రాపహరణం, గయోపాఖ్యానము, సతీ సావిత్రి, శ్రీకృష్ణ తులాభారం, ముఖ్యమైనవి. ఇవి అన్నియూ రంగస్థల ప్రదర్శనకు నోచుకున్నవే! అయితే ఇప్పటికీ సజీవముగా నిలిచి యున్నవి సత్య హరిశ్చంద్ర, గయోపాఖ్యాయములు మాత్రమే!

పౌరాణిక నాటక రచనలో తిరుపతి వెంకట కవులది ప్రత్యేక స్థానము. గ్రాంథిక భాషాపరిధిని దాటకుండా, సామాన్యులకు కూడా అర్థమయ్యే రీతిలో చాలా సరళమైన తెలుగు పదాలతో కూర్చిన పద్యములతో మొత్తము మహాభారతమును నాటకములుగా రచించారు. అందు రంగస్థల ప్రదర్శనకు అనుగుణముగా ఉండుట వలన పాండవోద్యోగము, పాండవవిజయములను (కురుక్షేత్రం పేరుతో) తెలుగునాట అనేకమంది ప్రదర్శించారు. ఎవరి శైలి వారిది. తెలుగునాట ఇందులోని ఒకటి రెండు పద్యాయములైనా రాని తెలుగువాడులేడంటే -శ్చర్యము గాదు. తదుపరి పేరుకొనవలసినవి చారిత్రాత్మక నాటకాలు. ఖిల్జీ రాజ్యపతనము, రోషనార, బొబ్బిలి యుద్ధము, ప్రతాప రుద్రీయము, సారంగధర, ధరణి కోట యుద్ధము, గండి కోట పతనము లాంటివి ముఖ్యమైనవి. ఇందులో రోషనార -ంగ్లేయుల బహిష్కరణకు గురైంది. స్థానం, మాధవపెద్ది ముఖ్య పాత్ర ధారులుగా ప్రదర్శించేవారు. వీటన్నింటిలో బహుళ ప్రాచుర్యమును పొంది ఇప్పటికీ అక్కడక్కడా ప్రదర్శించబడుతున్నది ఒక్క బొబ్బిలి యుద్ధము మాత్రమే.

ఈ నాటకములను ప్రదర్శించేందుకు -నాడు ఎంతో సుప్రసిద్ధ నటులు ఉండేవారు. - తరం వారందరూ విద్యావంతులు. భాషాపరిజ్ఞానము కలవారు. నటనలో ప్రత్యేక స్థానము పొందినవారు. అనాడు స్త్రీ పాత్రలను కూడా పురుషులే పోషించేవారు. -ందులో స్థానం నరసింహారావు గారు సుప్రసిద్ధులు. అనాటి నటులలో ముఖ్యంగా పేరుకొన తగిన వారు బళ్ళారి రాఘువ, యడవల్లి సూర్యనారాయణ, కపిలవాయి రామనాథ శాస్త్రి, మాధవపెద్ది, బందా కనక లింగేశ్వరరావు, పి.సూరిబాబు, అద్దంకి శ్రీరామమూర్తి, దొమ్మేటి, రౌద్ర పాత్రలకు పేరెన్నిక గన్న వేమూరి, పులిపాటి, పులిపాక, దైతా గోపాలం, కె. రఘురామయ్య, సి.యెస్.-ర్ మున్నగు వారు ఎందరో ఉన్నారు. - పద్యములను చక్కని హావభావములతో ప్రదర్శించేవారు. రాగాలాపన పరిమితంగా ఉండేది. నెల్లూరి నగ రాజారావు గారి శకుని పాత్రను ప్రత్యేకంగా పేర్కొనవలసి యున్నది. బెల్లంకొండ సుబ్బారావుగారు మీసాలతో కృష్ణుడి వేషం వేసేవారు. అందుకని వారిని మీసాలకృష్ణుడు అనేవారు. శ్రీమతులు కన్నాంబ, రామతిలకం, శ్రీరంజని రంగ ప్రవేశముతో స్త్రీ పాత్రలను స్త్రీలే వేసేవారు. వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.

నాటకములు, నటులు ఉన్న తదుపరి రంగస్థల అవసరము ఎంతైనా ఉంది. గ్రామాలలో రంగస్థలమును మామూలుగా ఏర్పాటు చేసుకుని పెట్రోమాక్సు వెలుగులో కూచిపూడి వారు వారిదైన ప్రత్యేక శైలిలో నాటకములను ప్రదర్శించేవారు. వారికి -ంధ్రదేశమంతటా -దరణ ఉండేది. నాటకరంగమును ప్రభావితము చేసినది ముఖ్యంగా సురభి వారు. వారు కొన్ని కుటుంబాల కలయికతో ఏర్పడినవారు. అందరూ నటులే. నాటకసామగ్రి మొత్తము - నాటకశాల నిర్మాణముతో సహా వారి వెంట ఉండేది. -నాడే నేటి సినిమా ట్రిక్కులతో నాటకములను గ్రామములో నెలల తరబడి మకాముండి ప్రదర్శిస్తూ ఉండేవారు. ఈ నేపథ్యంలో మైలవరం రాజావారు ఒక నాటకశాలను నిర్మించి అనేకమంది నటులను పోషిస్తూ నాటకములను ప్రదర్శింపజేస్తూ ఉండేవారు. ఏలూరు మోతే నారాయణగారు కూడా ఇలానే ప్రోత్సహిస్తూ ఉండేవారు. -ంధ్రదేశములో అనేక గ్రామములలో అక్కడ ఉన్నవారితోనే ఏదైనా నాటకమును సాధన చేసి బహిరంగముగా ప్రదర్శిస్తూ ఉండేవారు. నాటకశాలలందేగాక బహిరంగముగా తాత్కాలికముగా ఏర్పాటు చేయబడిన నాటక రంగ స్థలముపైకూడా నాటకములను ప్రదర్శిస్తుండేవారు.

కాలక్రమములో పోషకులు తగ్గిపోయారు. నటులందరూ ఏకాకులైనారు. దీనితో వ్యాపారధోరణి చోటు చేసుకుంది. కాంట్రాక్టర్లు బయలుదేరి - నటులను ఒక చోట సమీకరించి నాటకములను వ్యాపార దృష్టితో ప్రదర్శింపచేసేవారు. ఇదే నాటకరంగ పతనానికి మొదటి మెట్టు అని చెప్పవచ్చు.

1945 ప్రాంతములలో పద్యనాటకరంగం తీవ్రతరమైన మార్పుకు గురి అయింది. అంతవరకూ నటులు పరిమిత రాగాలాపనతో చక్కని హావభావములతొ పద్యములను పాడేవారు (లేక) చదివేవారు. కొన్నాళ్ళకి ఇది పోయి రాగాలాపనే ప్రాధాన్యత సంతరించుకుంది. దీనికి -ద్యుడు శ్రీఅబ్బూరి వరప్రసాదరావు అని చెప్పవచ్చు. అయినప్పటికీ ఈ తరం వరకూ అంటే అబ్బూరి, పీసపాటి, షణ్ముఖి, బేతా వెంకటరావు లాంటి వాళ్ళు సాహిత్యమునకు, రాగమునకు తగు ప్రాధాన్యతను ఇచ్చి -యా పాత్రలకు ప్రాధాన్యతను చేకూర్చారని చెప్పవచ్చు. ఈ గాలికి అనుగుణముగా ఉండునట్లు శ్రీరామాంజనేయయుద్ధం అను నాటకము వెలుగులోనికి వచ్చినది. క్రమక్రమముగా భాషాజ్ఞానములేనివారు, నటన అంటే కనీసము తెలియని వారు విపరీతమైన ఉచ్చారణ దోషాలు కలవారు రంగప్రవేశము చేసి పద్య పౌరాణిక రంగమును భ్రష్టు పట్టించారు. ప్రస్తుతము ఈ నాటకములన్నియూ కనుమరుగైనట్లుగానే చెప్పవచ్చు. తిరిగి పూర్వ వైభవం సంతరించుకుంటుందన్న నమ్మకము కూడా లేదు. అడపాదడపా అక్కడక్కడా ఒకటో రెండో ప్రదర్శనలు జరుగుతుంటాయి.

ఈ పౌరాణికనాటక ప్రదర్శనలో గుర్తు పెట్టు కోవలసినవి మరి కొన్ని ఉన్నాయి. అందు ముఖ్యముగా బందరు వాస్తవ్యులు శ్రీ డి.వి.సుబ్బారావుగారి సమాజము. వీరు హరిశ్చంద్ర, వింధ్యారాణి అను నాటకములను ప్రదర్శించేవారు. అందులో స్త్రీ పాత్రను శ్రీవెంకటేశ్వరరావు గారు పోషించేవారు. విజయవాడ శ్రీ రాజరాజేశ్వరీ నాట్యమండలి వారు శ్రీ పి.సూరిబాబు నాయకత్వములో తారా శశాంకము అను నాటకమును ప్రదర్శించేవారు. ఈ నాటకమును వీరొక్క సమాజమే ప్రదర్శించేది. ఈ రెండు సమాజములూ ప్రజాదరణ పొందినవే.

ఇంక సాంఘిక నాటకాలను పరిశీలించవలసి ఉన్నది. ఇందు మొట్ట మొదటగా చెప్పుకోవలసింది శ్రీ గురజాడ అప్పారావు గారు రచించిన కన్యాశుల్కము. -నాటి బ్రాహ్మణ సమాజములో -డపిల్లలనమ్ముకొను దురాచారముతో పాటు అనేక అవలక్షణములను వెలికి తీసిన నాటకము. వ్యావహారిక భాషలో వ్రాయబడిన గద్య నాటకము. గ్రాంధిక భాషలో తప్ప సజీవ పాత్ర నిర్మాణము సాధ్యము గాదన్న -నాటి పండితుల వాదనలను తిప్పి కొట్టుటకు సవాలుగా స్వీకరించి వ్రాసిన నాటకము. తెలుగు జాతి, తెలుగు భాష నిలిచి ఉన్నంతవరకూ వారు సృష్టించిన మధురవాణి, గిరీశం పాత్రలు సజీవంగా నిలిచి ఉంటాయి. దాదాపు ఏడు గంటలు పట్టుట వలన గొప్ప నటులను రంగస్థలం మీదకు తీసుకొనివచ్చినప్పటికీ ప్రజాదరణను పొందలేక పోయింది. - దృష్టిలో -లోచించినపుడు ఇది ఒక సాహిత్య ప్రక్రియ. భవిష్యత్తు రచయితలకు ఒక మార్గదర్శి. విజయనగరమునకు చెందిన సోమయాజులు, రమణమూర్తి సారథ్యములో మూలము చెడకుండా మూడు గంటలకు దించి రంగస్థలము మీదికి వచ్చింది. వీరు దాదాపు నూరుప్రదర్శనలకు మించి ప్రదర్శించారు. అందుకు వారు అభినందనీయులు.

దీని తరువాతది వర విక్రయము. ఇది వరకట్న దురాచారమును ఇతివృత్తముగా తీసుకుని వ్రాయబడినది. అనేక సమాజములవారు ప్రదర్శించారు. మంచి సామాజిక స్పృహ కలిగిన నాటకము. అయితే - వరకట్న దురాచారము తొలగి పోకుండా ఇంకా -ంధ్రదేశములో అన్ని వర్గాలవారిలో పెచ్చు పెరిగియున్నది.

ఇంకొకటి శ్రీ కాళ్ళకూరి నారాయణరావుచే వ్రాయబడిన చింతామణి. -నాటి సమాజములో వేశ్యను కలిగిఉండుట ఒకహోదాగా భావించి మొత్తము -స్తిని హారతి కర్పూరముగా అర్పించి వీధిన పడిన వారు కోకొల్లలు. ఇది -నాటి సమాజమునకు దర్పణము పట్టినది. ప్రఖ్యాతనటులు ప్రదర్శించేవారు. సుబ్బిశెట్టి పాత్రకు గండికోట జోగినాధముగారు పేరెన్నిక గన్నవారు. వారు ఇదితప్ప వేరే ఏ వేషము వేసేవారు కాదు. అట్టి చింతామణిని ఇప్పటినటులు ఒక బూతు నాటకముగా తీర్చి సభ్య సమాజము తలదించుకునేలా చేశారు.

చాలాకాలము తరువాత మారిన సామాజిక దృష్టితో ప్రఖ్యాత సినీనటులు శ్రీనాగభూషణము గారు రక్తకన్నీరు అను నాటకమును నూతన హంగులతో ప్రదర్శించారు. మంచి ప్రజాదరణను పొందారు. దీనిని చూచిన తరువాత వేశ్యాలోలురను కొంతమేర -లోచనకుగురి చేసింది. తరువాతది రంగూన్ రౌడి. ఇది దొమ్మేటి-కన్నాంబ ల ప్రధాన భూమికలతో ప్రదర్శింపబడేది. ఇది వారితోనే అంతమై పోయింది.

దాదాపు -రోజుల్లోనే కళాశాల వార్షికోత్సవ సమయములో -ంగ్లనాటకములు ముఖ్యంగా షేక్స్పియర్ వి ప్రదర్శిస్తుండేవారు. షేక్స్పియర్ నాటకములు లేకుండా -ంగ్ల బోధన జరిగేది కాదు. బి.ఏ. ఇంగ్లీషులో షేక్స్పియర్ ఒక పేపర్ ఉండేది. - నాటకములను వేయుటలో బళ్ళారి రాఘవాచార్యులు, విజయవాడలో చారిత్రోపాధ్యాయులు శ్రీ బసవరాజు సుబ్బారావు గారు మంచి ప్రావీణ్యము కలవారు.

- తర్వాత కాలంలో అనేక సాంఘిక నాటకాలు వెలుగులోనికి వచ్చాయి. గద్య నాటక ప్రక్రియ మంచి ఊపు అందుకుంది. దీనికి కారణము -ంధ్రనాటక కళాపరిషత్తు స్థాపన. శ్రీ యం.-ర్.అప్పారావు, వెంకటరామయ్య, పసల సూర్యచంద్రారావు దీనికి -ద్యులు. ప్రతి సంవత్సరమూ 4 రోజుల పాటూ నాటిక, నాటకముల పోటీని నిర్వహించేవారు. ప్రఖ్యాత నటులతో కొంత శిక్షణను ఇప్పించేవారు. పేరొందిన కొంత మందిని సన్మానించేవారు. కళాకారులు, -హ్వానితులు, సన్మానితులు, నిర్వాహకులు - నాలుగు రోజులు సహపంక్తి భోజనముతో సహా కలిసి ఉండేవారు. -ంధ్ర నాటక కళాపరిషత్తులో పాల్గొనటమే ఒక అదృష్టముగా భావించేవారు.

దీనితో -ంధ్రదేశమంతా ఔత్సాహిక కళాకారులు అనేకమంది వెలుగులోనికి వచ్చారు. అనేక నాటిక, నాటకములు వ్రాయబడినవి. పోటీకి వెళ్ళుచుండుటవలన సాధన ఎక్కువగా ఉండేది. కొత్త కొత్త రచయితలు వెలుగులోనికి వచ్చారు. -చార్య -త్రేయ, కొర్రపాటి గంగాధర రావు, గొల్లపూడి మారుతీ రావు, బెల్లం కొండ రామదాసు, పినిశెట్టి, భమిడిపాటి, కొడాలి గోపాలావు, డి.వి.నరసరాజు అందులో చెప్పుకోదగ్గవారు. ఏన్.జి.ఓ., పంజరం, దొంగ వీరుడు, పరివర్తన, ముందడుగు లాంటి ప్రసిద్ధ నాటకాలు; దంతవేదాంతము, కీర్తిశేషులు, కప్పలు, నేటిబ్రాకెట్టు లాంటి ఎన్నో నాటకములు వచ్చినవి.

ఇదే సందర్భములో గుర్తించదగిన ఇంకొక నాటకము శ్రీ వేదాంత కవి రచించిన తెనుగుతల్లి. దీనిని -ంధ్రదేశములో ఎంతోమంది ఎన్నోచోట్ల ప్రదర్శించేవారు. ఇది గద్య, పద్య నాటకము. బాలనాగమ్మ కూడా అందరి ముందుకు వచ్చినది. ఇంకొకటి చెప్పుకోవలసిన ముఖ్యమైనది ముదినేపల్లి వారి ఎక్సెల్షియర్ నాట్యమండలి. వీరు తెనుగుతల్లి, -శాజ్యోతి అను నాటకములను దాదాపు 5, 6 జిల్లాలలో ప్రదర్శించేవారు. అందు ప్రఖ్యాత సినీనటులు శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు స్త్రీ పాత్రను ధరించి ప్రజల మెప్పు పొందారు. వారు ఇక్కడి నుండే సినీరంగప్రవేశము చేశారు. ప్రఖ్యాత సినీ సంగీత దర్శకులు శ్రీ పెండ్యాల నాగేశ్వరరావుగారు కూడా ఈ సమాజమునుండి వచ్చిన వారే. ప్రఖ్యాత సినీ నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూధన రావుగారు ఈ ముదినేపల్లికి చెందినవారే!

ఈ నాటకరంగ చరిత్రలో చివరిగానైనా ముఖ్యంగా పేరుకొనవలసినది శ్రీ సుంకర వాసిరెడ్డి రచించిన మాభూమి. నాటి హైదరాబాదులో నిజాం పాలన ఉండేది. నాడు రజాకార్లు, దేశముఖ్‌లు, జాగిరుదార్లు, పటేలు, పట్వారీలు మధ్యయుగములో విలసిల్లిన భూస్వాములపాలన సాగించేవారు. ప్రజలు అనేక హింసలకు గురయ్యేవారు. ఈ అంశమును తీసికొని వీరు మాభూమిని రచించారు. మంచి సాధన తదుపరి విజయవాడలో ప్రదర్శించినప్పుడు చూడవచ్చిన ప్రేక్షకులను నిరాశ పరచకుండా ఒకేరాత్రి రెండు ప్రదర్శనలు ఇవ్వవలసి వచ్చింది. ఇట్టి ఖ్యాతి తెలుగు దేశంలో ఏనాటకానికీ దక్కలేదు. తదుపరి -ంధ్రదేశములో అనేక గ్రామములలో అనేక ప్రదర్శనలకు నోచుకుంది. తెలుగు దేశములో ఈ నాటకమును చూడని వారు అరుదు. ఈ సందర్భములో ఒక తెలుగు లెక్చరర్ తో మాట్లాడుతున్నపుడు మాభూమిలోని సాహిత్య విలువలను ఇతర భాషా సాహిత్యముతో పోల్చి గంట సేపు వివరించాడు. ఈ రూపములో కూడా దాని విలువ దానికున్నది.

ఈనాటి పరిస్థితి చూస్తే పౌరాణిక నాటకాలు, చారిత్రాత్మక నాటకాలు కాలగర్భంలో కలసిపోయినట్లే. ఇప్పటికీ అక్కడక్కడా అప్పుడప్పుడూ నిర్వహించబడే కళాపరిషత్తు పోటీలలో ఔత్సాహిక కళాకారులు మాత్రము నాటిక, నాటకములను ప్రదర్శిస్తున్నారు. నాటకరంగము మొత్తము క్షీణదశకు చేరిందని చెప్పవచ్చు. భవిష్యత్తులో ఈ రంగం తన పూర్వవైభవం తిరిగి సాధించడం మాట అటుంచి, కనీస మనుగడైనా సాగించగలదని చెప్పడం కష్టం.

**శ్రీ భట్టిప్రోలు వెంకట సుబ్బారావు :** *ఖమ్మం జిల్లా మణుగూరు ప్రస్తుత నివాసం. ఖమ్మం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా పనిచేసి రిటైర్ అయ్యారు. స్వాతంత్రోద్యమ కాలం నుంచే ఇప్పటిదాకా సామాజిక, రాజకీయ చైతన్యంతో జీవనం సాగించిన, సాగిస్తున్న మనీషి. ఖమ్మం జిల్లా మారుమూలన ఉన్న గిరిజన ప్రాంతాలలో ఉద్యోగధర్మాన్ని కూడా ఓ ఉద్యమంలా నిర్వర్తించిన -దర్శ వ్యక్తిత్వం. -ంగ్ల, -ంధ్ర సాహిత్యాలలో వీరికి ప్రవేశం కలదు. తెలుగు నాటక రంగాన్ని కూడా అత్యంత సమీపం నుంచి గమనించిన వీరు, పూర్తిగా జ్ఞాపకాల -ధారంగా రాసిన వ్యాసం ఇది.*

# గతాలు

- తమ్మినేని యదుకులభూషణ్

నవంబర్ 7, 1999

అంత అందమైన అమ్మాయిని నేనెప్పుడూ చూడలేదు. బాచీ పెళ్ళికి వెళ్ళడమే మంచిదయింది. అందరూ పెళ్ళి హడావిడిలో వుంటే పిన్నిని పిలిచి చెప్పాను. పిన్ని అన్ని -రాలు తీసి వారికి, మనకు దూరపు చుట్టరికం వుందని, నేను సరే అంటే ఫ్లైట్ ఎక్కేలోగా పెళ్ళిపీటల మీద కూచోబెడతానంది. సరే అన్నాను అమెరికా వరుడు తలుచుకొంటే అమ్మాయిలకు కరువా?



నవంబర్ 18, 1999

నా పెళ్ళి ముగిసిపోయింది. పిన్ని చాలా సంతోష పడిపోయింది. వారం రోజుల వ్యవధిలో ఎక్కువమందిని పిలవలేక పోయాము (పిలిచినా ఊళ్ళో ఉండి రాని వాళ్ళు చాలామందే ఉన్నారు). రమ వైపు నుండి చాలా మంది వచ్చారు. నా ప్రయాణం వారం ఇంకా వాయిదా పడింది. కులూమనాలి, ఊటీ ఏవేవో చెప్పారు మేము సింపుల్ గా రామోజి ఫిలిం సిటీ వెళ్ళి వచ్చాం. రమ ముభావంగా వుంది ఎందుకో??

నవంబర్ 23, 1999

-ఫీసులో అందరూ అభినందించారు. మా అమెరికన్ బాసు -శ్చర్య పడింది. "dating లేకుండా పెళ్ళి ఎలా సాధ్యం" అంటూ. నాకేం చెప్పాలో అర్థం కాలేదు. నాలుగేళ్ళనుండీ అమెరికా లో ఉంటున్నా వీళ్ళ యాస నాకు పట్టుబడలేదు. greetings, work విషయాలైతే ఫర్వాలేదు కానీ, సీరియస్ గా మాట్లాడాలి అంటే మాత్రం నత్తి వస్తుంది!

నవంబర్ 30, 1999

రమతో మాట్లాడాను. ఎప్పటిలా తను ముభావంగా ఉంది. ముక్తసరిగా మాట్లాడి ఫోన్ పెట్టేసింది. రఘుకుక్కూడా ఈ మధ్యే పెళ్ళయింది అనుకోకుండా. వాళ్ళావిడ E-mails గుప్పిస్తూ ఉంటుంది. వీడు print-outs తీసి అందరికీ ప్రదర్శిస్తుంటాడు. నాకు చిరాగ్గా ఉంది. రమ రావడానికి ఇంకొక నెల పడుతుంది.

డిసెంబర్ 3, 1999

ఈ రోజు అందరం కలిసి డ్రింక్ చేశాము. రఘువి అన్నీ కోతలు. వాడి భార్య కాజోల్ లా ఉంటుందట. నేను నమ్మను. పెళ్ళి ఫోటోల్లో - పోలికలు కనిపించడం లేదు. రమ ఫోటోను చూసి "quite, beautiful" అంది మా బాసు పెండీ. - మాట చెబితే "-డవాళ్ళ అందం -డవాళ్ళకేం తెలుసు" అన్నాడు. ఉడుకుమోత్తనం. వీడితో తగ్గించాలి.

డిసెంబర్ 8, 1999

రమ ఇంట్లో లేదు. నానమ్మకు బాగోలేదంటే పల్లెకు వెళ్ళిందట. - పల్లెకు ఎంత try చేసినా line దొరకలేదు. ఐనా ఈవిడగారికి పల్లెలో ఏం పని? పెద్ద -రిందాలా అన్నిటికీ తగుదునమ్మా అని బయల్దేరడమే.

డిసెంబర్ 18, 1999

"వారానికి రెండుమూడు సార్లు చేసేవాడివే, అస్సలు ఒక్కసారైనా ఫోన్ చేయలేదేం" అని అడుగుతుందనుకొన్నా. అబ్బే అటువంటిదేమీ లేదు. పొడి పొడిగా మాట్లాడేసి పెట్టేసింది. నాకు తలకొట్టేసినట్టయింది. రఘు వాళ్ళావిడతో గంటలకొద్దీ మాట్లాడతాడట. మరి ఈ దయ్యానికి ఏం రోగం? పట్టుమని పది నిమిషాలు కూడా మాట్లాడదు??

డిసెంబర్ 27, 1999

జనవరి ఫస్ట్ న దిగుతుందట మహరాణి. "-నందంగా వుందా" అంటే "అటువంటిదేమీ లేదు ఇవన్నీ మామూలే" అంది. నాకు మండుకొచ్చింది. ఎక్కే విమానం దిగే విమానం పెద్ద బిజీ గా వున్నట్టు ఫోజు. మామయ్య నెమ్మదస్తుడు. చక్కగా మాట్లాడతాడు. జాగ్రత్తలు చెప్పాడు. "అమ్మాయిని గుర్తు పట్టగలవా అంతా హడావిడిగా జరిగింది కదా" అన్నాడు. -యన మాటల్లో నిజం లేకపోలేదు.

జనవరి 1, 2000

నాతో పాటు రఘు కూడా వచ్చాడు ఏర్ పోర్ట్ కు. వీడికి తాగితే ప్రపంచం తెలియదు. మామూలప్పుడు బాగానే వుంటాడు. రమ నీలిచీరలో, బెరుకు లేకుండా నడిచివచ్చింది మేమున్నచోటికి. హైదారాబాద్ నుండి బెంగుళూర్ కు వచ్చినట్లుంది తనకు. రమ నాకంటే ఎత్తేమో? లేదా హై హీల్స్ వల్ల అలా కనిపిస్తుందా? రఘూ వాళ్ళ కాజోల్ ఇంకా రాలేదు. - అమ్మాయికి ఏవో పరీక్షలట.

జనవరి 7, 2000

ఇంటిగురించి అన్ని జాగ్రత్తలు చెప్పాను. పెద్ద విననట్టు వున్నా, తెలివైన దానిలాగే వుంది. నాకు కొంచెం గర్వంగా అనిపించింది. నేను వచ్చేసరికి వంట రెడీ. వంట నాకే బాగా వచ్చు. అయినా - ఛాయలకు వెళ్ళడం లేదు. భార్య వచ్చాక కూడా ఎక్కడ చేయి కాల్చుకోను?

జనవరి 13, 2000

రమతో దెబ్బలాడాను. తను డోర్ లాక్ చేయలేదు "డోర్ ను వేసిన వెంటనే లాక్ చేయాలి" అన్నా కోపంగా. "మనం ఇక్కడే వున్నాముగా దొంగలు పడి ఏమీ ఎత్తుకుపోరులే" అంది. వెటకారం తన గొంతులో. "అదికాదు లాక్ చేయాలి మంచి అలవాటు కాదు.." నేనేదో చెప్పబోతుంటే విసురుగా లేచి వెళ్ళి పోయింది. చిర్రెత్తుకొచ్చి "రమా" అని అరిచాను. తలుపు చప్పుడు! తను పడుకున్నట్టుంది.

జనవరి 23, 2000

నేను వచ్చేసరికి ఎవరితోనో ఫోన్ లో మాట్లాడుతోంది. నేను వచ్చానన్న సంగతి గుర్తించలేదు. మధ్య మధ్యలో నవ్వులు. నాతో ఇంత free గా -నందంగా ఎందుకు వుండదు? అర్థం కావడం లేదు.

జనవరి 29, 2000

అన్నా, వదినా వచ్చి వెళ్ళారు. వాళ్ళతో బాగా చనువుగానే ఉంది. సంతోషం! అన్నయ్యది ఒక తరహా. తనేదో ఎప్పుడూ పుస్తకాలు చదువు కొంటూ వుంటాడు. వదిన గలగలా మాట్లాడుతుంది. అందరం కలిసి హిందీ సినిమాకు వెళ్ళాం. రమ సినిమాలో మునిగిపోయి నవ్వుతోంది. "హమ్మయ్య" అనిపించింది.

ఫిబ్రవరి 3, 2000

నాకు భోజనం చేస్తూ TV చూడటం అలవాటు. రమకు TV పడదు. నేనేదో మాట్లాడుతుంటాను. తను తినేటప్పుడు మాట్లాడదు. “ముద్దలు దిగాయా గొంతులో” అన్నా విసుగెత్తిపోయి. చివాలున లేచి ప్లేట్ లో మిగిలిన అన్నం డస్ట్ బిన్ లో కొట్టి, చేతులు కడుక్కొని గదిలోకెళ్ళి తలుపేసుకొంది. నాకు భోజనం రుచించలేదు.

ఫిబ్రవరి 6, 2000

నేను ఇంటికి వచ్చే సరికి TV పెట్టుకొని చూస్తోంది. CNN- వార్తల ఛానెల్, వాల్యూం చాలా తక్కువగా వుంది. “అబ్బో GK కి మాత్రం లోటు లేదు.” పొరబాటున బయటికి అనేశా. నా వంక చుర చుర చూసి TV కట్టేసి, రిమోట్ గిరాటేసి గదిలోకి జారుకొంది. ఒక్కోసారి నా మీద నేను అదుపు కోల్పోతాను. భార్యను ఒక్క మాటనే హక్కు కూడా లేదా?

ఫిబ్రవరి 10, 2000

రమా వాళ్ళ చుట్టాలు ఇక్కడ ఉన్నారని మాట వరసకైనా చెప్పలేదు, వాళ్ళ బంధువు, బాబాయ్ అవుతాడట. పెద్ద వయసులా వుంది. ఫోన్ చేశాడు. వీలు చూసుకొని ఒక్కసారి రమను, నన్ను రమ్మన్నాడు. రమను పంపిస్తాను నేను మళ్ళీ ఎప్పుడైనా వస్తాను అని చెప్పాను. రమతో ఇదే విషయం చెబితే ఏమీ మాట్లాడలేదు. తనకు వెళ్ళాలని ఉన్నట్టే వుంది. northwest లో ఒక టికెట్ బుక్ చేశాను.

ఫిబ్రవరి 17, 2000

రమను flight ఎక్కించి వచ్చాను. కారులో నేను ఇంగ్లీషు పాటలు గట్టిగా పెట్టాను. మొహం చిట్లించింది. తను ఒకసారి చెప్పింది, తనకు గావు కేకలు పడవని. అంతా తనిష్టమేనా?

ఫిబ్రవరి 24, 2000

పిడుగులాంటి వార్త వినవలసి వస్తుందని అనుకోలేదు. రమ ఇండియా వెళ్ళిపోయింది!! వాళ్ళ బాబాయ్ ని చడామడా తిట్టాను. -ఫీసు లో ఏమి చెప్పుకోను? ఫ్రెండ్స్ - ముఖ్యంగా రఘు ముందు తలవంపులు కాదా? ఏది ఏమైనా ఈ విషయం ఎవరితో చెప్పకూడదు. రమా వాళ్ళ నానమ్మ చనిపోతే చూడటానికి వెళ్ళిందని బుకాయించడమే. తప్పదు.

మార్చి 31, 2000

రఘూకు రమా విషయం ఎలా తెలిసిపోయిందో నాకు అర్థం కాలేదు మొదట. వాడు తాగుబోతైనా చెడ్డవాడైతే కాదు. “ఇంకో పెళ్ళి చేసుకో ఇవన్నీ మనసులో పెట్టుకోకు” అని చెప్పాడు. రఘూ వాళ్ళ భార్య రమకు జూనియర్ అట. రమ Banglore లో వుందట, తన క్లాస్ మేట్ నే పెళ్ళి చేసుకో బోతుందట. ఏదో తగలబడి పోతున్నట్టు అనిపించింది.

నవంబర్ 8, 1999

Love at Firstsight లాంటివి నచ్చవు. నాకు భయం కూడా. అమ్మ నచ్చ జెప్పింది. “నీది చాలా అదృష్టం అతనెవరో మెచ్చి చేసుకొంటానంటున్నాడు కాదనకు” అని. అయోమయంగా ఏమీ లేదు కానీ ఇదంతా ఎటు దారి తీస్తుందో అని భయం.

నవంబర్ 20, 1999

పెళ్ళి ముగిసిపోయింది. మధు అమెరికా వెళ్ళిపోయాడు. అమ్మా నాన్న మురిసి పోతున్నారు. ఎక్కే గడప దిగే గడప లేకుండానే నాకు పెళ్ళయిపోయిందని. అమెరికా వరులంటే నాకు చిరాకు. చేసేది Glorified కూలిపని. ‘తవుడు తింటూ కూడా వయ్యారమా’ అని తెగ గొప్పలు పోతారు. “ఎక్కడ వుంటున్నారు” అంటే “వాషింగ్టన్” అంటారు. ఏదో ప్రెసిడెంట్ పక్కింట్లో నివాసమున్నట్టు!

నవంబర్ 25, 1999

మధూ కాల్ చేశాడు. అతని పట్ల నాకు ఎటువంటి ఫీలింగ్ లేదు. అందరిలా నటించడం నా వల్ల కాదు. నాలుగు మాటలు ‘-..ఊ’ అని పెట్టేశా ఫోను. అక్క “అదేమిటే అతను అమెరికా నుండి చేస్తే అలా మిడిసిపడతావు” అంది. “అమెరికా ఐతే బోడి గొప్పా? అనంతపురం నుండీ చేసినా అమెరికా నుండీ చేసినా నాకు ఒకటే” అన్నా.

డిసెంబర్ 1, 1999

మధూ అమెరికా యాస లో ఏదో మాట్లాడితే నాకు చిరాకు పుట్టి ఠపీ మని ఫోన్ పెట్టేశాను. మరు నిమిషమే మళ్ళీ కాల్. “కట్ అయిందా”

అన్నాడు. "లేదు పెట్టేశా" అని చెప్పా . అతనికి గొంతు పెగలనట్టే ఉంది. నాన్నతో మాట్లాడమని ఇచ్చా. వలస వెళ్ళే వాళ్ళంటే నాకు అసహ్యం. పక్షులకున్న ఇంగితం వీరికి లేదు.

డిసెంబర్ 5, 1999

అమ్మ అమాయకురాలు. ఒకసారి నేను అమెరికా వెళుతున్నానని సంతోషం. ఇంకోసారి ఏడుస్తుంది- "నిన్ను విడిచి ఎలా ఉండగలనే" అని. నాన్న నిండు కుండ.... తనకు అన్నీ తెలుసు. గుంభనంగా ఉంటాడు. నేను నాన్న పోలికే. అమ్మ గుణాలు ఒక్కటీ రాలేదు నాకు.

డిసెంబర్ 10, 1999

నానమ్మకు ఒంట్లో బాగో లేదు. నేను వెళ్ళి దగ్గరుండి సపర్యలు చేసి వచ్చాను. 90 ఏళ్ళు మీద పడ్డాయి. "నా బంగారు కదే" అని అక్కున చేర్చుకొంది. "మదర్ థెరిసా అవతారం ఎప్పటినుండి" అన్నాడు మధు వ్యంగ్యంగా! "మీ పల్లెకు లైన్ కలవలేదు. చాలా సార్లు చేశాను" అని తిరిగి మాట మార్చాడు. "అంత ప్రాణాల మీదికి ఏమొచ్చింది" అని మెత్తగా అంటించాను, వుట్టి రోగ్ లా వున్నాడు!!

డిసెంబర్ 20, 1999

ఈ పది రోజులు ఫోన్ చేయలేదు. మనశ్శాంతిగా వుంది. E-mail సెంటర్ కు వెళ్ళాలనిపించలేదు. నానా చెత్త లెటర్స్, గ్రీటింగ్స్ తో నింపి వుంటాడు. అమెరికాలో ఆఫీసుల్లో కూచుని చేసేపని ఇదన్నమాట. అతుక్కుపోతారు కంప్యూటర్ తెరకు... E-mail, chat - డబ్బై పదకొండు. స్తంభం చూసి కుక్క కాలెత్తినట్టు, కంప్యూటర్ కనిపిస్తే చాలు ఇ-మెయిల్ మీద పడతారు అన్నీ కుక్కబుద్ధులు.

డిసెంబర్ 26, 1999

రేపే ప్రయాణం. అతగాడు ఫోన్ చేసి అమెరికన్ యాసలో "I am very glad to see you" అన్నాడు. "తెలుగులో ఏడువు భడవకానా" అందామనుకొన్నా. ఆగిపోయా. వీడి బోడి గొప్ప ఏమిటో నాకు అర్థం కాదు. విమానాన్ని వీడే కనిపెట్టినట్టు ఫీలవుతాడు. నాన్న సహనం సహనం అని హెచ్చరించాడు. అమ్మ జాగ్రత్తలు చెప్పింది. నానమ్మ రాలేక పోయింది.

జనవరి 8, 2000

అమెరికా వచ్చి చేరాను. మధూ, అతని స్నేహితుడు రఘూ వచ్చారు, రిసీవ్ చేసుకోవడానికి. జెట్ లాగ్ ఏమీ అనిపించలేదు. బాబాయి కి కాల్ చేశాను. దూరపు చుట్టాలు. ఇండియా వచ్చిన ప్రతిసారి తమ ఇంట్లోనే దిగేవారు. నాన్న, ఆయన కలిసి చదువు కొన్నారట. అదీ చనువు!

జనవరి 15, 2000

మధూ అన్నీ తనకే తెలుసు అన్నట్టు వ్యవహరిస్తున్నాడు. ఇండియా లో మనం చూసే సినిమాలు చెత్త. ఇక్కడి ఇంగ్లీష్ సినిమాలు గొప్ప. మొన్న కార్లో ఇండియన్ స్టోర్ కు వెళుతుంటే హోరెత్తించాడు పాడు మ్యూజిక్. ఆపేయమని చెప్పాను. లేదంటే నన్ను ఇంటిదగ్గర దింపి ఒక్కడిని వెళ్ళమన్నా. ప్రతి విషయం లో అతి జాగ్రత్త. గాలివాటంగా జీవితంలో ఏది లభించినా పట్టలేము ఎవరినయినా. ఇతనిది అదే తరహా!

జనవరి 19, 2000

గుడికి వెళ్ళాము. పూజారికి ఏమి రోగం. "take హారతి, take sacred water" అంటున్నాడు. ఎర్రగడ్డ సరుకా అనిపించింది. తమిళమో, తెలుగో ఏదో ఒకటి ఏడవచ్చు కదా - మాత్రం నాలుగు ముక్కలు అర్థం చేసుకోలేమా? ఆలయం క్రింద హోటల్ లాంటిది. జనాల తాకిడి చూస్తుంటే అసలు దాని కోసమే వచ్చినట్టున్నారు. మధు పులిహోర లాంటిది పట్టుకొచ్చాడు. నేను తినలేదు. మొహం మాడ్చుకొన్నాడు. ఎప్పుడూ ఏడుపే. ఇతని బ్రతుక్కి సంతోషంగా వుండటం తెలియదా?

జనవరి 23, 2000

నా క్లాస్ మేట్ సుధీర్ కాల్ చేశాడు. అమ్మనడిగి తీసుకొన్నాడట నా నంబర్. నాకెందుకో రిలీఫ్ అనిపించింది. తనెప్పుడూ చాలా ఫ్రెండ్లీ. Bangalore లో చేస్తున్నాడు. కంపెనీ తరపున వచ్చాడట. అట్టే ఎక్కువ కాలం వుండడట, ఒక్క నెలలో మళ్ళీ చెక్కేస్తాడట. చాలా సున్నితం!! నేను సంతోషంగా లేనన్న విషయం పసి గట్టేశాడు!!

జనవరి 30, 2000

మధూ వాళ్ళ అన్నా, వదినా రెండు రోజులు వుండి వెళ్ళారు. వీరి

పుణ్యమా అని హిందీ సినిమా చూడగలిగాను. లేదంటే చెత్త ఇంగ్లీష్ మూవీలు చూడవలసి వచ్చేది. ఎంతసేపు starwars, aliens తప్పించి వేరే ప్రపంచమే లేదా? గన్ లేకుండా ఇంగ్లీష్ మూవీ తీసినప్పుడు వీరికి creativity వున్నట్టు.

ఫిబ్రవరి 4, 2000

చిన్న చిన్న విషయాలకు గొడవ పడటం పరమ ఛండాలంగా ఉంది. మొన్న ఫోంచేస్తూ నేను మాట్లాడనందుకు ఉడుక్కున్నాడు. నిన్న నేను గదిలో తలుపులు వేసుకొని ఫోన్ లో మాట్లాడుతున్నానని ఏడుపు. ఇవాళ ఈమైల్ ఇస్తుంటే వెనుక వచ్చి నిలబడతాడు. నేను టైప్ చేయడం -పి ఏమన్నట్టు చూస్తే - "ఓ.. privacy కావాలి కదా" అని దెప్పిపొడుపు. ఎవరి ఇష్టాలు వారివి. ఇతరుల ఇష్టాలను గౌరవించలేనప్పుడు పెళ్ళి దాకా ఎందుకు? ఒంటరిగా అఘోరించ వలసింది. సుధీర్ కిచ్చిన మెయిల్ లో నామనసులోని బాధంతా వెళ్ళగక్కాను. అతను తేలికగా తీసిపారేయడు కదా!!

ఫిబ్రవరి 10, 2000

సుధీర్ నన్ను వెదుక్కుంటూ వస్తాడని నేను కలలో కూడా అనుకోలేదు. అతన్ని పట్టుకొని ఏడ్చేశాను, "నన్ను ఇక్కడి నుండి తీసుకుపో" అంటూ నేను ఇంత బేలగా తయారవుతానని నేనెప్పుడూ అనుకోలేదు. సుధీర్ కు నేనంటే ప్రాణమట. అతనెప్పుడూ బయటపడలేదు. నిర్ఘాంతపోయాను. సుధీరే చెప్పాడు "అమ్మాయిలకు అమెరికా తప్ప ఏదీ కళ్ళకు -నదు కదా అందుకనే బయటపడి, భంగ పడటం దేనికి అని ఊరుకొన్నాను" అని. అతనికి కాంపస్ ఇంటర్వ్యూ లో జాబ్ వచ్చినప్పుడు ప్రత్యేకించి నన్ను కలిశాడు. నేనంత సీరియస్ గా పట్టించుకోలేదు. నేనెంత అజ్ఞానంగా ప్రవర్తించానో తెలిసి వచ్చింది. సుధీర్ వెళ్ళి పోతుంటే నాకు మళ్ళీ ఏడుపు ముంచుకొచ్చింది. అతను నన్ను దగ్గరికి లాక్కుని బలంగా కౌగలించుకొన్నాడు. నాకు వదలాలనిపించలేదు.

ఫిబ్రవరి 17, 2000

సుధీర్ ఏర్ పోర్ట్ కొచ్చి నన్ను రిసీవ్ చేసుకొన్నాడు. పోయిన ఉత్సాహం తిరిగి వచ్చినట్లనిపించింది. అనుకోని ముద్దు.. అదిరే పెదాల మీద అచ్చం ఇంగ్లీష్ సినిమాల్లో చూపినట్టే. నాకు ఒక్క క్షణం నవ్వు వచ్చింది. బాబాయ్ కి కాల్ చేయలేదు. మధూకు ఫోన్ చేస్తే అతను సీట్ లో లేడు. నాకూ అతనితో మాట్లాడాలని లేదు.

ఫిబ్రవరి 22, 2000

విమానం బెంగుళూర్ లో దిగుతుంటే మనసుకు హాయిగా అనిపించింది. అలవాటైన వాతావరణం, అలవాటైన మనుషులు. ఇంతలోనే ఎంతమార్పు!!

ఏప్రిల్ 6, 2000

లీగల్ వ్యవహారాలన్నీ నాన్నకు వదిలేశాను. అమ్మ వచ్చివెళ్ళింది. సద్దు మణిగాక సుధీర్ ను వెంటబెట్టుకొని నానమ్మ ను చూసిరావాలి, అమ్మతో అందిట, "నా మనవరాలు ఎప్పుడూ తప్పు చేయదు, అది నా పోలిక నీలా పిరికిది కాదు" అని. సుధీర్, నేనూ ఊరంతా తిరిగి నాకు ఇష్టమైన ఘాగ్రా ఛోళీ తెచ్చుకొన్నాం. రేపు నా బర్త్ డే!!

**శ్రీ తమ్మినేని యదుకుల భూషణ్:** *సోమర్సెట్, న్యూజెర్సీ నివాసి. వీరి కథలు, కవితలు చాలా పత్రికలలో ప్రచురించబడ్డాయి. "నిశ్శబ్దంలో నీ నవ్వులు" కవితా సంకలనం కవిత్వాభిమానుల ప్రశంశల నందుకుంది. చిత్రలేఖనం, శిల్పకళ వంటి ఇతర లలిత కళలందు కూడా వీరికి -సక్తి కలదు.*

# తెలుగు కవిత్వం - నిర్మాణ పరిణామాలు

- చేకూరి రామారావు

The telugu poetry during its evolution has gone through many a change, not only in its subject but also in its style and semnatical structure. The semantical construction of a poem does not reflect the intesity of the emotion expressed through it and as such, has to be treated as an independent variable of poetry. Over time it can be seen that the languge used in poetry has also changed from pure literary to colloquial. Though we see that metrical poetry has given way to prosaic free verse, the shadows of metrical poetic construction stlllinger on modern free verse. Sri Cekuri Ramarao, commonly known as 'chErA', a well known critic and a literary stalwart, elcuidates us in this critique about the poetic styles of his contemporaries and how the merging of various styles in their poetry has resulted in understanding the evolution of poetic techniques employed in modern poetry.

సమకాలిక తెలుగు కవిత్వాన్ని గురించి మాట్లడటంలో చిక్కులు చాలా ఉన్నాయి. అన్నిటికంతే ముఖ్యమైన చిక్కు - కవులు నాకు సమకాలికులు కావటమే. సుమారు ఎనిమిదేళ్ళు 'కాలమ్' నిర్వహిస్తూ సమకాలిక తెలుగు కవిత్వాన్ని గురించి రాసి చాలా చిక్కులు కొని తెచ్చుకున్నాను.

నా వ్యాసం విషయం కవితారూపం దాని పరిణామం. కవిత్వపు విలువలకు సంబంధించింది కాదు. కవుల పేర్ల కన్నా వారి రచనలే ఇక్కడ ప్రధానం. అవీ కవిత్వ నిర్మాణ పరిణామ క్రమంలో మాత్రమే. ఈవ్యాసంలో పేర్కొన్నమాత్రాన అవి గొప్పవనీ కావు. ఇక్కడ పేర్కోనంతమాత్రాన తక్కువనీ కాదు. నేను తీసుకున్న కవితా ఖండికలు కవిత్వం అవునా! కాదా? లేక ఉత్తమ కవిత్వం అవునా కాదా అనే విషయాలు చర్చనీయం కాదు. లెక్కల భాషలో ఇవి స్థిరాంశాలు. నిర్మాణ పరమైన విషయాలే చరాంశాలు.

నిర్మాణం అనేది కవితా రూపానికి సంబంధించింది. కవిత్వ సారాంశానికి సంబంధించింది కాదు. కవిత్వ రూపానికి, సారాంశానికి సంబంధం ఉంటుంది. - సంబంధాన్ని నిర్దిష్టంగా నిరూపించే పనిముట్లు నా దగ్గర లేవు. అందువల్ల కవిత రూపానికి సారాంశంతో సంబంధం లేనట్లు చాలా చోట్ల నటిస్తూ రూప పరిశీలన చేస్తాను.

నిర్మాణం భాషా సంబంధి. భావం భాషా రూపి గనుక భాషావ్యవస్థ ననుసరించే ఏ సాహిత్య ప్రక్రియా రూపమైనా ఉంటుంది. భాష అంటే వాక్యాలూ, పదాలూ, వాటి అర్థాలూ, వ్యాకరణమూ. అందువల్ల కవితారూపనిర్మాణ విమర్శ అంటే ఒకరకంగా కవిత్వం లో భాషా ప్రయోగ విమర్శ. ఇది తిరుగులేని ఏకైక సత్యంగా భావించి వాదించను. అట్లా భావించినా వాదించను. కవితా రూపం అంటే కొంచెం విస్తృతార్థంలో భాషా రూపంగా అర్థం చేసుకొన్నాను గనుక - పద్ధతిలోనే కవితారూప పరామర్శ చేస్తాను. విమర్శ పరామర్శ సమానార్థకాలే. విమర్శ కన్నా పరామర్శ అనే మాటలో కొంచెం నమ్రతా స్ఫూర్తి ఉంది గనక - మాట తరచూ వాడుతుంటాను.

వచన కవితారూపం అత్యాధునిక కవితారూపం అనటంలో వివాదాంశమేమీ లేదు. అయితే ప్రాచీన కాలపు బిరుదు గద్యలను, వేంకటేశ్వర వచనాలను ఇంకా చాలావాటిని తెలుగులోనూ, ఇట్లాంటి వాటినే కన్నడాది భాషల్లోను వచనకవితా రూపాలుగా వ్యాఖ్యానించిన వాళ్ళున్నారు. - మాటకొస్తే నన్నయ గారి వచనాన్నో, వసుచరిత్రాది ప్రబంధ వచనాన్నో వచన కవితగా గుర్తించటం సాధ్యమే. సాధారణ వ్యవహారభాషలో దొర్లే కవితాత్మకవాక్యాలనూ సామెతలనూ వచన కవితలుగా ఎందుకు భావించగూడదు?

నిజానికి కవిత్వాన్ని వచనం నుంచి వేరు చేసే పదునైన పని ముట్టు ఏదీ లేదు. అంతేకాక ప్రతిభావనకు నిర్వచన క్లేశాలు ఉంటాయి. ఇంతవరకు వచనకవిత్వ లక్షణాలను నిర్దిష్టంగా నిర్దేశించిన వారుగాని, అవ్యాప్తి, అతివ్యాప్తి దోషాలు లేకుండ నిర్వచించినవారు గాని లేరు. కుందుర్తి గారి ఊపు, తూగు, విసురు వంటి అస్పష్టపు భావనలకుగాని, అరిపిరాల విశ్వంగారి భావలయకు గాని, మా. రంగారావుగారి అంతర్లయకు గాని, సంపత్కుమారగారి భావగణాలకు గాని, రావిరంగారావు గారి పదగణాలకు గాని వచన కవిత్వాన్ని నిరూపించే శక్తిలేదని చాలా కాలం కిందటే వాదించాను. నా వాదలను పరాస్తం చేసే ప్రతివాదనలు ఇంకా రాలేదు.

ఒకప్పుడు శైలీ భేదాలుగా అయినా వచన కవిత్వానికి గ్రాంధిక వ్యావహారిక భాషా భేదాలుండేవి. తొలి రోజుల్లో కుందుర్తి గారు కూడా తన తెలంగాణా

తొలి ప్రతుల్లో గ్రాంధిక భాష వాడారు. ఇంకా పూర్వం ఇట్లాంటి వాడుక చాలా ప్రచురంగా ఉండి ఉండాలి. అయితే తిలక్ గ్రాంధికాన్ని ఒక శైలీ భేదంగా వాడి ఒప్పించారు. -యన -ర్తగీతంలో గ్రాంధికమూ వ్యావహారికమూ కలిపి వాడారు. సమాస ప్రయోగం వల్ల అది గ్రాంధికమైంది. క్రియాపదాలు సమాసాల కనుగుణంగా గ్రాంధికంగా మారినై. శైలీభేదాలకోసం కొన్ని పంక్తులు చూడండి.

నా దేశాన్ని గూర్చి పాడలేను, నీ -దేశాన్ని మన్నించలేను
ఈ విపంచికకు శృతి కలపలేను
ఈ రోజు నాకు విషాదస్మృతి, విధి తమస్సులు మూసిన
దివాంధరుతి నా యెడద మ్రోడైన ఒక దుస్థితి
నీ కొత్త సింగారమ్ములవలదు, ఉదాత్త సురభిళాత్త
శయ్యా సజ్జీతమ్ములవలదు, రసప్లావితము వలదు
చిత్ర శిల్పకవితా ప్రసక్తి వాంఛింపను. తత్వ సూత్రవాదోక్తి చలింపను
సుందర వధూకదుష్ణ పరీరంభముల రసింపను
గత చారిత్రక యశః కలాపమ్ము వివరింపకు
బహుళ వీరానేక గాధా సహస్రమ్ము వినిపింపకు ఇంకనన్ను విసిగింపకు
నేను కన్నీరుగా కరిగిన గీతికను, సిగ్గుతో
రెండుగా చీలిన వెదురు బొంగును
మంటలో అంతరంతర దగ్ధమైన బూడిదను
పైన దైవమునకు కిందమానవునకు
జవాబు చెప్పవలసిన వాణ్ణి
రసా తలమంట శిరస్సువచ్చిన వాణ్ణి.

ఈ పై వాక్యాల్లో వాక్యాంత పదాల్లో వ్యాకరణ సామ్యమూ, ధ్వని సామ్యమూ పాటించటం వల్లనూ సమాస ఘటన వల్లనూ రూపమేర్పడింది. చెప్పవలసిన విషయంలో భేదకత కోసం తిలక్ గ్రాంధికం(అంటె ప్రాచీన కావ్య భాష) వాడుకున్నారు. ఇట్లా లేనిచోట కూడా తిలక్ శైలి -ధునిక భాషా శైలే గాని సంభాషణ శైలి కాదు. అంటే మాట్లాడే భాష కన్నా భిన్నమైనది.

శైలీభేదానికి ప్రాచీన కావ్య భాషా సదృశ భాష వాడుకున్నవాళ్ళు ఎందరున్నారో నాకు తెలీదు కాని ఈ పద్ధతిని చాలా ఒడుపుగా వాడుకున్నది ఘంటసాల నిర్మల తన జుగల్ బందీలో. అయితే ఘంటసాల నిర్మల కవితలో క్రియా పదాలు -ధునిక భాషలోనే ఉంటాయి. అంటే -ధునిక లిఖిత భాషలోనన్నమాట. ఉదాహరణకి చూడండి-

దేహం మహతిపై స్పర్శాపవనాలు తరగలెత్తి
మగతనవ్వుల నిక్వాణాలతొమోహం
మేఘమల్హారమవుతుంది
చీకటినదిలో అనాది కాంక్షాకిరణంసోకి
విప్పారిన ఇరుకల్హారాల పరవశాల పరిమళాలు
పైకెగరేస్తాయి
వాంఛోద్ధుతికి వణికి పడే ఒళ్లూ
రహస్యాల్ని పడికే వేళ్లూ
ఎప్పటికీ గని చిక్కుముడిని విప్పేందుకు
పలకా బలపాలవుతాయి

సంభాషణ శైలి, సంబోధన పదజాలం, మాట్లాడేటప్పుడు దొర్లే కిలార్ధకాదిపదాలు కుందుర్తిగారి శైలిని వ్యావహారికం చేసినై

ఇదే నయం చెప్పొద్దూ
ఎందుకని ఎవరేనా అడిగితే
మందుకైనా జవాబు లేదు గాని
బ్యాంకుల్ని జాతీయంచేస్తే పాపం
పెద్ద లందరికి బెడద కదూ
నీతీ నిజాయితీవున్న వాళ్ళక్కడ
ఎవరు లేరుగదా కొంపదీసి
కొట్టరే మర్రా చప్పట్లు
కూర్చుంటారు మొద్దురావిప్పల్లాగా

కుందుర్తి రచనల్లోంచి ఇట్లాంటి ఉదాహరణలు చాలా చూపించొచ్చు. ఈ రెండు శైలుల్లో విశేషమేమంటే రెండూ సంప్రదాయశైలులే. తిలక్‌ది ప్రాచీన సంప్రదాయం. లిఖిత సంప్రదాయం. కుందుర్తిది -ధునిక సంప్రదాయం, మౌఖిక సంప్రదాయం.

గ్రాంధికాభాసం -ధునిక వచన కవితలో సందర్భోచితంగా వాడిన ఘట్టం దిగంబర కవితల్లో ఉంది. నగ్నముని బ్రహ్మపదార్థం అనే కవితలో ఒక అశరీరవాణి ఇట్లా అంటుంది. 'ఓయీదిగంబర కవీ!/ నగ్నమునీ!/ ఒక్కపరి నీవ్రాత నుండి తలయెత్తి యిటు జూడుము/ నీదు గోరికపైన నేగదూ యీ భువిపై జన్మించితివి/ భూమి నీకు యెట్లున్నది?/ అవాసయొగ్యముగా భాసించుచున్నదా?/ సావాస భోగ్యముగా విరాజిల్లుచున్నదా?/.' అయితే తిలక్, నిర్మలలు సీరియస్ టోన్ కోసం వాడుకున్నారు. నగ్నముని హేళన కోసం వాడుకున్నాడు.

గ్రాంధిక వ్యావహారికాల గురించి రెండు మాటలు చెప్పుకొని ఇతరాంశాలకు వెళదాం. ప్రాచీన కావ్యభాషను గ్రాంధికం పేరుతో పిలుస్తున్నా, ప్రాచీన సాహిత్యభాష గాని ఇతర రచనల భాష గానీ ఒకే పద్ధతిలో లేదు. అయితే రచనా భాషాభేదాలన్నిటిలో కావ్య భాష అధిక గౌరవాన్ని పొందింది. అన్ని రచనాభేదాలకు వ్యాపించింది.

-ధునిక కావ్యభాష మారింది. -ధునిక వ్యవహార భాషా వ్యాకరణం -ధునిక కావ్యభాషకు మూలం. వ్యవహారభాషలో ఉన్న అన్ని భేదాలనూ -ధునిక కావ్యభాష అనుసరించింది. అంతేకాదు. ఔచిత్యాన్నీ పాటిస్తూ ప్రాచీన కావ్యభాషను కూడా గ్రహించింది. -నాటి కావ్యభాష (సాహిత్యభాష కూడా) ఒక భాష కాదు. పెక్కు భాషల కలయిక. ప్రాచీన కావ్య భాష (homogenous)-ధునిక కావ్యభాష (heterogenous) -ధునిక రచనలను అర్థం చేసుకోటానికి గ్రాంధిక వ్యావహారిక వైరుధ్యం పనికి రాదు. సమాహారం నేటి రచనా భాషాస్వరూపం. ఈ సందర్భంగా ఇందులో భాగంగానే ఇంకోటి గమనించాలి. -ధునిక సాహిత్యం మాండలిక

ప్రయోగం అధికమయింది. కవిత్వంలో మాండలికాన్ని తెలంగాణ కవులు బాగా వాడుకున్నారు. అధికంగా, పటిష్టంగా ఇతర ప్రాంతాల కవులు వాడుకున్న ఉదాహరణ లెక్కువలేవు.
ఎన్. గోపి, దేవరాజు మహారాజు, కృష్ణమూర్తి యాదవ్‌లు మాండలిక ప్రయోగంలో దక్షులు. అయితే గోపి మాండలికం వాడకం మానేసినట్టున్నాడు. దేవరాజు మహారాజు గుడిసె చిత్రాలు తరవాత మళ్లీ వాడినట్టు లేదు. వచనమూ, కవిత్వానువాదాలు చేస్తుండడం వల్ల -యనకు మాండలిక రచనావకాశం రావటం లేదేమో! కృష్ణమూర్తి యాదవ్ తొక్కుడు బండ తరవాత రచనా వ్యాసంగమే తగ్గించేసినట్టున్నాడు. ఇతర మాండలికాల్లో విశాఖ మాండలికాన్ని కవిత్వంలో వాడిన గౌరవం రంధి సోమరాజుగారిది. కాని ఇతరులెవరూ - మార్గాన్ని అనుసరించినట్టు లేదు. రాయలసీమ మాండలికం కథల్లో విజృంభించింది. విశాఖ మాండలికం నవలలో కోడా వ్యాపించింది.

అయితే -యారచనల్లో వాళ్ళ వాళ్ళ మాండలిక పదప్రయోగాలు కనిపిస్తూంటాయి. తెలంగాణ కవుల్లో ఇది తరచు కనిపిస్తుంది. ఇతర కవుల రచనలు ఈ దృష్టితో పరిశీలించాల్సిన అవసరం ఉంది. శివారెడ్డి కవితలో గుంటూరు యాస అప్పుడప్పుడు తొంగిచూస్తుంది.

భాషా విషయం వచ్చినప్పుడు ఇంకో విషయం కూడా మాట్లాడుకోవాలి. భాషా విస్తృతిలో ఇంకో కోణం (dimension) లేక ఇంకో మానం అంటే స్కేలును ఇంగ్లిషులో bluntness అనొచ్చు.

తెలుగులో మొరటుదనం మానం అనొచ్చు. ఈ మానంలో సున్నితత్వం ఒకకొసనుంటే అది వివిధ దశల్లో మొరటుదనం వైపు ప్రయాణిస్తుంది. తెలుగులో భావకవిత్వం ఈ మానంలో సున్నితత్వం వైపు ఉంటుంది. అభ్యుదయ కవిత్వంలో వర్గ ద్వేషం ప్రధానాంశమైనప్పుడు మొరటుదనం వైపు పయనించింది. ఈ ప్రయాణపు ప్రారంభదశ శ్రీశ్రీ లోనూ కనిపిస్తుంది. దిగంబర కవుల్లో మొరటుదనం పరాకాష్ఠకు వెళ్ళింది. విప్లవ కవిత్వంలో ఈ మొరటుదనం తగ్గింది. మొరటుదనం మొగ్గులోనే ఉంది. 1980 తరవాత వచ్చిన కవిత్వంలో న్యూట్రల్ అయినట్టు కనిపిస్తుంది. స్త్రీ వాదుల కవిత్వంలో కొంచెం మొరటుదనం వైపు కదిలింది. ఇది కదలిక మాత్రమే. ఇటీవలి, అంటే మరీ ఇటీవలి దళిత కవిత్వంలో దిగంబర కవులరికార్డును కూడా బద్దలు కొట్టేటట్టు కనిపిస్తుంది. మొరటుదనపు పరాకాష్ఠను అశ్లీలం అనుకుందాం. దిగంబరకవుల అశ్లీలం వాళ్ళు తెలిసి వాడిందికాదు. ఉద్దిష్టార్థంలో అశ్లీలం కాదు. - మాటల మూలాల్లో అశ్లీలం ఉంది. అది కూడా విమర్శకు పాత్రమయింది. దిగంబర కవులే ఇప్పుడు ఈ అశ్లీలాన్ని , ఈ వాడుకను, పబ్లిగ్గా సమర్థించుకోరు. వాళ్ళు రాస్తున్నది తక్కువైనా, - మార్గాన్ని వదులుకున్నట్టుగా భావించవచ్చు. ఈ పరిస్థితిలో దిగంబరకవులు తామే వదిలేసిన మార్గాన్ని దళిత కవులు అంది పుచ్చుకోటంలో సామంజస్యం కనిపించదు. ఈ సందర్భంలో ఈ విషయంపై సామరస్య ధోరణిలో చర్చ జరిగే వాతావరణం కూడా లేదని పత్రికల్లో ఇటీవలి రాతలు తెలియజేస్తున్నాయి.'నిశాని' కవితా సంపుటి, దాని -ధారంగా జరుగుతున్న వాగ్వివాదాలు చూస్తే నాకర్థమైందిది. ఓల్గా ఇచ్చిన సలహాలు సామరస్య చర్చలకు దారి చూపిస్తాయేమో ఇంక వేచి చూడాల్సి ఉంది.

కవిత్వంలో భాషను చూసే ఇంకో పద్ధతి, మౌఖికత (orality) లేఖకత (literacy) అనే స్కేలులో చూడటం. వచనకవిత్వం -ధునిక లిఖిత కవితారూపం. అంటే దాని ప్రచారం లేఖనం ద్వారా కాదు. నోటి ద్వారా, అందువల్ల వచనకవిత్వం లిఖిత భాషకు సన్నిహితంగా ఉంటుంది. అభివృద్ధి చెందిన సమాజాల్లో ఇట్లాగే ఉంటుంది. తెలుగు వచన కవితలో మౌఖికాంశాలు ఎక్కువ కనిపిస్తాయి. కుందుర్తిలోనూ, శివారెడ్డిలోనూ ఈ మౌఖికాంశాలు ఎక్కువ.

**శ్రీ వేమూరి రామారావు:** *వీరిని పత్యేకంగా పరిచయం చేయ నవసరం లేదు. కొన్ని దశాబ్దాలుగా వీరు భాషాశాస్త్రవేత్తగా, కవిగా, విమర్శకునిగా తెలుగువారికి సుపరిచితులు. 'చేరాతలు' వీరి ప్రసిద్ధ పుస్తకం.*

# అభినందన

– మారేపల్లి నాగవేంకట శాస్త్రి

"సిలికానాంధ్రపయోధి సాధిత రసద్గోక్షీర వాగ్ధారయా
కవితా సాంద్ర సముద్ర మోహిత భవద్భవ్యార్ద్ర వాణీధియా
అనవద్యాంధ్ర కవిత్వ నృత్య రచనా సంగీత సాహిత్యదా
భువిధీయాద్రస సంస్కృతి శృతికళా కారుణ్య హోమంజులా"

ఒకానొకప్పుడు దేవదానవులు చేరి క్షీరసముద్రాన్ని మథించారని అప్పుడు ప్రప్రథమంగా హాలాహలం పుట్టిందనీ, హాలాహలం మ్రింగి ఈశ్వరుడు గరళ కంఠుడైనాడని, అనంతరం, కామధేనువు, ఉచ్ఛైశ్రవము, చంద్రుడు, ఐరావతము వంటివి ఎన్నెన్నో విశేషములు వెలిశాయని మన భారత పురాణ గాథ. మరి -నాడు దేవదానవులు సముద్ర మథనం చేస్తే - ఈనాడు పండిత పామరులందరూ చేరి రస సంస్కృత కళాంజలి ఐన, -ంధ్ర కాని -ంధ్ర అనవద్యాంధ్ర అదే - సిలికానాంధ్రలో అశేష ప్రజానీకం విశేష పరవళ్ళు త్రొక్కుతున్న ఈ తరుణంలో మనోహరమని చెప్పబడే విషయము విశేషమై ఒకటున్నది.

అది సిలికానాంధ్రచే నిర్వహింపబడిన, ప్రప్రథమ సాహితీమథనంలో మథించగా వచ్చిన -దిముత్యం అదే -ణిముత్యం మహా సహస్రావధాని డా. గరికపాటి నరసింహారావుగారు. వీరి అవధాన సర్స్వతి అపారం, అద్వితీయం, అమోఘం అనంతం. ఇన్ని చోటు చేసుకున్న -నాటి - 116వ అష్టావధాన ప్రక్రియ, సిలికానాంధ్ర సభ్యులకు మహదానంద రసభరితమైనది. తెలుగు వెలుగులను దివిటీలుగా మార్చగలిగిన - పద్య ధోరణి పాండితీ ప్రకర్ష వర్ణనాతీతమైనది. వారి ప్రతిభచేత తనదైన శైలిలో ప్రతి ఒక్కర్నీ నవ్వుల పూవులతో ముగ్ధులను చేశారు, వారి కవితాసౌందార్యం మన పాలిట మనోహరం.

ఈ సువిశాల ప్రపంచములో ఎందరో పండితులు అఖండమై వెలుగుచున్నారు. వారందరూ మహానుభావులే కానీ, అందులో మన మందుకున్న ఈ -ణిముత్యం అవధానంలో అందెవేసిన హస్తం

"శారద రాత్రులందున విశారద వెన్నెల మెట్ల వేణియన్
శారత రాంధ్ర పద్యములన్ చక్కని రాగములన్ వేలార్పగ
దారియెలేని తీరములు దగ్గర దగ్గరయౌచు దోచు
సంసారపు సాగరమ్ముల విశారద పాదములంటిపారెడిన్"

- విధంగా వీణా సరస్వతిని వర్ణించమని శ్రీ చెఱుకుపల్లి శ్రీనివాస్ గారు అర్థించిన - ప్రశ్నకు, బదులిచ్చిన - ఈ పుంభావ సరస్వతీ వర్ణన స్వర్ణమై వెలిగిందంటే దానికి కారణం మహా సరస్వతీ అనుగ్రహామృత కవితాధార. 2001 -గస్టు 4 న జరిగిన ఈ అష్టావధాన సభలో అవధానికిరుప్రక్కలా -సీనులైన, కార్యక్రమదీక్షా దక్షత కలిగిన కవితా పండితద్వయమును గూర్చి ప్రస్తుతించవలసిన అవసరమెంతైనా వుంది. అందులో ఒకరు, దైవోపాసకులు భగవతీ సాక్షాత్కారమునొంది విశేషప్రజ్ఞాధురీణులై కవికులపతి శ్రీ ప్రసాదరాయ కులపతి వరేణ్యులిచ్చిన విశ్లేషణ శ్లాఘనీయం. అలాగే మరి ఒకరు నివురుగప్పిన నిప్పువలె, ప్రశాంత సముద్రమువలె నిదాన స్వభావముగలిగి అనన్య సామాన్యమైన వాక్చాతుర్యము కలిగి "కలియుగవ్యాస" పురస్కార సమ్మానితులైన శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య గారి వాణి సభాకర్షణి ఐనది.

ఈ కవి పండిత సమ్మేళనంతో అవధాన సాహితీ సమరం అలా -నంద తాండవమై సాగిపోయింది. సిలికానాంధ్ర ప్రభల చేత చేయబడ్డ ఈ అవధానం చరిత్రలో సువర్ణాక్షరములతో లిఖింప తగ్గ ఘట్టం.

మన సిలికానాంధ్ర వారి -శయములు మొట్టమొదట వ్రాయబడిన శ్లోకంలో ఇమిడీకృతమై యున్నది. ప్రజలెల్లరూ - శ్లోక విశ్లేషణ గ్రహింతురుగాక. - శ్లోక సమన్వయం కుప్తంగా:

రస సంస్కృత కళాపోషణ అనగా ఇలాంటి పండిత ప్రకాండులను సాదరంతో -హ్వానించి వారి వారి కళా ప్రక్రియలను -రాధిస్తూ -స్వాదిస్తూ అమృతత్వాన్ని రసజ్ఞులకు అందించటమే ధ్యేయం.

కాన ఈ మహోత్కార్యములకు, ప్రజాసహకారం ప్రజాస్పందన అత్యంత -వశ్యకమైయున్నది.

# జాతక బలం

- వేమూరి వెంకటేశ్వరరావు

వెనకటికి ఒక రాజు గారు ఉండే వారు. -యన పేరు మనకి అనవసరం. -యన రాజ్యం పేరు కూడ మనకి అనవసరమే. ఈ భూలోకాన్ని ఏలగలిగే మహా ప్రతిభావంతుడైన కొడుకుని ఒకణ్ణి కనాలని ఎప్పుడూ కలలు కంటూ ఉండే వారుట -యన.

ఈనాడంటే మన దేశం ఇలా పిప్పళ్ళ బస్తాలా పిటపిటలాడిపోతోంది కానీ, మీద నిలబడి - నడవలేదుగా, అందుకని - గెంతుతోంది. ఇలా ఒంటికాలి మీద ధర్మం గారడీలు చేస్తున్న రోజులలో కూడా, మన పవిత్ర భారత దేశంలో, రాజులకి ఒక పట్టాన పిల్లలు పుట్టేవారు కాదు. ఈ లొసుగుని కనిపెట్టే కాబోలు -ఖరికి ఇంగ్లీషువాడు కూడ రాచ కుటుంబాలలో దత్తతస్వీకారాలు పనికి రావని మెలిపెట్టి, రాజ్యాలని ఒకటీ ఒకటీ కబళించేసేడు.



పూర్వం - అంటే ధర్మం మూడు కాళ్ళ మీద మెక్కుతూ నడుస్తూన్న మంచి రోజుల్లో - పుత్రకామేష్టి లాంటి పేద్ద యజ్ఞం చేసి పెళ్ళాలకి పరమాన్నం పంచిపెడితేనే పిల్లలు పుట్టేవారు. ధర్మం రెండు కాళ్ళమీద నిట్ట నిలువుగా నిలబడ్డం నేర్చుకున్న రోజులలో కూడ అడవులలో తపస్సు చేసుకుంటూన్న ముని పుంగవులని అంతఃపురాలకి పిలిపించి, "మహానుభావా, పిల్లల్ని కనడంలో ఉన్న ధర్మ సూక్ష్మం ఏమిటో మాకు బోధపడి చావటం లేదు, - పని కూడ మీరే చేసి పెట్టండి" అని బతిమాలుకునే వారు. - రోజులూ వెళ్ళిపోయాయి. ఇప్పుడో? ధర్మం, దొమ్మరాటలా, ఒంటికాలి

ఏది ఏమైతేనేమి, ఏతావాతా, ఒకనాడు అపర వరాహమిహిరుడని అనిపించే వర్చస్సుతో శోభిల్లుతూన్న ఒక జ్యోతిష శాస్త్రజ్ఞుడు మన రాజు గారి -స్థానానికి అరుదెంచేడు. ముఖం చూసి, చెయ్యి చూసి, జనన కాలం తెలిసిన వారికి జాతక చక్రం వేసి, జనన కాలం తెలియని వారికి నామ నక్షత్రాన్ని -ధారంగా చేసుకుని, ఇలా పండితులకి, పామరులకి, అందరికీ జోస్యం చెప్పి అందరినీ -నంద భరితులని చేసేడు. -శ్చర్య చకితులని చేసేడు. రాజుగారు సకల సత్కార్యాలతో - పండితుని సన్మానించేరు. ఏకాంతంగా తనని అంతర్

గృహంలో కలుసుకుని అంతరంగికమైన ప్రశ్నలకి సమాధానాలు చెప్పమని వినయ విధేయతలతో అర్థించేరు. జ్యోతిష్కులవారు అంగీకరించారు.

ఈ భూలోకాన్ని ఏలగలిగే మహా ప్రతిభావంతుడైన కొడుకుని ఒకణ్ణి కనాలని వుందంటూ రాజు గారు తన మనస్సులో ఉన్న కోరికని వెల్లడి చేసేరు. తన జాతకం చూసి తనకా అదృష్టం పడుతుందా అని అడిగేరు.

మన జ్యోతిష్కుడు సామాన్యమైన వాడా, ఏమైనానా? రాజు గారి జాతకంతో నిమిత్తం లేదన్నాడు. ఎటువంటి కొడుకు కావలిస్తే అటువంటి కొడుకు పుట్టేలా ముహూర్తం పెట్టగలనన్నాడు. రాణివాసపు అక్షాంశ రేఖాంశాలు, - ఊరి సూర్యోదయ సూర్యాస్తమయ కాలాలు వగైరా దత్తాంశాలని సేకరించేడు. "-శ్వనీ, భరణీ కృత్తికా ప్పాదం మేషం; కృత్తికా త్రయోపాో, రోహిణీ మృగశిరార్థం వృషభం..." అంటూ ఏవేవో వేళ్ళమీద లెక్కించాడు. ఏ సమయంలో పిల్లవాడు భూపతనం అయితే సకల రాజయోగాలూ పడతాయో లెక్క కట్టేడు. - సమయంలో పురుడు రావాలంటే ఏ సమయంలో మహారాజు మహారాణితో సంభోగించాలో ఘడియలు, విఘడియలతో సహా నిర్ణయించేడు. సుముహూర్తం -సన్నమైన సమయం తెలుసుకుందికి వీలుగా నక్షత్రాలు ఎప్పుడెప్పుడు ఎక్కడెక్కడ ఉంటాయో అంతా కూలంకషంగా రాజుగారికి అర్థం అయే రీతిలో వివరించేడు. తను చెప్పినట్లు కార్యక్రమం తప్పకుండా అంతా తు.చ తప్పకుండా పాటిస్తే ఈ భూలోకాన్ని ఏలే కొడుకు తప్పకుండా పుడతాడని హామీ ఇచ్చేడు.

రాజుగారు అంతా సావధానంగా -లకించేరు. -యన అంతఃకరణం రంగోత్తుంగతరంగాలతో గంతులు వేసింది. అంతా రాణిగారికి బోధ చేసేరు. -మె కూడ ఒప్పుకుంది. సుముహూర్తం -సన్నమయే సమయం కొరకు ఇరువురూ వేచి ఉన్నారు.

రాజు గారికి పరిచర్యలు చేసే భృత్యుడైన ఒక దివాకీర్తి కూడా ఇదంతా సావధానంగా విన్నాడు. మంగలి మహదానంద పడ్డాడు. ముహూర్తం కోసం ఎదురు చూసేడు. అనుకూలవతి అయిన భార్య అతని పన్నుగడలో సహాయ పడడానికి ఒప్పుకుంది. ఈ దెబ్బతో మంగలి కత్తికి స్వస్తి చెప్పి, కొడుకుచేత ఖడ్గం చేత పట్టించి, రాజ్యాలని ఏలే కొడుకుని కని... అనుకుంటూ ఏవేవో కలలు కంటున్నాడు.

నెలలు గడుస్తున్నాయి. రాణిగారు గర్భవతి అయిందన్న వార్త ఒక సుముహూర్తాన్న ఊరందరికీ తెలిసింది. ఊరంతా తోరణాలు కట్టి, దీపాలు వెలిగించి, భజంత్రీలు వాయించి పండుగ జరిపేరు.

మన మంగలి భార్యా గర్భవతి అయింది. రాణి గారి కొరకు వాయించిన భజంత్రీలనే మన మంగలి తన పెళ్ళాం దగ్గరా వాయించేడు.

నెలలు నిండేయి. రాణి గారితో పాటు రాజ్యం అంతా ప్రసవవేదన పడింది. రాణి గారు ప్రసవించి మగ శిశువుని కన్నారు. యువరాజుకి జేజేలు పట్టేరు.

అదే సమయంలో మన భృత్యుడి భార్య కూడ పూరి పాకలో ఏకాంతంగా నొప్పులు పడి పురుడు పోసుకుంది.

పువ్వు పుట్టగానే పరిమళిస్తుందంటారు. యువరాజు శుక్ల పక్ష చంద్రుడిలా పెరిగేడు. కత్తి పట్టి కదన రంగంలోకి యువకిశోరంలా దూకి రాజ్యాలు జయించేడు. తండ్రి కన్న కలలన్నీ నిజం చేసేడు.

మన మంగలివాడి కొడుకు కండలు పెంచి కత్తిరి పట్టేడు. అందితే జుత్తు, అందకపోతే ఊరువాళ్ళ జేబులు కత్తిరించేడు. కారాగారం నుండి తిరిగి వచ్చిన తర్వాత చివరికి చిప్ప చేతికొచ్చింది. వాడి తండ్రి కలలన్నీ కల్లలయేయి.

మంగలికి తను చేసిన తప్పేమిటో తెలియలేదు. దొంగాడికి తేలు కుట్టినట్లు దివాకీర్తి రాత్రీ పగలూ కుమిలి ఏడ్చేడు. రహస్యం బయటకి పొక్కితే రాజు గారు తల తీసేస్తారేమోనని భయం.

యువరాజుకి పట్టాభిషేకం జరుగుతోంది. ఊరంతా పందిరి వేసేరు. చేతికి ఎముక లేదా అన్నట్లు రాజు గారు అందరికీ భారీగా బహుమతులు చదివించి కార్యక్రమం ఘనంగా జరిపించేరు.

ఈ సంబరాలని నారదుల వారు గగనయానం చేస్తూ చూడనే చూసేరు. దివి నుండి భువికి దిగివచ్చేరు. -యన మహాజ్ఞాని కదా, జరిగిన కథంతా అవగాహన అయింది. కాని, రాజు గారు చేసింది ఏమిటో, మంగలి చెయ్యనిది ఏమిటో బోధ పడ లేదు. అప్పుడు బ్రహ్మ మానస పుత్రుడు హుటాహుటి సత్యలోకానికి వెళ్ళి బ్రహ్మ దేవుడిని అడిగేడు. ఈ సృష్టి విచిత్రాన్ని వివరించమని కోరేడు.

బ్రహ్మ మందస్మిత వదనారవిందంతో ఇలా చెప్పుకొచ్చేడు.

"నారదా! జ్యోతిష శాస్త్రం జైమిని మహర్షి రచించేరు. ఈ శాస్త్రానికి -యువు పట్టు ముహూర్త బలం. ఈ ముహూర్త నిర్ణయం బహు జాగరూకతతో జరగాలి. ఈ ముహూర్తాన్ని పాటించడంలో గోరంత తేడా వస్తే దాని ఫలితం కొండంత వ్యత్యాసం కనిపిస్తుంది."

నారదుల వారు విరించి వ్రాక్కు్చ్చుతున్న కథనాన్ని అత్యంత కుతూహలంతో వింటున్నారు.

"మహారాణి గర్భంలో ఫలోత్పాదన జరిగే సమయానికి ముహూర్త న్నిర్ణయం జరిగింది. అంతఃపురం యొక్క అక్షాంశ రేఖాంశాలని -ధారభూతాలుగా చేసుకొని కాల న్నిర్ణయం జరిగిన పిమ్మట - ముహూర్తం న్నిర్ణయించేడు కాలజ్ఞాని అయిన జ్యోతిష్కుడు. మానవ మాత్రుడు సతీసంగమ సమయాన్ని తన అధీనంలో ఉంచగలడేమోకాని, రేతస్థలన సమయాన్ని, - పురుషబీజం వెళ్ళి స్త్రీ అండంతో సంయోగం చెంది ఫలోత్పాదన జరిగే సమయాన్ని నియంత్రించ లేడు. కనీసం ధర్మం - నాలుగో పాదం మీద కుంటుతూ, మెక్కుతూ నడుస్తున్నంత కాలం ఈ నియంత్రణ మానవుడి వల్ల కాదు."

"ఇదంతా జ్యోతిషశాస్త్రపు బాహ్య పరిధి. ఈ పరిధి మానవ పరిధి. ఇందులో కారణకార్యాల మధ్య సంబంధం ఒక విధమైన లంకెల గొలుసు వంటిది. ఇందులో అక్షాంశాలూ, రేఖాంశాలూ స్థల న్నిర్ణయం చేస్తే, నక్షత్రాలు కాల న్నిర్ణయం చేస్తాయి. దీనినే స్థలకాల సమవాయం అంటారు. ఈ స్థలకాల సమవాయంలో మానవుడి పుట్టుక అనే సంఘటన రేఖాచిత్రంలో ఒక బిందువు వంటిది. మానవుడి జీవితకాలంలో ఈ బిందువు - స్థలకాల సమవాయంలో చేసే సంచారాన్ని బిందుచారం అంటారు. ఒకే బిందువు దగ్గర మొదలయి అనేక దిశలలో చేయవచ్చు కనుక ఒకే ఊళ్ళో, ఒకే సమయంలో పుట్టినా వివిధ వ్యక్తుల గ్రహచారాలు వివిధ రీతులలో ఉండవచ్చు."

"పితృదేవా మరయితే జాతక శాస్త్రంలో శాస్త్రీయత లోపించినట్లేనా?"

"తొందర పడకు, నారదా! కథాకథనం సగంలో -పి ఏం ప్రయోజనం. సృష్టి రహస్యాన్ని సావధానంగా -లకించు."

"ఒకే బిందువు నుండి అనంతమైన దిశలలో అనంతమైన బిందుపథాలని నిర్మించవచ్చు. ఒక్కొక్క బిందుపథం ఒక్కొక్క వ్యక్తి యొక్క బిందుచారం. ఎవరి బిందుచారం ఏదో న్నిర్ణయించే హక్కు సృష్టికర్త అయిన నాకు కూడ లేదు. - హక్కు సంచిత కర్మకి ఉంది."

"న్నిర్ణయించే హక్కు లేకపోతే లేకపోవచ్చు. జరిగిన విషయం ఎలా జరిగిందో వివరిస్తారా? పితృదేవా!"

"దానికేముంది నారదా. జరిగిన విషయం అడిగేవు కనుక చెబుతున్నాను. రాణి గర్భకోశంలోనూ, మంగలి భార్య గర్భకోశంలోనూ ఫలోత్పాదన జరిగే సమయం -సన్నమవుతోన్న సందర్భం అది. నేను లఘుశంకామాత్రుడనై అధిష్టించిన సింహాసనం దిగేనిమిత్తం కిరీటం తీసే ప్రయత్నంలో చేతిని నాకిరీటం మీదికి పోనిచ్చిన సమయం అది. అదే క్షణంలో మహారాణికి ఫలోత్పాదన జరిగింది. నా హస్తం కిరీటాన్ని శిరోచ్ఛాదన చేసే భంగిమలో ఉన్న సమయంలో మహారాణికి ఫలోత్పాదన జరిగింది కనుక తద్రూపేణా అంకురించిన బాలుడికి పట్టాభిషేకం జరిగింది. లిప్తమాత్రపు కాలహరణం జరిగిన తర్వాత నా కిరీటం నా తల మీద నుండి రెండు చేతుల లోనికి వచ్చింది. - వేళకి తలకిందులైన కిరీటపు భంగిమ భిక్షాపాత్రలా ఉన్న సమయంలో మంగలి వాడి భార్యకి ఫలోత్పాదన అయింది. అలా పుట్టుకొచ్చిన మంగలి వాడి కొడుకు చేతికి చిప్ప వచ్చింది. ముహూర్తంలో తేడా లిప్త మాత్రమే. జాతకుడి యోగంలో ఎంత తేడా వచ్చిందో చూడు."

"ఈ రోజులలో ఇంగ్లీషు మాటలు వాడి చెబితే కాని ప్రపంచంలో ఎవరికీ ఏదీ అవగాహన కావటం లేదు కనుక, ఇదే విషయాన్ని -ధునిక పదజాలంతో చెబుతాను, విను నాయనా. మనం గమనించే దృగ్విషయాలు (ఫినామినా) అన్నిటికి ఒక కారణం (కాజ్) వుండి తీరాలనే నమ్మకం -ధునిక విజ్ఞాన దృక్పథంకి ఒక పునాది రాయి వంటిది. ఒక కారణం అవధీకృతం (బౌండెడ్) అయితే దాని ఫలితం కూడ అవధీకృతం అవుతుంది. గోదావరికి ఎంత చెంబు తీసుకెళితే అన్ని నీళ్ళే వస్తాయి. ఇలాటి సమస్యలని సవ్యంగా కూర్చబడ్డ (వెల్ పోజ్డ్) సమస్యలు అంటారు. కాని మనకి తారసపడే సమస్యలన్నీ సవ్యమైనవే అవాలని ఎవ్వరూ శాసించ లేదు. అపసవ్యంగా కూర్చబడ్డ (ఇల్ పోజ్డ్) సమస్యలు కూడా మనకి నిత్య జీవితంలో ఎదురవుతూ ఉంటాయి. ' ఇల్ పోజ్డ్ ' సమస్యలలో శాస్త్రీయత లేకపోలేదు. ఈ సమస్యలని పరిష్కరించడానికి కూడ శాస్త్రీయ పద్ధతులు వాడతారు. కాని వాటివల్ల మనకి లభ్యమయే పరిష్కారం ఎటు వైపు మొగ్గుతుందో చెప్పలేం. జ్యోతిషం ఈ జాతికి చెందిన శాస్త్రం. అశేష శేముషీ దురంధరులు, బహుముఖ ప్రజ్ఞాశాలులు అయిన వ్యక్తుల చేతులలో రాణిస్తుంది తప్ప సాధారణ మానవుల చేతులలో ఈ శాస్త్రం రాణించదు."

నారదుడికి అనుమానాలన్నీ పటాపంచలయి పోయాయి. తండ్రికి నమస్కరించి శలవు తీసుకున్నాడు.

అదీ కథ!

**డా. వేమూరి వెంకటేశ్వర రావు:** *ప్లెజెంటన్ , కాలిఫోర్నియా నివాసి. తెలుగులోనూ, -ంగ్లంలోనూ వీరు విస్తృతంగా రచనలు చేశారు. వైజ్ఞా నిక శాస్త్రానికి సామాన్య జననీకంలో ప్రాచుర్యం కల్పించడానికి వీరు చాలా కృషి సల్పారు. తెలుగులో వీరి సైన్స్ ఫిక్షన్ కథలు చాలా ప్రశంశలు పొందాయి.*

# అమృతుడు - అడవిబాపిరాజు

- చెఱుకువాడ వెంకటరామయ్య

Amrutudu! The immortal man! Could there be a better way to address sri Adavi Bapiraju? A brilliant poet, a dedicated freedom fighter, a literary genius and a painter par excellence and more importantly an august soul full of compassion and love for fellow beings, sri Bapiraju indeed needs no introduction. He was known as 'ajata shatru' the man with no enemies born! His novels, poems, lyrics and paintings were admired by millions and are being cherished by millions more today. For all his colleagues and friends it was an honor to know him and to be known. They all reminisce fondly of their bygone friend and regale any social gathering with stories of their favorite 'Bapi baava'. We are fortunate to present to you another such recount about the legendary artist.

"అతడు గీసిన గీత బొమ్మైన అతడు పలికిన పలుకు పాటై" అన్నారు విశ్వనాథ వారు.

"అడివోరి చిన్నోడు - అమృత ధారలవాడు" అన్నారు రాయప్రోలు.

-నాటి సాహితీ సమితి సభ్యులందరికీ బాపి, బావ!

బాపిరాజుగారు జాతీయవాది. మహాత్మా గాంధీ పిలుపు విని 1922 లో పన్నుల నిరాకరణోద్యమంలో పాల్గొని కారాగారవాసక్లేశాలు అనుభవించిన దేశభక్తుడు. రాజమండ్రి -ర్ట్స్ కాలేజీ విద్యార్థిగా వున్నప్పుడు కూల్డ్రే దొర శిష్యులు. శిష్యులలోని ప్రతిభని గుర్తించి వికసింపచేయడంలో కూల్డ్రే అప్పుడూ ఇప్పుడూ ఎప్పుడూ ప్రశంశనీయులే. కూల్డ్రే, శిష్యులని తీసుకుని గోదావరిలో ప్రయాణిస్తూ పాపికొండల సౌందర్యాన్ని చూపించి, వారిలోని కళాత్మక కవితాత్మక హృదయాలను కదిలించి, అద్భుతమైన చిత్రాలనూ, అందమైన పాటలనూ, కథలనూ సృష్టించే శక్తినిచ్చేవాడు. -త్మీయునిగా స్నేహితునిగా బాపిరాజు లోని అద్భుత కళా హృదయాన్ని సర్వాంధ్ర జాతికి అందించాడు కూల్డ్రే. -ంగ్ల ప్రభుత్వాన్ని దింపే వరకూ అవిశ్రాంతంగా తెలుగువారు పోరాడినా - కొందరు -ంగ్లేయులు మాత్రం తెలుగు భాషా వికాసానికి, తెలుగు ప్రాంత అభ్యుదయానికి, సేవలందించారు. గోదావరీ, కృష్ణా నదీ పరివాహక ప్రాంతాన్ని సస్యశ్యామలం చేసిన కాటన్ దొర గారికి సూర్య భగవానునితో పాటు నమస్కరించి తీరాలి. ముఖ్యంగా ఉభయగోదావరీ కృష్ణా తీర ప్రాంతీయులు.

బ్రౌను దొరగారు మన ప్రాచీన సాహిత్య సంపదను సమీక్షించి వెలుగులోకి తీసుకు వచ్చిన మహనీయుడు. అడవి బాపిరాజు, దామెర్ల రామారావు, రావికొండల వెంకట్రావు వంటి వారిని జాతికి అందించిన కులపతి కూల్డ్రే దొర. బాపిరాజు గారి జీవితాన్ని పరిశీలిస్తే ఎక్కడా స్థిమితంగా కూర్చోలేక - ప్రతి గాలి పరిమళానికీ, -నాటి ప్రతి ఉద్యమానికీ కదిలిపోయారని తెలుస్తుంది.

న్యాయవాదిగా, చిత్రకారునిగా, నవలా రచయితగా, వ్యాసకర్తగా, కథకునిగా, చలనచిత్ర కళా దర్శకునిగా, పత్రికా సంపాదకునిగా, గాయకునిగా, జానపదునిగా, పరిశోధకునిగా సర్వకళారంగాలలోనూ, తనదైన ప్రతిభను చూపించిన చతుష్షష్టి కళా స్వరూపం, అడవి బాపిరాజు గారు. కవులంతా బాపిరాజును చిత్రకారుడన్నారు. చిత్రకారులంతా కవిగా గుర్తించారు. కవి చిత్రకారుడు కాలేడు, చిత్రకారుడు కవి కాలేడు అన్నది నిత్యసత్యం కాదని నిరూపించిన వ్యక్తి బాపిరాజు గారు. బందరు -ంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ గా వ్యవహరించిన రోజుల్లో, మహాత్మా గాంధీ - కళాశాలను దర్శించి ముగ్ధులయ్యారు. అందంగా, పువ్వులతో -కులతో -ర్చీలు, కలంకారీ పనితనంతో మనోజ్ఞమైన వాతావరణం సృష్టించారు. - కళాశాల ప్రాంగణం తెలుగుదనంతో తెలుగువారి సంస్కృతీ వైభవంతో దర్శన మిచ్చిందని మాన్యశేఖరులు బెజవాడ గోపాలరెడ్డి గారు చెప్పేవారు.

ప్రమోద్ కుమార్ ఛటోపాధ్యాయ వద్ద చిత్రలేఖనం అభ్యసించారు బాపిరాజు గారు. కృష్ణా పత్రిక, -ంధ్ర పత్రిక, భారతి ముఖ చిత్రాలు బాపిరాజు గారివే. నండూరి వారి ఎంకిపాటలకూ, విశ్వనాథ కిన్నెరసాని పాటలకూ చిత్రాలు సమకూర్చారు. తిక్కన, మృత్యుంజయుడు, ములుగు పాపయ్యాచార్యుడు, వెంకటేశ్వరస్వామి, ఇలా ఎన్నో అద్భుతమైన చిత్రాలు వేశారు. ప్రభుత్వ ప్రతినిధిగా సింహళం వెళ్ళి సిగిలియా కుడ్య చిత్రాల నకళ్ళను యథాతథంగా చిత్రీకరించి తెచ్చారు. అజంతా, ఎల్లోరా, హంపీ, హిమాలయాలు సర్వ భారత దేశమూ పర్యటించారు. లేపాక్షి బసవయ్యను దర్శించి "లేపాక్షి బసవయ్య లేచిరావయ్య! కైలాస శిఖరం కదలి రావయ్య"

అని పాడారు. గోదావరి నదిపై వారు రాసిన పాట కలకాలమూ ప్రజా హృదయకుహరాల్లో ప్రతిధ్వనిస్తూనే వుంటుంది. ‘‘ఉప్పొంగిపోయింది గోదావరి, తాను తెప్పున్న ఎగిసింది గోదావరీ, పూళ్ళ దండలు గుచ్చి మెళ్ళోన దాల్చింది. నరమానవుని కనులు శిరమెత్తి వణికాయి’’ అంటారు - పాటలో. మహాత్మునిపై ఎన్నో వందల వేల గీతాలు వచ్చాయి కానీ, బాపిరాజు గారు రాసిన ‘‘హిమాలయోత్త శృంగం - నీ బ్రతుకు ఉమాపతి నృత్యంగా’’ అనే పాట గొప్ప పాటగా నిలుస్తుంది. -యన ప్రతి పాటా గుండెల్లోంచి వచ్చి మనల్ని సుతారంగా పలకరిస్తుంది.

నారాయణరావు, హిమబిందు, గోనగన్నారెడ్డి, అడవి శాంతిశ్రీ, జాజి మల్లి, తుఫాను, కోణంగి వంటి నవలలను, ఎన్నో వ్యాసాలూ, కథలూ, కవితలనూ రాశారు. -యన ప్రతీ రచనలోనూ శిల్పకళ, చిత్రకళావిన్యాసం, భారతీయ సంస్కృతి, -ధునిక నాగరికత, జాతీయ భావ సంపదా కనిపిస్తాయి.

-ంధ్ర విశ్వవిద్యాలయం వారు నవలా రచన పోటీ నిర్వహించి రెండు నవలలను గుర్తించారు. విశ్వనాథ వారి వేయిపడగలు, బాపిరాజు గారి నారాయణరావు లకు చెరి సమానంగా బహుమతి మొత్తాన్ని పంచారు. - సందర్భంగా భీమవరంలో జరిగిన సన్మానోత్సవంలో మట్నూరి కృష్ణా రావు, కోటూరి, పింగళి, జలసూత్రం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నాయని వంటి కవులు పాల్గొన్నారు. స్వామి శివశంకరులు అధ్యక్షులు. సాహితీ సమితి సభాపతి వారు. -నాటి సభలో విశ్వనాథ మాట్లాడుతూ బాపిరాజు కవికాడు, చిత్రకారుడుకాడు, రచయితకాడు, పాటకాడు కాదు అసలు ఏమీ కాడు అన్నారు. సభలో కలకలం. విశ్వనాథవారు -గి తూచి తూచి  మాట్లాడుతుంటే అనంతమైన వాక్ప్రవాహంగా సాగేది వారి ధోరణి. తన మాటలతో శతృత్వం తెచ్చుకున్న సందర్భాలే ఎక్కువ - అతడు అమృతుడు అన్నాడు. సభ -నంద తరంగిత మయ్యింది. విశ్వనాథ వారు ప్రసంగిస్తూ ‘‘బాపి రాజు వంటి అమృతుడితో ఈ బహుమానం స్వీకరించాను కానీ ఇంకెవ్వరైనా అంగీకరించను’’ అన్నారు. వారిద్దరి స్నేహం మహత్తరమైనది.

నిజాం నిరంకుశపాలనలో వాడీ వేడీ గల సంపాదకీయాలు వ్రాశారు మంజాన్ దిన పత్రిక సంపదకులుగా. కుందుర్తి, ఈశ్వరదత్తు, కోటంరాజు రామారావు గార్లు వారి సహచరులు. బాపిరాజుగారు మంచి వక్త. వారి ప్రసంగం ప్రవాహంలా సాగేది. తెలుగురాజుల వైభవాలు, పతనాలు, గోదావరీతీరం, దేవాలయాలూ వాటి శిల్పసౌందర్యం, అంతలోనే ఉద్వేగంగా స్వరాజ్యఉద్యమం గురించీ, మహాత్ముని గురించీ, ఎన్నెన్నో విషయాలు చెప్తూ సభికుల్ని మంత్రముగ్ధుల్ని చేసేవారు. అసలే కళామూర్తి, -పైన నిండైన విగ్రహం. ఈ లోకపు మాలిన్యం ఏమి అంటని చిరునవ్వుతో, అత్మీయమైన సంభాషణా చతురతతో ఇట్టే కలిసిపోయి ఎన్నో ఏండ్ల స్నేహితునివలే మాటలు కలిపేవారు. వారితో సంభాషిస్తుంటే ఒక నిత్యానుభవం కలిగేది. మా ఇంటికి ఎన్నో పర్యాయాలు వచ్చారు. ఎంతో సన్నిహితంగా ఉండే అదృష్టం లభించింది. మా తండ్రిగారి సారధ్యంలో భీమవరంలో కనకాభిషేకం చేసి బాపిరాజుగారిని మహోన్నతంగా సన్మానించారు. మా తండ్రిగారూ, బాపిరాజుగారూ, అత్మీయమైన మిత్రులు. బాపిరాజుగారు చాలా కొద్దికాలం న్యాయవాదిగా వ్యవహరించారు. వాయిదా మరచిపోయి ముష్టి లక్ష్మీనారాయణగారి తోటలో కూర్చుని -నాటి రాజకీయాల గురించో, కమలాదేవి ఛటోపాధ్యాయ నాటకం గురించో, సుబ్బలక్ష్మి సంగీతం గురించో, రుక్మిణి అరండేల్ నృత్యం గురించో మిత్రులతో ముచ్చటిస్తుండేవారు. వకాల్తా ఇచ్చినవారు జ్ఞాపకం చేస్తే గబగబా కోటు తొడుక్కుని కోర్టుకి వస్తే జడ్జిగారు బాపిరాజు గారిని చూసి - మీ నవల ఎంతవరకు వచ్చింది, మీ మృత్యుంజయుడు పుస్తకం పూర్తైందా అంటూ కుశల ప్రశ్నలు వేస్తూ -హ్వానించటం జరిగేది. -ంధ్ర కేసరి, టంగుటూరి ప్రకాశం గార్లంటే ఎంత భక్తి ప్రపత్తులో చెప్పలేము. విజయవాడ నగరంలో ప్రకాశంగారి కాంస్య విగ్రహానికి తుదిమెరుగులు దిద్దారు బాపిరాజుగారు.  చలన చిత్రరంగంలో చిత్రకళా దర్శకులుగా వినూత్నమైన ప్రయోగాలు చేశారు.

ఇంత చేసినా కూడా బాపిరాజుగారికి రావలసినంత కీర్తి రాలేదా అనిపిస్తుంది. 1952 లో మద్రాసులో మరణించారు. వారి నవలలు, పాటలు, చిత్రాలు కలకాలం తెలుగువారిని స్ఫూర్తివంతం చేస్తూనే ఉంటాయి. బాపిరాజుగారి అమ్మాయి శ్రీమతి రాధావసంత ఒక పాటలో ‘‘కైలాస శిఖరాన కనిపించి మా నాన్న మృత్యుంజయుడ నేను సత్యమన్నారు’’ అంటుంది. నిజంగా బాపిరాజుగారు మృత్యుంజయుడే, అమృతుడే!

**శ్రీ చెయువాడ వెంకటరామయ్య:** *వీరి జననం ౧౯౩౯, విస్సా కోడేరు గ్రామంలో. వీరి తండ్రిగారు స్వాతంత్ర్య సమర యోధులూ, బాపిరాజుగారి సన్నిహితులు. - నేపథ్యంలో పెరిగిన వీరికి  సాహిత్యంతో అనుబంధం ఏర్పడింది. రాజకీయ, సాహిత్య సంస్కృతీ రంగాల్లో విశేషమైన సేవ చేస్తున్నారు. చాలా సహృదయులు. నిర్మలత్వము, నిరాడంబరత్వమూ వీరి -భరణాలు.*